




www.navabhoomi.in | epaper.navabhoomi.in
RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 14 శుక్రవారం | ఫిబ్రవరి 2025 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 150
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


# భేర సారాలు?

- కాంగ్రెస్‌లో విలీనానికి బేరాలు పెడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- మరో 16 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ బాట?
- 4-6 మంత్రి పదవులు ఇస్తే విలీనానికి సిద్ధం
- గతంలో రేవంత్‌కు సన్నిహితంగా ఉన్న మాజీ మంత్రి మంతనాలు
- బీఆర్ఎస్ ఎల్పీ విలీనమైతే న్యాయ వివాదాలకు ముగింపు
- విలీన వ్యవహారం కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

న్యాయవివాదంలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కీలక మార్పు జరిగింది. బీఆర్ఎస్‌లో ఉన్న 16 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమయ్యారు. అయితే నాలుగు లేదా ఐదు మంత్రి పదవులు ఇస్తే విలీన ప్రక్రియ జరుగుతుందని భేరసారాలకు దిగినట్లుగా వినిపిస్తోంది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన 38 ఎమ్మెల్యేల్లో రెండులో మూడు వంతు మంది అంటే 26 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరిపోతే విలీన ప్రక్రియ జరిగిపోయినట్లే. ఇక న్యాయపరమైన చిక్కులు తొలగిపోయినట్లే. అందుకే గతంలో టీడీపీలో ఉన్నప్పుడు ఇప్పటి సీఎం రేవంత్‌కు సన్నిహితుడిగా ఉన్న నగరానికి చెందిన మాజీ మంత్రి ఒకరు రంగంలోకి దిగినట్లుగా వినిపిస్తోంది. సీఎం రేవంత్ ద్వారా కాంగ్రెస్ అధిష్టానానికి సమాచారం అందించినట్లుగా కూడా వినిపిస్తోంది.ఇప్పటికే చేరిన వారిలో ఇద్దరికి..చేరోబోతున్న పదహారు మంది ఎమ్మెల్యేల్లో 2 లేదా ముగ్గురికి మంత్రి పదవులిస్తే చాలని,మరే షరతులు అక్కర్లేదంటూ ఈ మాజీ మంత్రి,కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లినట్లు వినిపిస్తోంది.

ఈ మాజీ మంత్రి ప్రతిపాదనలను పరిశీలించిన కాంగ్రెస్ అధిష్టానం టీపీసీసీ అధినేత మహేశ్‌కుమార్ గౌడ్,భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో చర్చించినట్లుగా కూడా వినిపిస్తోంది. గతంలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన



- ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం
- రాష్ట్రంలో కొనసాగుతున్న హింసాత్మక సంఘటనల నేపథ్యంలో సీఎం పదవికి రాజీనామా చేసిన బీరేన్ సింగ్
- మణిపూర్‌లో శాంతి భద్రతల విషయంలో కేంద్రం మరింత కఠినం

2

ఇంఫాల్-నవభూమిబ్యూరో

మణిపూర్‌లో నెలకొన్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలే మణిపూర్ ముఖ్యమంత్రి పదవికి బీరేన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి పాలన విధించడంతో మణిపూర్‌లో శాంతి భద్రతల విషయంలో కేంద్రం మరింత కఠినంగా వ్యవహరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఉద్రిక్తతల నేపథ్యంలో మణిపూర్ ముఖ్యమంత్రి పదవికి ఆదివారం బీరేన్ సింగ్ రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు అందజేశారు. ఇప్పటి వరకు మణిపూర్ ప్రజలకు సేవ చేయడం గౌరవంగా ఉందని ఈ సందర్భంగా బీరేన్ సింగ్ పేర్కొన్నారు. బీరేన్ సింగ్ వెంట బీజేపీ అధ్యక్షురాలు ఎ శారద, బీజేపీ ఈశాన్య మణిపూర్ ఇంఛార్జ్ సంబిత్ పాత్ర, మరో 19 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. గత కొంత కాలంగా మణిపూర్ రాష్ట్రంలో కొనసాగుతున్న హింసాత్మక ఘటనలపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో బీరేన్ సింగ్ రాజీనామా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది ఇలావుండగా, కాంగ్రెస్ పార్టీ బీరేన్ సింగ్‌పై అసెంబ్లీ సమావేశాల్లో అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైంది. ఈ క్రమంలోనే బీరేన్ సింగ్ ఫిబ్రవరి 8న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, పలువురు అగ్రనేతలు కలిశారు. అగ్రనేతల భేటీ అనంతరం బీరేన్ సింగ్ రాజీనామా నిర్ణయం తీసుకున్నారు. దాదాపు గత రెండున్నరేళ్ల నుంచి మణిపూర్ రాష్ట్రంలో మెజార్టీ మైతీ, మైనారిటీ కుకీ వర్గం మధ్య ఘర్షణ జరుగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ అప్పుడప్పుడు ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటి వరకు జరిగిన హింసాత్మక ఘటనల్లో 250 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘర్షణలు ప్రారంభమైనప్పటి

# అప్పుల కుప్ప!

- తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర మంత్రి నిర్మలా కీలక వ్యాఖ్యలు..
- విభజనకు ముందు తెలంగాణలో మిగులు బడ్జెట్
- విభజన తర్వాత అప్పుల్లో కూరుకుపోయిందన్న కేంద్ర ఆర్థిక మంత్రి
- కేంద్రం ఎన్ని చర్యలు చేపట్టినా తెలంగాణ అప్పుల్లోనే ఉంది
- తెలంగాణ పట్ల వివక్ష చూపడం లేదు..2 భారీ ప్రాజెక్టులు మంజూరు

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విభజనకు ముందు తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం అని.. విభజన అనంతరం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. గురువారం నాడు పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగిస్తుండగా.. కాంగ్రెస్ పార్టీ ఎంపీలు అడ్డుకున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకే ప్రాధాన్యం ఇస్తున్నారంటూ ఆమె ప్రసంగానికి అడ్డు తగిలారు. దీంతో స్పందించిన నిర్మలా సీతారామన్.. కాంగ్రెస్ ఎంపీల వ్యాఖ్యలను ఖండించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపట్లేదని స్పష్టం చేశారు. తెలంగాణకు రెండు భారీ ప్రాజెక్టులు మంజూరు చేశామని నిర్మలా సీతారామన్ తెలిపారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, మెదక్ జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ నోడ్ మంజూరు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిన విషయం వాస్తవం అని నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. కేంద్రం ఎన్ని చర్యలు చేపట్టినా తెలంగాణ అప్పుల్లో కూరుకుపోయిం

# వల్లభనేని వంశీ అరెస్ట్

- టీడీపీ ఆఫీసులో పనిచేసే సత్యవర్ధన్ కిడ్నాప్,దాడి
- బెదిరింపుల కేసులో వంశీ అరెస్టు
- కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో ముగిసిన విచారణ
- విచారించిన అంశాలతో రిమాండ్ రిపోర్టును సిద్ధం
- విజయవాడ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు

2



విజయవాడ-నవభూమిబ్యూరో

వైఎస్సార్ పార్టీ నాయకుడు వల్లభనేని వంశీ విచారణ కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో ముగిసింది. దాదాపు ఎనిమిది గంటల పాటు పోలీసులు వంశీని విచారించారు. విచారణలో సేకరించిన వివరాలతో రిమాండ్ రిపోర్టును సిద్ధం చేశారు.విచారణ అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం విజయవాడ జీజీహెచ్ కు తరలించారు. వైద్యపరీక్షల అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరచనున్నారు. వంశీని తమ రిమాండ్‌కు అప్పగించాలని పోలీసులు కోరనున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పనిచేసిన సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి దాడి చేశారనే ఆరోపణలు వంశీపై ఉన్నాయి. అట్రాసిటీ చట్టం ప్రకారం నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

వల్లభనేని వంశీ అరెస్ట్ రాష్ట్రంలో సంచలనంగా మారుతోంది. వంశీ అరెస్ట్ తో వైసీపీ నేతలు ఏపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే ఈ అరెస్ట్ జరిగిందని పార్టీ నేత లు విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి వంశీని వేధిస్తున్నారని... కోర్టుకు వెళ్లి రక్షణ పొందుతున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు వంశీ పైన రాజకీయంగా ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇదే సమయంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పోలీసుల విచారణ వంశీ అరెస్ట్ వ్యవహారం కొత్త మలుపులు తీసుకుంటోంది. వంశీ అరెస్ట్ చేసిన పోలీసులు సుదీర్ఘంగా విచారణ చేస్తున్నారు. అటు గన్నవరం టీడీపీ కార్యాలయం పై దాడి కేసులో 35 మందిని కోర్టు ముందస్తు బెయిల్ రద్దు చేసింది. వంశీ అరెస్ట్ తో ఉమ్మడి క్రిష్ణా జిల్లా వైసీపీ నేతలను హౌస్ అరెస్ట్ చేసారు. ఇక, స్టేషన్ వద్ద తన భర్తను ఎందుకు అరెస్ట్ చేశారో చెప్పడం లేదని వంశీ భార్య పంకజశ్రీ ఆందోళన వ్యక్తం చేసారు. పోలీసులు వివరాలు ఏమీ చెప్పడంలేదని.. లోపల ఏం జరుగుతుందో తెలియడం లేదన్నారు. ఏ కేసులో అరెస్ట్ చేశారో చెప్పడం లేదని.. ఎఫ్ఆర్ కాపీ కూడా ఇవ్వడం లేదని వంశీ భార్య ఆవేదన వ్యక్తం చేసారు.

# గూగుల్‌తో తెలంగాణ సర్కారు ఒప్పందం

- వ్యవసాయం, సుస్థిరాభివృద్ధి, పరిపాలన, రవాణా, విద్య తదితర కీలక రంగాల్లో ఏఐ ఆధారిత సేవలు
- భవిష్యత్తు అవసరాలకు తగినట్లు డిజిటల్ నైపుణ్యాలతో శ్రామిక శక్తి సన్నద్ధం
- వ్యూహాత్మక సహకారం అందించనున్న గూగుల్ సంస్థ
- ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్‌తో ఒప్పందం చేసుకున్న తెలంగాణ సర్కార్

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాన్ని ఉపయోగించుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్‌తో ఒప్పందం చేసుకుంది. ప్రధానంగా వ్యవసాయం, సుస్థిరాభివృద్ధి, పరిపాలన, రవాణా, విద్య తదితర కీలక రంగాల్లో ఏఐ ఆధారిత సేవలను విస్తృతం చేయనున్నారు. భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా డిజిటల్ నైపుణ్యాలతో శ్రామిక శక్తిని సన్నద్ధం చేసేందుకు వ్యూహాత్మక సహకారం గూగుల్ సంస్థ అందించనుంది. హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలోని టీ-హబ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ-పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గూగుల్ సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. వారి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, గూగుల్ ప్రతినిధులు అవగాహన ఒప్పందాలపై


# సైకిలెక్కిన ఆళ్ల నాని

- మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని టీడీపీలో చేరిక
- టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న నాని

2

అమరావతి-నవభూమిబ్యూరో

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని టీడీపీలో చేరిపోయారు. ఆయనను ముఖ్యమంత్రి టీడీపీ అధినేత చంద్రబాబు సాదరంగా



# తర్వాత.. కొడాలి వంతు!

- వల్లభనేని వంశీ అరెస్టు తర్వాత నెక్స్ కొడాలి నాని
- ఆది నుంచి కొడాలిపై టీడీపీ గురి
- ఓటమి తర్వాత రాజకీయాలకు దూరంగా ఉన్న నాని
- నానిని అరెస్టు చేయాలని కేడర్ నుంచి ఒత్తిడి

2

అమరావతి-నవభూమిబ్యూరో

తదుపరి ఎవరు ఇక, ఇప్పుడు వంశీ అరెస్ట్ కావటంతో.. ఆయన పైన ఉన్న అన్ని కేసులను పోలీసులు విచారణ ప్రారంభించే అవకాశం ఉంది. వంశీ తరువాత అరెస్ట్ లిస్టులో నెక్స్ట్ ఎవరనే చర్చ మొదలైంది. వంశీతో పాటుగా మాజీ మంత్రి కొడాలి నాని పైన టీడీపీ తొలి నుంచి గురి పెట్టింది. కొడాలి నాని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మౌనంగా ఉంటున్నారు. రాజకీయంగానూ పెద్దగా యాక్టివ్‌గా కనిపించటం లేదు. కొడాలి నాని విషయంలో చర్యలు తీసుకోవాలని టీడీపీ కేడర్ నుంచి పెద్ద ఎత్తున ఒత్తిడి వస్తోంది. ఇప్పుడు చట్టం తన పని తాను చేసుకుపోతుందని టీడీపీ నేతలు చెబుతున్నారు. అటు వైసీపీ నేతలు మాత్రం రాజకీయ ప్రతీకారంగా విమర్శిస్తు న్నారు. ఇక, రెడ్ బుక్ పాలన అంటూ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. నెక్స్ట్ ఆయనేనా 2019 ఎన్నికల్లో గన్నవరం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందిన వంశీని వైసీపీలోకి తీసుకెళ్లే విషయం దగ్గర నుంచి అన్నీ కొడాలి నాని

# కేసీఆర్ అధ్యక్షతన 19న బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

- తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం
- త్వరలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుక
- సిల్వర్ జూబ్లీ వేడుక, పార్టీ సభ్యత్వ నమోదు
- ప్రభుత్వ వైఫల్యాలపై భేటీలో చర్చించే అవకాశం

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 19న పార్టీ అధినేత కె. చంద్రశేఖరరావు అధ్యక్షతన జరగనుంది. తెలంగాణ భవన్‌లో జరిగే సమావేశంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణపై ప్రధానంగా చర్చించనున్నారు.



# కోర్టులో న్యాయమూర్తిపై చెప్పు విసిరిన ముద్దాయి

రంగారెడ్డి జిల్లా కోర్టులు-నవభూమి ప్రతినిధి

ఎల్బీనగర్‌లోని రంగారెడ్డి జిల్లా కోర్టులో గురువారం ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి. జీవితఖైదు పడిన ఓ నేరస్తుడు న్యాయమూర్తి పట్ల దురుసుగా ప్రవర్తించాడు. రంగారెడ్డి పోక్సో కోర్టు న్యాయమూర్తిపై ముద్దాయి చెప్పు విసిరాడు. పోక్సో కేసులో ముద్దాయిగా ప్రకటించడంతో తట్టుకోలేని నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడు. న్యాయమూర్తిపై చెప్పు విసరడంతో ఒక్కసారిగా కోర్టు ఆవరణలో కలకలం రేగింది. దీంతో అప్రమత్తమైన కోర్టులోని న్యాయవాదులు నేరస్తుడుని పట్టుకుని చితకబాదారు. ఆ తర్వాత పోలీసులకు అప్పగించారు. దీంతో అతడ్ని అక్కడ్నుంచి తరలించారు. ఈ క్రమంలో కొంత ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. కాగా, న్యాయమూర్తిపై దాడికి పాల్పడిన నిందితుడ్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కోడిపందేలతో సంబంధం లేదు

- లీగల్ నోటీసులు ఇస్తా: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి
- పోలీసుల నోటీసులకు పూర్తి వివరణ ఇస్తా, విచారణకు సహకరిస్తానని వెల్లడి
- భూయజమానిగా పోలీసులు నోటీసులు ఇచ్చారన్న ఎమ్మెల్సీ
- కోడిపందేలు జరిగిన రోజు వరంగల్ ఎల్లమ్మ పండుగలో ఉన్నానని వెల్లడి

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

మొయినాబాద్ మండలంలో జరిగిన కోడిపందేలకు తనకు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో పోలీసుల నోటీసులకు పూర్తి వివరణ ఇస్తానని, విచారణకు పూర్తిగా సహకరిస్తానని ఆయన తెలిపారు. తనపై దుష్ప్రచారం చేస్తున్న వారికి లీగల్ నోటీసులు జారీ చేస్తానని హెచ్చరించారు. తొల్కట్టలో జరిగిన కోడిపందేల కేసులో పోలీసులు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన ఈ వివరణ ఇచ్చారు. 2018లో కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన వ్యవహారాలన్నీ తన మేనల్లుడు జ్ఞానదేవ్ రెడ్డి చూసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అక్కడ ఫాంహౌస్ లేదా గెస్ట్ హౌస్ వంటి నిర్మాణాలు ఏమీ లేవని, కేవలం మామిడి, కొబ్బరి తోటల పనుల కోసం పనిచేసే వారి




నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in


# బాబోయ్ దొంగలు.. వరుస చోరీలతో భయం భయం



**హైదరాబాద్–నవభూమి:**హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్‌లో భారీ చోరీ జరిగింది. దుబాయ్‌లో జరుగుతున్న వివాహంలో పాల్గొనడానికి బంగారం వ్యాపారి కేడియా వెళ్లాడు. ఆయన ఇంటికి వచ్చి చూసుకున్న తర్వాత తాళం పగలగొట్టి ఉన్నట్లు గుర్తించాడు. దీంతో ఇంట్లోకి వెళ్లి చూడటంతో దొంగతనం జరిగినట్లు తెలుసుకున్నాడు. డబ్బులు, బంగారం ఆభరణాలను చోరీ చేసి తీసుకెళ్లినట్లు గుర్తించాడు.బంగారం వ్యాపారి కేడియా ఇంట్లో రెండు కోట్ల రూపాయల నగలతో పాటు రూ. 50 లక్షల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. వ్యాపారి ఇంట్లో భారీ చోరీ కలకలం సృష్టిస్తోంది. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. ఇంటి మొత్తాన్ని పరిశీలించారు. ఎంత సొమ్ము చోరీకి గురైందనే వివరాలను నమోదు చేసుకున్నారు. దొంగల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్‌తో వచ్చి తనిఖీలు నిర్వహించారు. దర్యాప్తులో భాగంగా వ్యాపారి ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ ఫుటేజీలను హిమాయత్ నగర్ పోలీసులు పరిశీలిస్తున్నారు.



# వృద్ధురాలి ప్రాణం తీసిన మస్కిటో కాయిల్.. ఇలాంటి పొరపాటు చేయకండి..!




**హైదరాబాద్–నవభూమి:**మస్కిటో కాయిల్ ఓ వృద్ధురాలి ప్రాణం తీసింది. కాయిల్ బెడ్‌కు సమీపంలోనే ఉంచటంతో పరుపుకు అంటుకొని దాన్నుంచి వచ్చిన పొగ కారణంగా ఆమె ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన హైదరాబాద్ మల్కాజిగిరిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనసూయ అనే 82 ఏళ్ల వృద్ధురాలి రిటైర్డ్ రైల్వే ఉద్యోగి. ఆమె తన కుమారుడు మోహన్ శ్రీనివాస్‌తో కలిసి మల్కాజిగిరిలో నివాసం ఉంటుంది. అయితే అనసూయ గత కొన్ని నెలలుగా వృద్ధాప్యం కారణాలతో మంచం పట్టింది.సోదరి గృహప్రవేశం ఉండటంతో ఫిబ్రవరి 7న శ్రీనివాస్ తన కుటుంబంతో కలిసి బెంగళూరు వెళ్లాడు. తల్లిని చూసుకునేందుకు ఒక కేర్‌టేకర్‌ను ఏర్పాటు చేశాడు. అయితే మంగళవారం తెల్లవారుజామున (ఫిబ్రవరి 11) హైదరాబాద్‌కు తిరిగి వచ్చేందుకు శ్రీనివాస్ ఏర్పాట్లు చేసుకున్నాడు. ఇంతలో వారింట్లో అద్దెకు ఉంటున్న సంతోష్ అనే వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. ఇంట్లో నుంచి పొగలు వస్తున్నాయని సంతోష్ శ్రీనివాస్‌కు చెప్పాడు. దీంతో శ్రీనివాస్ వెంటనే పోలీసులకు, ఫైర్ సిబ్బందికి విషయం చెప్పాడు. అనసూయ గదిలో పొగలు రావటంతో పాటుగా ఆమె అపస్మారకస్తితిలోకి వెళ్లటంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఆమె మరణించింది.అనసూయ మరణానికి కచ్చితమైన కారణం తెలుసుకోవడానికి పోస్ట్‌మార్టం నివేదిక కోసం ఎదురు చూస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దోమల బత్తి పరుపు అంటుకోవటంతో దాన్నుంచి వచ్చిన పొగ కారణంగా ఊపిరి ఆడక ఆమె మృతిచెందినట్లు భావిస్తున్నామన్నారు. అనసూయ శరీరంపై ఎటువంటి కాలిన గాయాలు లేవని.. కేవలం పొగ కారణంగానే చనిపోయి ఉండవచ్చునని పోలీసులు తెలిపారు.కాగా, దోమల బత్తి కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఇటీవల కాలంలో అనేకం చోటు చేసుకున్నాయి. మస్కిటో కాయిల్ పడకకు దగ్గర్లో పెట్టుకోవటం సరైంది కాదని నిపుణలు చెబుతున్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. అగ్ని ప్రమాదాలు చోటు చేసుకొని ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకే పడకకు దూరంగా పెట్టుకోవాలని సూచిస్తున్నారు. అలాగే దాని నుంచి వచ్చే పొగ కూడా ఆరోగ్యానికి మంచిది కాదని చెబుతున్నారు. మస్కిటో కాయిల్స్ కంటే.. కంటే దోమతెరలు వాడటం మేలని అంటున్నారు.

# హైదరాబాద్ మెట్రోలో స్టార్ హీరో జర్నీ..



**హైదరాబాద్–నవభూమి:**కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ హైదరాబాద్ మెట్రోలో ప్రయాణించారు. సీసీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల కోసం హైదరాబాద్ వచ్చిన ఆయన తన టీమ్‌తో కలిసి నాగోల్ నుంచి ఉప్పల్ స్టేడియం స్టేషన్ వరకు జర్నీ చేశారు. ఈ సందర్భంగా ఆయనతో ఫోటోలు దిగేందుకు మెట్రో సిబ్బంది, ప్రయాణికులు పోటీ పడ్డారు.కన్నడ స్టార్ హీరో, ఈగ మూవీతో తెలుగువారికి దగ్గరైన కిచ్చా సుదీప్ హైదరాబాద్ మెట్రోలో సందడి చేశారు. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ కోసం హైదరాబాద్ చేరుకున్న ఆయన.. తన టీమ్‌తో కలిసి బుధవారం సాయంత్రం హైదరాబాద్ మెట్రో ఉప్పల్ స్టేడియంకు జర్నీ చేశారు. తమ అభిమాన హీరో మెట్రోలో జర్నీ చేస్తూ సడెన్ సర్‌ప్రైజ్ ఇవ్వటంతో ఆయనతో ఫోటోలు దిగేందుకు అభిమానులు, మెట్రో సిబ్బంది పోటీ పడ్డారు. అందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సామాన్యులతో కలిసి ఓ సామాన్యుడిగా ఆయన హైదరాబాద్ మెట్రోలో ప్రయాణించడంపై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హీరో సుదీప్ సింప్లిసిటీని మెచ్చుకుంటూ పోస్టులు పెడుతున్నారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో సంస్థ స్పెషల్ ట్వీట్ చేసింది. నగర మెట్రో ఓ ప్రత్యేక ప్రయాణికుడిని స్వాగతించిందని ట్వీట్‌లో వెల్లడించింది. 'సూపర్ స్టార్ కిచ్చా సుదీప్ హైదరాబాద్ మెట్రోలో ప్రయాణించారు. హైదరాబాద్ మెట్రో ఒక ప్రత్యేక ప్రయాణికుడిని స్వాగతించింది. కోసం నగరానికి వచ్చిన సుదీప్ తనకు ఇష్టమైన రవాణా మార్గాన్ని ఎంచుకున్నారు. తెరపై బ్లాక్ బస్టర్ ప్రదర్శనల నుండి క్రికెట్ మైదానంలో శక్తివంతమైన కెప్టెన్ వరకు... సుదీప్ ఉనికి మెట్రోను వెలిగించింది. తోటి ప్రయాణికుల రైడ్‌ను మరింత ఉత్తేజపరిచింది. అవాంతరాలు లేని కనెక్టివిటీ, ఇబ్బంది లేని ప్రయాణ అనుభవంతో హైదరాబాద్ మెట్రో సెలబ్రిటీలు, పౌరులకు ఇష్టమైన ఎంపికగా కొనసాగుతోంది.' అని హైదరాబాద్ మెట్రో ట్వీట్ చేసింది.కాగా, ప్రస్తుతం సెలబ్రిటీ క్రికెట్ లీగ్ 11వ సీజన్ నడుస్తోంది. కిచ్చా సుదీప్ కర్ణాటక బుల్డోజర్స్ టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. రేపు (ఫిబ్రవరి 14) ఉప్పల్ స్టేడియం వేదికగా చెన్నై రైనోస్ టీమ్‌తో కర్ణాటక బుల్డోజర్స్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లకు కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తున్నట్టు రాచకొండ సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. ఈనెల 14, 15 తేదీలలో మ్యాచ్‌లు జరుగుతుండగా.. 15న జరగనున్న మ్యాచ్‌లో తెలుగు వారియర్స్, చెన్నై రైనోస్ తలపడనున్నాయి.

# ప్రేక్షకులను నవ్వించేందుకే అలా మాట్లాడా..



**హైదరాబాద్–నవభూమి:** సోషల్ మీడియాలో తనను, తన కుటుంబ సభ్యులను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సినీ నటుడు పృథ్వీరాజ్ బుధవారం సైబర్ క్రైం కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఓ నటుడిగా సినిమా ఫంక్షన్ వేదికపై చేసిన వ్యాఖ్యలతో తనను వైసీపీ సోషల్ మీడియా టార్గెట్ చేసిందన్నారు. ప్రేక్షకులను నవ్వించడానికే అలా మాట్లాడాను తప్ప ఎవరినీ ఉద్దేశించి ఆ వాఖ్యలు చేయలేదన్నారు.వైసీపీకి చెందిన అనిల్ సోషల్ మీడియాలో తనపై అసభ్యకరంగా పోస్ట్‌లు పెట్టి వేధించడమే కాకుండా ఇతరులతో కూడాఅసభ్యకరమైన పోస్టింగులు పెట్టిస్తున్నాడని, ఫోన్‌లో తిట్టిస్తున్నాడని పృథ్వీరాజ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

సోషల్ మీడియా వేదికల్లో తన ఫోన్ నంబర్ పెట్టి వేధింపులకు గురిచేశారని, రోజుకు 1800 కాల్స్ వరకు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేధింపులు తాళలేక తాను ఆస్పత్రి పాలయ్యానని, ఇక ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

# టెన్త్‌లో 10 జీపీఏ సాధిస్తే విమానం ఎక్కిస్తా.. కలెక్టర్ బంపర్ ఆఫర్



**నల్గొండ–నవభూమి:**పదో తరగతి విద్యా ర్థులకు బంపర్ ఆఫర్"ఎగ్జామ్స్‌లో ఫస్ట్ ర్యాంక్ వస్తే సైకిల్ కొనిస్తా..", "పరీక్షల్లో మంచి మార్కులు వస్తే నీకు ఇష్టమైన ప్లే స్టేషన్ ఇప్పిస్తా.." పరీక్షల సమయంలో పిల్లలకు పేరేంట్స్ ఇలాంటి రకరకాల ఆఫర్లు ఇస్తూ ఉంటారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులకు, ఎంసెట్ రాసే అభ్యర్థులకు తల్లిదండ్రులు ఇలాంటివి చాలానే చెప్తుంటారు. అయితే.. పిల్లలు శ్రద్ధగా చదువుకుని పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలనే వాళ్ల తాపత్రయం అంతా. కేవలం పేరేంట్సే కాదు.. స్కూల్‌లోనూ మంచి మార్కులు తెచ్చుకున్నవారికి బహుమతులు ఇస్తూ వారిని ఎంకరేజ్ చేస్తుంటారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు కూడా పదో తరగతి విద్యార్థులకు బహుమతుల రూపంలోనో, నగదు రూపంలోనో రకరకాల ప్రోత్సాహకాలు ఇస్తుంటారు. ఆ ప్రోత్సాహకాలు అందుకునేందుకైనా.. పిల్లలు పోటీ పడి చదువుకుంటారని, పిల్లల్లో పోటీతత్వం పెరుగుతుందనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.ఈ క్రమంలో.. నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కూడా పదో తరగతి విద్యార్థుల్లో.. పోటీ పెంచి మంచి ఫలితాలు సాధించాలన్న ఉత్సాహాన్ని పెంచేందుకు అదిరిపోయే ఆఫర్ ఇచ్చారు. పదో తరగతి ఫలితాల్లో పదికి పది జీపీఏ సాధిస్తే విమానం ఎక్కిస్తానంటూ బంపర్ ఆఫర్ ఇచ్చారు. బుధవారం (ఫిబ్రవరి 12) రోజున రాత్రి.. నల్గొండ జిల్లాలోని కనగల్ కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, హాస్టల్ రూంలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఇలా త్రిపాఠి.. పబ్లిక్ పరీక్షలకు బాగా చదువుకోవాలని సూచించారు. మంచి మార్కులు తెచ్చుకుంటే విమానం ఎక్కే అవకాశం కల్పిస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. తర్వాత విద్యార్థినులతో కలిసి సెల్ఫీ దిగారు. కలెక్టర్‌తో పాటు ఎంఈవో వసుమలత, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

**వేకప్ కాల్‌తో యాదాద్రి కలెక్టర్..**

ఈ క్రమంలోనే.. పదో తరగతి విద్యార్థుల కోసం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు కూడా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో వేకప్ కాల్ అనే కార్యక్రమంతో.. ఆయా గ్రామాల్లో నిరుపేదలుగా ఉన్న మెరుగైన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. ఇందుకోసం వేకువజామునే 5 గంటలకు విద్యార్థుల ఇండ్లకు స్వయంగా వెళ్లి తలుపుతట్టి లేపి మరీ.. బాగా చదువుకోవాలని ప్రోత్సహిస్తున్నారు. తన సొంత డబ్బులను ప్రోత్సాహకంగా ఇస్తూ.. స్టడీ ఛైర్, పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్స్ లాంటివి అందిస్తూ.. విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ.. పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు హనుమంతరావు.

# బర్డ్ ఫ్లూ కలకలం.. హైదరాబాద్‌లో చికెన్ సేల్స్ ఢమాల్



**నల్గొండ–నవభూమి:**రెండు తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. ఏపీలో బర్డ్ ఫ్లూ సోకి దాదాపు 5 లక్షల కోళ్లు చనిపోయినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. ఏలూరులో ఓ వ్యక్తికి కూడా బర్డ్ ఫ్లూ పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలోని పలు జిల్లాల్లో చికెన్ తినటంపై నిషేదం విధించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమై.. పౌల్ట్రీ వాహనాలను సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిలిపివేస్తోంది. ఏపీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి వస్తున్న కోళ్లు, కోడి పిల్లలు, బాతుల వాహనాలను అడ్డుకొని తిరిగి వెనక్కి పంపుతున్నారు.ఇక బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ హైదరాబాద్ నగరంలోని చికెన్ విక్రయాలపై పడింది. నగరంలో గత రెండ్రోజులుగా చికెన్ షాపులు వెలవెలబోతున్నాయి. హైదరాబాద్‌లో ప్రతి నిత్యం 6 లక్షల కిలోల చికెన్ సేల్ అవుతుం డగా.. బుధవారం మాత్రం 50 శాతం కూడా సేల్స్ లేవని వ్యాపారులు అంటున్నారు. బర్డ్ ఫ్లూ భయంతో ప్రజలు చికెన్‌కు బదులుగా మటన్, చేపల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో వాటికి గిరాకీ పెరిగింది. తెలంగాణలో బర్డ్ ఫ్లూ కేసులు లేనప్పటికి.. ఏపీ ప్రభుత్వం నిషేదం విధించటం, సోషల్ మీడియా ప్రచారంతో జనాల్లో భయం నెలకొంది. దీంతో చికెన్ అమ్మకాలపై తీవ్ర ప్రభావం పడింది.

వారం క్రితం వరకు నగరంలో కేజీ చికెన్ రూ. 220– 240 (స్కిన్ లెస్) మధ్య పలికింది. గత రెండ్రోజులు ధరలు తగ్గుతున్నాయి. రెండ్రోజుల క్రితం కేజీ చికెన్ పలు ప్రాంతాల్లో రూ. 200 ఉండగా.. ప్రస్తుతం చాలా ప్రాంతాల్లో రూ.180 నుంచి రూ.160 మధ్య విక్రయిస్తున్నారు. బర్డ్ ఫ్లూ భయం ఇలాగే కొనసాగితే ధరలు మరింత పడిపోతాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేజీ చికెన్ రూ.100కు పడిపోయినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. మూడ్రోజుల క్రితం వరకు రోజుకూ సరాసరిన 200 కేజీల వరకు చికెన్ విక్రయించే దుకాణాల్లో ఇప్పుడు 50 నుంచి 100 కేజీల లోపే విక్రయాలు సాగుతున్నాయని అంటున్నారు. మరికొన్ని రోజులు పరిస్థితి ఇలాగే ఉంటే తాము చాలా నష్టపోయే పరిస్థితి ఉందని వ్యాపారులు వాపోతున్నారు.

కాగా, చికెన్‌ను 70 నుంచి 100 డిగ్రీల సెల్సియస్ వేడిలో బాగా ఉడికించి తింటే ఎలాంటి సమస్య ఉండదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఉడికీ ఉడకని చికెన్, గుడ్లు తింటేనే బర్డ్ ఫ్లూ సోకే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. బర్డ్ ఫ్లూ మనుషుల నుంచి మనుషులకు సోకదని.. కోళ్లు, ఇతర పక్షుల నుంచి మాత్రమే మనుషులకు సోకుతుందని చెబుతున్నారు. బర్డ్ ఫ్లూ వల్ల కోళ్లు, పక్షులు చనిపోయే ఛాన్స్ ఉందని.. మనుషులపై మాత్రం ప్రభావం తక్కువగానే ఉంటుందని అంటున్నారు. 1 వైరస్ సోకిన కోళ్లకు సన్నిహితంగా ఉండేవాళ్లకే బర్డ్ ఫ్లూ సోకే ప్రమాదం ఉందని చెబుతున్నారు. కోళ్లఫారాలు, చికెన్ షాపుల్లో పనిచేసే వ్యక్తులు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

# సైకిలెక్కిన ఆళ్లనాని

**(1వపేజీ తరువాయి)**ఆహ్వానించారు. పార్టీ కండువా కప్పి టీడీపీ తమ్ముడిగా స్వీకరించారు. ఇదిలా ఉంటే వైసీపీ ఎనిమిది నెలల క్రితం ఓటమి పాలైన తరువాత తొలి వికెట్ డౌన్ అయింది ఆళ్ళ నానితోనే. ఆయన సైలెంట్ గానే బాంబు పేల్చారు. మొదట వైసీపీ పదవులకు ఆ మీదట పార్టీకి రాజీనామా చేసిన ఆయన రాజకీయాలకు కొంతకాలం విరామం అని చెప్పారు. అదే సమయంలో టీడీపీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. ఆయన టీడీపీలో చేరడాన్ని స్థానిక నేతలు అడ్డుకున్నారని ప్రచారం సాగింది. ముఖ్యంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాక్రిష్ణయ్య ఆళ్ళ నాని రాకను తీవ్రంగా వ్యతిరేకించారు అని ప్రచారం సాగింది. ఆ తరువాత కొందరు ద్వితీయ శ్రేణి నేతలు కూడా నాని రాకను వ్యతిరేకిస్తూ వచ్చారని చెప్పుకున్నారు. దీంతో చాలా నెలల క్రితమే ఆళ్ళ నాని టీడీపీలో చేరాల్సి ఉన్నా అది ఆగిపోయింది. ఇక ఆళ్ళ నాని ఒకసారి మంచి ముహూర్తం పెట్టుకుని భారీ వాహనాలతో ఏలూరు నుంచి మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం దాకా ర్యాలీ చేసి మరీ పార్టీలో చేరాలని అనుకున్నారు. కానీ ఆఖరు నిముషంలో అది రద్దు అయింది. ఇక తాజాగా చూస్తే చడీ చప్పుడూ లేకుండా గురువారం రాత్రి తన అనుచరులతో సీఎంని కలసి ఆళ్ళ నాని పసుపు కండువా కప్పుకున్నారు. దీంతో ఈ రోజు నుంచి ఆయన అధికార టీడీపీ నాయకుడు అయ్యారు. ఆళ్ళ నానిని పార్టీలో చేర్చుకోవడం వెనక ఆయన బలమైన సామాజిక నేపథ్యంతో పాటు గట్టి నాయకుడు అన్న కారణాలు ఉన్నాయని అంటున్నారు. ఫ్యూచర్‌లో నియోజకవర్గాల పునర్ విభజనలో ఆళ్ళ నానికి చోటు దక్కుతుందని అంతా భావిస్తున్నారు. అందుకే ఏలూరు నియోజకవర్గంలో నేతలు కాదని అన్నా భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకునే ఆళ్ళను పార్టీలోకి తీసుకున్నారు అని అంటున్నారు. %ూశ్రీంశీ =ముం% – మందేస్తే రూ.20 వేలు.. అమ్మితే రూ.లక్ష! ఇక ఆళ్ళ విషయానికి వస్తే ఆయన కాంగ్రెస్ నుంచి 2004, 2009లలో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మళ్ళీ వైసీపీ హయాంలో 2019లో గెలిచారు. ఆయన వైసీపీలో 2014కి ముందు చేరారు, ఆయన ఓడినా వైసీపీ అధినాయకత్వం ఎమ్మెల్సీ ఇచ్చింది. అలాగే 2019లో ఆయనను ఉప ముఖ్యమంత్రిగా చేసి కీలకమైన శాఖలను అప్పగించింది. వైఎస్సార్ కుటుంబానికి వీర విధేయుడు జగన్ కి అత్యంత సన్నిహితుడు అయిన ఆళ్ళ నాని వైసీపీని వీడుతారు అని ఎవరూ అనుకోలేదు. అయితే ఆయన 2022లో తన మంత్రి పదవిని తీసివేయడంతో అసంతృప్తికి లోను అయ్యారని చెబుతారు. ఇక 2024లో పార్టీ ఓటమి పాలు కాగానే ఆయన బయటకు రావాలని అనుకున్నారు. ఎట్టలేకలకు ఆయన అనుకున్నట్లుగా టీడీపీలో చేరారు. వైఎస్సార్ సీఎం గా ఉన్నపుడు ఎమ్మెల్యేగా గెలిచి ఆయనతో సాన్నిహిత్యం నెరపిన ఆళ్ళ నాని బాబు ముఖ్యమంత్రిగా ఉండగా టీడీపీలో చేరడం ఒక రాజకీయ విశేషం. మరి ఆయన టీడీపీలో ఏ విధంగా తనదైన రాజకీయ మార్క్ ని చూపిస్తారో చూడాల్సి ఉంది.

## తర్వాత.. కొడాలి వంతు!

**(1వపేజీ తరువాయి)**తానై వ్యవహరించారు. ఆ తరువాత గన్నవరంలో వైసీపీ నేతల నుంచి వంశీ విషయంలో వ్యతిరేకత వచ్చినా జగన్ ను ఒప్పించారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో నాడు చంద్రబాబుతో సహా టీడీపీ నేతల పైన కొడాలి నాని అనుచిత వ్యాఖ్యలతో విరుచుకుపడేవారు. ఇప్పుడు పూర్తిగా సైలెంట్ అయ్యారు. వంశీ అరెస్ట్ తరువాత నాని పైన చర్యలు ఉంటాయని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. దీంతో, రానున్న రోజుల్లో చోటు చేసుకునే పరిణామాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

## కోడిపందేలతో సంబంధం లేదు

**(1వపేజీ తరువాయి)**కోసం రెండు గదులు మాత్రమే ఉన్నాయని ఆయన తెలిపారు.తన ప్రమేయం లేకుండానే ఆ తోటను వర్రా రమేశ్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చినట్లు, ఈ విషయం ఘటన జరిగిన తర్వాత తనకు తెలిసిందని ఆయన అన్నారు. ఈ విషయాన్ని జ్ఞాన్‌దేవ్ రెడ్డి చెప్పినట్లు తెలిపారు. వర్రా రమేశ్ కుమార్ రెడ్డి కూడా ఆ తోటను వెంకటపతిరాజుకు కౌలుకు ఇచ్చారని, ఈ విషయం నిన్నటి వరకు తన దృష్టికి రాలేదని ఆయన అన్నారు. సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

మీడియాలో వస్తున్న కథనాల్లో పేర్కొన్నట్లుగా ఆ తోటలో అసాంఘిక కార్యకలాపాలు జరిగి ఉంటే తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తేల్చి చెప్పారు. ఘటన జరిగిన రోజు తాను హైదరాబాద్‌లోనే లేనని, తాను వరంగల్‌లో ఎల్లమ్మ పండుగ కార్యక్రమంలో పాల్గొన్నానని ఆయన వివరించారు. రాజకీయంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతోనే కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తన ఇరవై ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి కేసు లేకుండా ప్రజాసేవకు అంకితమయ్యానని ఆయన అన్నారు.

## కృష్ణా జల వివాదంపై.. 27న వాదనలు వింటాం

**25లోపే షార్ట్ నోట్ ఇవ్వండి..న్యాయవాదులకు సుప్రీం కోర్టు స్పష్టం**

**తెలంగాణకు అన్యాయం జరగనివ్వం: ఉత్తమ్**

**న్యూఢిల్లీ–నవభూమి:** తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదంపై ఈ నెల 27న సుదీర్ఘ వాదనలు వింటామని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. 25లోపే అన్ని అంశాలపై షార్ట్ నోట్ సమర్పించాలని న్యాయవాదులను ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య కృష్ణా జలాలను విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయించాలని తొలుత నిర్ణయించారు. దీని ప్రకారం తొలుత బ్రిజేషకుమార్ ట్రిబ్యునల్‌కు కేంద్రం మార్గదర్శకాలను జారీ చేసింది. అయితే, దీని వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, అంతర్రాష్ట్ర నదీ జలాల చట్టం 1956లోని సెక్షన్3 ప్రకారం కృష్ణా జలాల పునఃపంపిణీని చేపట్టాలని కేంద్రాన్ని తెలంగాణ కోరింది. సుదీర్ఘకాలం తర్వాత కేంద్రం బ్రిజేషకుమార్ ట్రిబ్యునల్‌కు గతేడాది అక్టోబర్‌లో నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. సెక్షన్ 3 ప్రకారం కృష్ణాజలాల పంపిణీ చేపట్టాలని ఆదేశించింది.అయితే, కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి ట్రిబ్యునల్‌కు కేంద్రం జారీ చేసిన సెక్షన్ 3 టీవోఆర్‌ను రద్దు చేయాలని 17 అక్టోబరు 2023న ఏపీ సర్కారు సుప్రీం కోర్టును ఆశ్రయించింది. కేంద్ర నిర్ణయం ఆమోదయోగ్యం కాదని, నదీ జలవివాద చట్టం ప్రకారం బ్రిజేష్ ట్రిబ్యునల్‌కు ఇలా అదనపు అంశాలను పరిశీలించే అధికారం లేదని రిట్ పిటిషన్‌లో పేర్కొంది. ఏపీ దాఖలు చేసిన పిటిషన్ గురువారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. అయితే, ఈ నెల 19నుంచి కృష్ణా ట్రిబ్యునల్‌లో వాదనలు జరగాల్సి ఉందని, ఈ నేపథ్యంలో త్వరగా తమ వాదనలు వినాలని ఏపీ తరఫు న్యాయవాదులు కోరారు.

# భేరసారాలు?

**(1వపేజీ తరువాయి)** కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఈ విధంగానే లాక్కొన్నారు. ఇప్పుడు ఈ విలీన ప్రక్రియ జరపడం ద్వారా ప్రతీకారం తీర్చుకున్నట్లు అవుతుందని మంత్రులు తమ మనసులో మాట అధిష్టానానికి చేరవేసినట్లు వినిపిస్తోంది. అయితే దీనిపై ఇంత వరకు స్పష్టత రాలేదు. అధిష్టానం ఈ వ్యవహారాన్ని నాన్చడమే కారణం. రెండు మూడు రోజుల్లో శుభం కార్డు పడుతుందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అయితే విలీనానికి సిద్ధపడ్డ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గుంభనంగా వ్యవహరిస్తున్నారు.

## అప్పుల కుప్ప!

**(1వపేజీ తరువాయి)**దన్నారు. తెలంగాణ అప్పుల విషయంలో ఏ పార్టీని నిందించట్లేదన్నారామె. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రంపై వివక్ష చూపట్లేదన్నారు. బడ్జెట్‌లో ఏ ఒక్క రాష్ట్రానికి పెద్దపీట వేయట్లేదన్నారు. బడ్జెట్‌కు ముందు అన్ని రాష్ట్రాలను సంప్రదిస్తున్నామని కేంద్ర మంత్రి చెప్పారు. రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో సుదీర్ఘంగా చర్చిస్తున్నామన్నారు.

**తెలంగాణకు ఇచ్చింది ఇదీ..: నిర్మలా సీతారామన్**

బీబీనగర్‌లో ఎయిమ్స్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. 2014 నుంచి తెలంగాణలో 2,605 కిలోమీటర్ల మేర హైవేల నిర్మాణం చేపట్టాం. భారత్‌మాల కింద 4 గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లు నిర్మించాం. ఈ ఏడాది తెలంగాణలో రైల్వేకు రూ.5,337 కోట్లు కేటాయించాం. ఎర్రుపాలెం–నంబూరు, మల్కన్‌గిరి–పాండురంగాపురం మధ్య కొత్త రైల్వేలైన్లు చేపట్టాం. 2014 నుంచి 753 కిలోమీటర్ల మేర కొత్త రైల్వేట్రాక్‌లు నిర్మించాం. తెలంగాణకు ఐదు వందేభారత్ రైళ్లు మంజూరు చేశాం' అని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

## గూగుల్‌తో తెలంగాణ సర్కారు ఒప్పందం

**(1వపేజీ తరువాయి)** సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం గూగుల్ రైతులకు వ్యవసాయ సంబంధిత ఏఐ ఆధారిత పరిష్కారాలు అందించనుంది. రవాణా సదుపాయాలను మెరుగుపరిచే డేటా ఇంటిగ్రేషన్ సదుపాయాల కల్పనలోనూ భాగస్వామ్యం పంచుకుంటుంది. రైతులకు అవసరమైన ఇన్పుట్, రెడిట్, మార్కెటింగ్ సదుపాయాలన్నీ అనుసంధానం చేస్తూ తెలంగాణ ఓపెన్ అగ్రికల్చర్ నెట్‌వర్క్ ను ప్రారంభిస్తుంది. గూగుల్ ఫర్ ఎడ్యుకేషన్ ద్వారా ఏఐ నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమాలపై దృష్టి సారిస్తుంది. ఎంపిక చేసిన పాఠశాలల్లో డిజిటల్ అభ్యసన పద్ధతులను ప్రారంభిస్తుంది. గూగుల్ వర్క్ స్పేస్, క్రోమ్ సర్వీసెస్ ను అందిస్తుంది. గూగుల్ డేటా కామన్స్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఓపెన్ డేటా యాక్సెస్‌ను మెరుగుపరుస్తుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "ఏఐ ఆధారిత రంగాల్లో గ్లోబల్ లీడర్‌గా ఉండాలన్న తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు గూగుల్ సహకారం ఎంతగానే ఉపయోగపడుతుంది. అత్యాధునిక ఏఐ టెక్నాలజీ ద్వారా కీలక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా ఎంచుకున్నాం. మెరుగైన పాలన, ఆర్థిక పురోగతితో పాటు ప్రజా సేవలను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని అనుకున్నాం. ఈ లక్ష్య సాధనలో గూగుల్‌తో ఒప్పందం కీలకంగా నిలుస్తుంది' అని అన్నారు.గూగుల్ ఇండియా కంట్రీ మేనేజర్ ప్రీతి లోబానా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ కీలక రంగాలలో సహకారం అందించటం సంతోషంగా ఉందన్నారు. దేశ డిజిటల్ భవిష్యత్తు పట్ల తమ సంస్థ నిబద్ధతను ఈ నిర్ణయం బలోపేతం చేస్తుందన్నారు.

## కేసీఆర్ అధ్యక్షతన 19న బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

**(1వపేజీ తరువాయి)** ఈ నేపథ్యంలోనే విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు.

సమావేశ నిర్వహణకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆయన ఆదేశాలు జారీ చేశారు. సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు, బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం, అనుబంధ విభాగాల ఏర్పాటు వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. అంతేకాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలపై కూడా చర్చించే అవకాశం ఉంది.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

**(1వపేజీ తరువాయి)** నుంచి సీఎం బీరేన్ సింగ్ పై ప్రతిపక్షాలతోపాటు బీజేపీలోనూ కొంత అసమ్మతి నెలకొంది. హింసాత్మక ఘటనలను అరికట్టడంలో సీఎం బీరేన్ సింగ్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే బీరేన్ సింగ్ రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## వల్లభనేని వంశీ అరెస్ట్

**(1వపేజీ తరువాయి)**వంశీ సతీమణి ఆందోళన తన భర్తను చూసేందుకు లోపలికి పంపాలని పంకజశ్రీ కోరారు. వల్లభనేని వంశీని అక్రమంగా అరెస్ట్ చేశారని అంబటి రాంబాబు ఆరోపించారు. ఈ విషయంపై ఫిర్యాదు చేసేందుకు డీజీపీ అపాయింట్‌మెంట్ కోరగా, ఆయన మమ్మల్ని రమ్మని చెప్పి కలవకుండా అవమానపరిచారని పేర్కొన్నారు. వంశీని ఎందుకు అరెస్ట్ చేశారో అర్థం కావడం లేదన్నారు. తప్పుడు కేసు పెట్టి ఇరికించారని విమర్శించారు. వంశీ టీడీపీ నుంచి వైయస్‌ఆర్‌సీపీలోకి రావడం వల్ల చంద్రబాబు, లోకేష్‌లు కక్ష గట్టారని ఆరోపించారు. ఎన్నోసార్లు అరెస్ట్ చేయాలని ప్రయత్నించినా వంశీ కోర్టుకు వెళ్లి ప్రొటక్షన్ తెచ్చుకున్నారని గుర్తు చేసారు. ఇవాళ అక్రమ కేసులో వంశీని అరెస్టు చేశారని అంబటి ఆరోపించారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత డీజీపీపై ఉందన్నారు. అరెస్ట్ చెల్లదు సుప్రీంకోర్టు నిబంధనలను పోలీసులు పాటించడం లేదని వంశీ తరఫు లాయర్ చిరంజీవి అన్నా రు. వల్లభనేని వంశీ అరెస్ట్ చెల్లదని.. ఆయనను కావాలనే అరెస్ట్ చేశారన్నారు. ఏం కేసులు పెట్టారో తెలియటం లేదన్నారు. పోలీస్ స్టేషన్‌లో వంశీ లేరని అబద్ధాలు చెబుతున్నారు, ఎవరు ఫిర్యాదు చేశారని ప్రశ్నించారు. కేసు ఎందుకు పెట్టారో చెప్పడం లేదన్నారు. వంశీ లాయర్‌నని చెప్పినా లోపలకి అనుమతించడం లేదని వివరించారు. పూర్తిగా రెడ్ బుక్ రాజ్యాంగం ఏపీలో నడుస్తోందని వ్యాఖ్యానించారు. వంశీ చాలా ధైర్యంగా ఉన్నారని చెప్పారు. తప్పుడు కేసులతో వంశీని ఎవరూ ఏం చేయలేరని అడ్వకేట్ చిరంజీవి పేర్కొన్నారు.

## ఏపీలో రెడ్ బుక్ లా తెలంగాణాలో పింక్ బుక్!

**హైదరాబాద్–నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నిరంకుశ పాలన సాగిస్తుంది అని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని కవిత ఫైరయ్యారు. జనగామలో మాట్లాడిన ఆమె తాము కూడా పింక్ బుక్ మెయింటైన్ చేస్తామని ఇంతకింత చెల్లిస్తామని హెచ్చరికలు జారీ చేశారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in





# కరోనా వైరస్‌పై మేము అలాంటి పరిశోధనలు చేయలేదు..

ఐదేళ్ల కిందట చైనాలో మొదటిసారి వెలుగుచూసిన కరోనా వైరస్.. మహమ్మారిగా మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. ఈ వైరస్ వుహాన్ వైరాలజీ ల్యాబ్ నుంచే లీకైందనే ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమైన విషయం తెలిసిందే. తాజాగా, దీనిపై డ్రాగన్ కంట్రీ మరోసారి స్పందించింది. వుహాన్ ల్యాబ్‌లో కరోనాపై తాము ఎటువంటి జన్యుమార్పిడి (గెయిన్-ఆఫ్-ఫంక్షన్ స్టడీస్) పరిశోధనలు చేపట్టలేదని చైనా స్పష్టం చేసింది. సాంక్రమిక వ్యాధులపై పరిశోధనలకు అమెరికా



అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఆర్థిక సాయం అందినట్టు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో చైనా ఈ విధంగా స్పందించింది.'వుహాన్ వైరాలజీ ల్యాబ్‌లో కరోనా వైరస్‌కు సంబంధించి గెయిన్ ఆఫ్ ఫంక్షన్ స్టడీస్(జన్యుమార్పిడిపై పరిశోధనలు) ఎప్పుడూ నిర్వహించలేదని గతంలో పలుసార్లు స్పష్టం చేశాం.. కోవిడ్-19 వైరస్‌ను మేము తయారుచేయలేదు... వృద్ధి చేయలేదు, లీక్ చేయలేదు... వైరస్ మూలాలను గుర్తించడంపై వస్తోన్న అన్ని రకాల రాజకీయ ఆరోపణలను మేము వ్యతిరేకిస్తున్నాం' అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ వెల్లడించారు.

## టీవీకేలో అనుబంధ విభాగాలు.. ప్రకటించిన అధ్యక్షుడు విజయ్



**చెన్నై-నవభూమి:** హీరో విజయ్( సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం(టీవీకే) బలోపేతంలో భాగంగా కొత్తగా 28 అనుబంధ విభాగాలను నియమిం చారు. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవలే రెండో యేడాదిలోకి అడుగుపెట్టిన టీవీకేను 2026లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై విజయ్ దృష్టిసారించారు. ఇందులో భాగంగా తాజాగా 28 అనుబంధ విభాగాలను ఏర్పాటు చేశారు.ఇప్పటిరకు ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా హిజ్రాలకు కూడా ఓ విభాగాన్ని టీవీకేలో ఏర్పాటు చేయడం గమనార్హం. ఆ పార్టీ విభాగాలను ఓసారి పరిశీలిస్తే మీడియా వింగ్‌తో పాటు ఐటీ, న్యాయవాదులు, ప్రచార, ప్రతినిధులు, సభ్యత్వ నమోదు , శిక్షణ, కార్యకర్తల నైపుణ్య అభివృద్ధి, పర్యావరణం, హిస్టరీ, రీసెర్చ్, ఇన్ఫర్మేషన్, హిజ్రాల వింగ్, దివ్యాంగులు, యువజన, విద్యార్థి, మహిళలు, యువతులు, చిన్నారులు, కార్యకర్తలు, వ్యాపారులు, జాలర్లు, చేనేత కార్మికులు, పదవీ విరమణ, ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ప్రవాస భారతీయులు, వైద్యం, రైతులు, సాంఘిక, సంస్కృతి, సాంప్రదాయం, స్వచ్ఛంధకారులు, అఖిల భారత దళపతి విజయ్ మక్కల్ ఇయ్యక్కం వంటి మొత్తం 28 విభాగాలను ఏర్పాటు చేశారు. ఈ జాబితాను భారత ఎన్నికల సంఘానికి టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ సారథ్యంలోని టీవీకే బృందం సమర్పించనుంది.ఇటీవలే ఆవిర్భవించిన టీవీకేకు రాష్ట్రంలో 20 శాతం ఓటు బ్యాంకు వుందంటూ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నివేదిక సమర్పించారని, సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. అయితే దీనిని రాజకీయ విశ్లేషకులు మాత్రం కొట్టిపారేస్తున్నారు. స్థాపించి ఏడాది కూడా కాని పార్టీకి అంత ఓటు బ్యాంకు ఎలా వస్తుందని ప్రశ్నిస్తున్నారు. సీనియర్ వ్యూహకర్త అయిన ప్రశాంత్ కిశోర్ పేరుతో టీవీకే నిర్వాహకులు ప్రచారం చేసుకుంటున్నారని వారు విమర్శిస్తున్నారు.

## సరిహద్దుల్లో మరోసారి రెచ్చిపోయిన పాక్ సైన్యం.. తగిన శాస్తి చేసిన భారత్..



**జమ్మూ-నవభూమి:** నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి) వద్ద పాకిస్థాన్ మరోసారి కాల్పుల విరమణ ఒప్పం దాన్ని ఉల్లంఘిం చింది. జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి) వద్ద బుధవారం సాయంత్రం పాకిస్తాన్ సైన్యం కాల్పుల విరమణను ఉల్లంఘించింది. పాకిస్తాన్ సైన్యం వరసగా అనేక రౌండ్లు కాల్పులు జరుపుతూ కవ్వింపు చర్యలకు పాల్పడటంతో.. భారత బలగాలు కూడా అందుకు ధీటుగా బదులిచ్చాయి. మన దేశ సైన్యం శత్రువుల కాల్పులను సమర్థంగా తిప్పికొట్టంతో దాయాది సైన్యం నుంచి కాల్పులు ఆగిపోయాయి. శత్రుసైన్యం తోకముడుచుకుని పారిపోయింది.ఫిబ్రవరి 25, 2021న భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించినప్పటి నుంచి సరిహద్దుల్లో దాడులు తగ్గాయి. ఈ సంవత్సరంలో దాయాది సైన్యం కాల్పుల విరమణను ఉల్లంఘించడం ఇదే తొలిసారి. ఈ ఘటన తర్వాత సరిహద్దుల్లో నియంత్రణ రేఖ వద్ద ఉద్రిక్తత పెరిగింది. భారత సైన్యం కూడా నిఘాను కఠినతరం చేసింది. శత్రు సైన్యానికి తగిన బుద్ధి చెప్పేందుకు వీలుగా సరిహద్దులో భద్రతా ఏర్పాట్లను సైన్యం బలోపేతం చేస్తోంది.పాక్ సేనకు భారీ ప్రాణ నష్టం..భారత సైనికులను లక్ష్యంగా చేసుకోవడానికి ఉగ్రవాదులు ముళ్ల తీగల కంచె దగ్గర ఐఈడీని అమర్చారని వర్గాలు తెలిపాయి. పూంచ్ సెక్టార్‌లోని ఎల్‌ఓసీ వద్ద జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో ఒక సైనికుడు గాయపడ్డాడని వర్గాలు తెలిపాయి. తాజాగా పాక్ బలగాలకు దుశ్చర్యకు ప్రతిగా భారత సైన్యం బదులిచ్చి దాయాది సైన్యానికి భారీ నష్టం కలిగించి చెమటలు పట్టించింది. అంతేకాదు.. శత్రుసైన్యం వైపు పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోనట్లు వార్తలు వస్తున్నాయి.

**వారంలోనే పలుమార్లు దాడి..**గత వారం రోజుల్లో పాకిస్తాన్ వైపు నుంచి ఇలాంటి సంఘటనలు చాలా వెలుగులోకి వచ్చాయి. ఫిబ్రవరి 8న, రాజౌరిలో ఎల్‌ఓసీ వద్ద గస్తీ తిరుగుతున్న సైనికులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపగా భారత సైనికులు తగిన బుద్ధి చెప్పారు. ఇంకా రాజౌరిలోని నౌషెరా సెక్టార్‌లో స్నిపర్ కాల్పులు జరపడంతో ఒక ఆర్మీ సైనికుడు గాయపడ్డాడు. బుధవారం ఫిబ్రవరి 12న జమ్మూలోని అఖ్నూర్ ఎల్‌ఓసీ సమీపంలో ఉగ్రవాదులు ఐఈడీని అమర్చి పేల్చారు. ఈ దాడిలో ఒక భారత కెప్టెన్ సహా ఇద్దరు సైనికులు అమరులయ్యారు. ఒక సైనికుడు గాయపడ్డాడు. ఒక పక్క పాకీ ఆర్మీ వరస దాడులు చేస్తుంటే.. మరో పక్క ఉగ్రవాదులు చొరబాటు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో పాకిస్థన్ కుట్రలను నిలువరించేందుకు భారతసైనికులు నిఘా కఠినతరం చేశారు.

## ఇన్వెస్ట్ కర్ణాటక.. జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, టాటా, మహీంద్రా గ్రూపు భారీ పెట్టుబడులు..

**బెంగుళూరు-నవభూమి:**కర్ణాటకలో జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్‌లో పలు దేశీయ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ఇన్వెస్ట్ కర్ణాటక పేరుతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇన్వెస్టర్స్ మీట్‌కు భారీ స్పందన లభిస్తోంది. పునరుత్పాదక ఇంధనం, తయారీ, సెమీకండక్టర్లు, పరిశోధన, అభివృద్ధి, మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు పెట్టేందుకు బడా సంస్థలు ముందుకొచ్చాయి. జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ, బాల్డోటా స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్, టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ, మహీంద్రా సస్టెన్ మరియు ఎప్సిలాన్ గ్రూప్ సంస్థలు కర్ణాటకలో భారీ పెట్టుబడులు పెట్టబోతున్నాయి. సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టులు, బ్యాటరీ నిల్వ, బ్లేడ్ తయారీ, విండ్ టర్బైన్ జనరేటర్ ప్లాంట్ కోసం రూ. 56,000 కోట్లు పెట్టుబడి పెట్టబోతున్నట్టు జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ ప్రకటించింది.

ఇన్వెస్ట్ కర్ణాటక పేరుతో జరిగిన ఇన్వెస్టర్ల మీట్‌లో ఇదే అతి పెద్ద పెట్టుబడి. ఇక, రాబోయే సంవత్సరాల్లో జిందాల్ గ్రూప్ కర్ణాటకలో రూ. లక్ష కోట్లకు పైగా పెట్టుబడి పెడుతుందని స్టీల్ దిగ్గజం సజ్జన్ జిందాల్ ప్రకటించారు. ఇందులో రూ. 45,000 కోట్లు ఉక్కు ఉత్పత్తికి, రూ. 56, 000 కోట్లు హాస్పిటాలిటీ, ??సౌరశక్తి, గ్రీన్ హైడ్రోజన్, ఇతర పర్యావరణ అనుకూల వెంచర్లకు కేటాయించినట్టు ఆయన చెప్పారు.

# కారులో డ్రైవింగ్ చేస్తూ వర్క్ ఫ్రమ్ హెూమ్... వీడియో వైరల్!



**బెంగుళూరు-నవభూమి:** ఐటీ ఉద్యోగుల పరిస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్లేస్ తోనూ సమయంతోనూ సంబంధం లేకుండా ల్యాప్ టాప్ లో వర్క్ చేస్తూనే కనిపిస్తుంటారు. చాలా మంది నిత్యం బిజీగా ఉంటుంటారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ మహిళ ఏకంగా కారు డ్రైవ్ చేస్తూ ల్యాప్ టాప్‌లో వర్క్ చేయడం వివాదాస్పదమైంది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. ఎంత బిజీ అయితే మాత్రం, ఎంత వర్క్ ఉంటే మాత్రం కారు డ్రైవ్ చేస్తూ మరీ ల్యాప్ టాప్ లో వర్క్ చేసింది ఓ మహిళ. ఈ విషయం తీవ్ర వివాదాస్పదమైంది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. దీనిపై ట్రాఫిక్ పోలీసులు సీరియస్ గా రియాక్ట్ అయ్యారు.. చర్యలకు ఉపక్రమించారు. దీనికి సంబంధించిన వీడియోను షేర్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బెంగళూరులోని ఆర్టీ నగర్ ప్రాంతంలో ఓ మహిళ కారు డ్రైవ్ చేస్తూనే ల్యాప్ టాప్‌లో వర్క్ చేస్తుంది. దీన్ని ఎవరో వీడియో తీసి సోషల్ మీడియాలో అప్ లోడ్ చేశారు. అది కాస్తా ఫుల్ వైరల్ గా మారింది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసుల దృష్టికీ చేరింది. దీంతో.. యాక్షన్ స్టార్ట్ చేశారు పోలీసులు. ఇందులో భాగంగా... ఆమెను ట్రాక్ చేసి, వెయ్యి రూపాయల జరిమానా విధించారు. ఇదే సమయంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆ మహిళ వీడియోతో పాటు ఆమెకు ఫైన్ వేసినప్పుడు తీసుకున్న ఫోటోను బెంగళూరు ట్రాఫిక్ డీసీపీ ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా.. వర్క్ ఫ్రమ్ హెూమ్ ఇంటి నుంచి చేయాలి.. కారు డ్రైవ్ చేస్తూ కాదు అని రాసుకొచ్చారు. ఆ పోస్ట్ పై నెటిజన్లు గట్టిగానే స్పందిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు పోలీసులను అభినందిస్తుంటే.. మరి కొంతమంది ఆ మహిళపై మండిపడుతున్నారు. మరికొంతమంది బెంగళూరులో దిగజారుతున్న ట్రాఫిక్ పరిస్థితికి ఇది ప్రత్యక్ష ఫలితమని అంటే.. కార్పొరేట్ రంగాల 90 గంటల పని సంస్కృతి ఫలితం అని మరొకరు అభిప్రాయపడ్డారు.

## ప్రేయసితో కలిసి విషం తాగిన రిషభ్ పంత్‌ను కాపాడిన వ్యక్తి



**న్యూఢిల్లీ-నవభూమి:** 2022 డిసెంబరు టీమ్ ఇండియా వికెట్ కీపర్ బ్యాట్స్ రిషభ్ పంత్ ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఆఖరులో తల్లిని సర్ ప్రైజ్ చేద్దామని ఆమెకు ముందుగా చెప్పకుండా కారులో ఒంటరిగా ఢిల్లీ నుంచి ఉత్తరాఖండ్ కు బయల్దేరాడు అతడు. అయితే, ప్రయాణించేది ఖరీదైన ఎస్ యూవీ కావడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రమాదం జరిగిన సెకన్లలోనే స్పందించిన పంత్.. కారులోంచి బయటకు వచ్చేశాడు. అప్పటికే గాయాలైన అతడిని ఓ యువకుడు గమనించి సపర్యలు చేశాడు. దీంతో పంత్ మరింత తీవ్రంగా గాయపడకుండా తప్పించుకో గలిగాడు. తర్వాత మళ్లీ క్రికెట్ ఆడుతున్నాడు. ప్రమాదం నుంచి కోలుకునేందుకు పంత్ కు ఏడాదిపైనే పట్టింది. మరీ ముఖ్యంగా కాలుకు గాయం కావడంతో అతడు ఎక్కువ కాలం మైదానంలోకి దిగలేకపోయాడు. కాలుకు దెబ్బతగిలిన పంత్ స్వతహాగా వికెట్ కీపర్ కావడంతో మరింత శ్రద్ధ తీసుకోవాల్సి వచ్చింది. దీంతో 2023 వన్డే ప్రపంచ కప్‌నకూ దూరమయ్యాడు. పంత్ ను ప్రమాదం నుంచి కాపాడిన యువకుడి పేరు రజత్ కుమార్. 25 ఏళ్ల రజత్ యూపీలోని ముజఫర్ నగర్ లో తన ప్రేయసి మను కశ్యప్ (21)తో కలిసి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. వీరిద్దరి ప్రేమకు పెద్దలు అంగీకరించక పోవడంతో బలవన్మరణానికి యత్నించారు. అయితే, రజత్ ప్రేయసి చనిపోగా.. అతడు మాత్రం ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. మనును సైతం ఆస్పత్రికి తరలించినా ఆమె చికిత్స అందిస్తుండగా చనిపోయారు. రజత్ ఇంకా ఎప్పటికి కోలుకుంటాడో చెప్పలేని పరిస్థితిలో ఉన్నాడు. కాగా, తనను కాపాడిన రజత్ ను పంత్ కొనియాడాడు. తర్వాతి కాలంలో అతడిని గుర్తుచేసుకున్నాడు. రజత్ కూడా తాను ఓ సాధారణ వ్యక్తిని కాపాడినట్లుగా భావించానని, అతడు పంత్ అనుకోలేదని అప్పట్లో తెలిపాడు.

## కూలిన అమెరికా నేవీ యుద్ధ విమానం.. ఇద్దరు పైలట్లు సేఫ్



**వాషింగ్టన్-నవభూమి:**అమెరికాలో వరుస విమాన ప్రమాదాలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఇటీవల కొన్ని రోజుల వ్యవధిలోనే 3 విమానాలు కూలిపోవడం, ఢీకొనడం, రాడార్ నుంచి తెగిపోయి సముద్రంలో పడిపోయిన ఘటనల్లో వంద మందికి పైగా మృత్యువాత పడిన విషయం తెలిసిందే. తాజాగా అమెరికా నేవీ ఫైటర్ జెట్ ఒకటి కుప్పకూలిపోయింది. శాన్ డియాగో హార్బర్‌లో బుధవారం అమెరికా మిలటరీ యుద్ధ విమానం ఈఏ-18జీ గ్రోలర్ ఎలక్ట్రానిక్ ఫైటర్ జెట్.. నార్ ఐలాండ్ నేవల్ ఎయిర్ స్టేషన్‌కు ఎదురుగా ఉన్న షెల్టర్ ఐలాండ్ వద్ద నీటిలో కుప్పకూలిపోయింది. దీంతో వెంటనే రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి అందులోని ఇద్దరు పైలట్లను బయటికి తీసుకువచ్చారు. ఆ ఇద్దరికీ గాయాలు కాగా.. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# చిన్న సిటీస్‌లో ఇళ్ల అమ్మకాల జోరు..



**బెంగుళూరు-నవభూమి:** దేశీయంగా టైర్ టూ సిటీస్ లో ఇళ్ల అమ్మకాలకు సంబంధించి ఒక ఆసక్తికర రిపోర్టు వెల్లడైంది. దీని ప్రకారం దేశంలోని 15 ద్వితీయ శ్రేణి నగరాల్లో గత ఏడాదిలో ఇళ్ల అమ్మకాలు నాలుగు శాతం పెరిగినట్లుగా ప్రాప్ ఈక్విటీ పేర్కొంది. టైర్ టూ సిటీస్ గా కోయంబత్తూర్.. భువనేశ్వర్.. విశాఖపట్నం.. నాసిక్.. వడోదర.. జైపూర్.. భోపాల్.. గోవా.. గాంధీనగర్ తదితర నగరాల్ని పేర్కొంటున్నారు.టూ టైర్ సిటీస్ లో అమ్ముడైన ఇళ్లకు సంబంధించి 2023లో 1,71,903 అమ్ముడు కాగా.. 2024లో ఈ సంఖ్య 1,78,771కు పెరగటం విశేషం. ఇళ్ల అమ్మకాలు ఎక్కువగా ఉన్న ద్వితీయ శ్రేణి నగరాల్లో కోయంబత్తూర్.. భువనేశ్వర్ లో ముందు ఉన్నట్లుగా వెల్లడించింది. అదే సమయంలో ఏపీలోని ఉక్కు నగరంగా పేర్కొనే విశాఖపట్నంతో పాటు.. నాసిక్.. వడోదరలో మాత్రం ఇళ్ల అమ్మకాలు తగ్గాయి. ఎర్రబెల్లి లీక్స్ విశాఖపట్నానికి వచ్చేసరికి 2023లో 5361 ఇళ్లు అమ్ముడైతే.. 2024లో మాత్రం ఈ సంఖ్య 4258కు పరిమితమైనట్లుగా వెల్లడించింది. ఇళ్ల అమ్మకాల విలువ ప్రకారం చూసినప్పుడు ఈ పదిహేను ద్వితీయశ్రేణి నగరాల్లో వృద్ధి 20శాతంగా పేర్కొంటున్నారు. 2023లో ఈ నగరాల్లోని ఇళ్ల అమ్మకాల విలువ రూ.1.27 లక్షల కోట్లు కాగా.. 2024లో రూ.1.52 లక్షల కోట్లుగా వెల్లడించారు. విలువ పరంగా చూస్తే.. ధరలు బాగా పెరిగిన టూటైర్ నగరాలుగా భువనేశ్వర్.. కోయంబత్తూర్.. జైపూర్.. భోపాల్.. గోవా.. గాంధీనగర్ లుగా పేర్కొన్నారు. విశాఖపట్నంలో 2023తో పోలిస్తే 2024లో ఒక శాతం ఇళ్ల అమ్మకాలు తగ్గినట్లుగా గుర్తించారు. ఎందుకిలా? అంటే.. రాజకీయ కారణాలుగా చెబుతున్నారు. అయితే.. ఈ రిపోర్టులో మాత్రం ఆ అంశాన్ని ప్రస్తావించలేదు.

## తమ్ముడు తమ్ముడే పేకాట పేకాటే: ఎక్స్‌పై ట్రంప్ దావా.. 10 మిలియన్ డాలర్లతో మస్క్ సెటిల్‌మెంట్!



**వాషింగ్టన్-నవభూమి:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరి.. తమ్ముడు తమ్ముడే.. పేకాట పేకాటే అన్న చందంగా మారింది. గతంలో అధికారంలో ఉన్న సమయంలో ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌తో చాలా గొడవలు పడ్డ ట్రంప్.. రెండోసారి అధికారంలోకి వచ్చాకా చాలా స్నేహంగా ఉంటున్నారు. మస్క్ కూడా ట్రంప్ వైపే నిలబడి అన్నీ అతడికి నచ్చినట్లే చేస్తున్నారు. ఒకే తాటిపై నిలబడి అందరికీ షాకిచ్చిన వీరి మధ్య తాజాగా మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యంగా గతంలో ఎక్స్.. ట్రంప్‌పై నిషేధం విధంచగా ఆయన కోర్టులో దావా వేశారు. అయితే తాజాగా మస్క్ దీన్ని సెటిల్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే ట్రంప్‌నకు 10 మిలియన్ డాలర్లు చెల్లించబోతున్నారట. ఆ పూర్తి వివరాలు మీకోసం.2015లో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచి ఐదేళ్ల పాలించిన ట్రంప్.. 2020 ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన జో బైడెన్ విజయాన్ని ధ్రువీకరించేందుకు.. అమెరికా కాంగ్రెస్ వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ భవనంలో సమావేశం అయింది. ఈ విషయం తెలుసుకున్న ట్రంప్ మద్దతుదారులు దీన్ని అడ్డుకోవాలని చూశారు. ఈక్రమంలోనే వేలాది మంది క్యాపిటల్ భవనంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించారు. భవనంపై దాడి చేశారు. దీంతో చాలా మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిపై కేసులు కూడా పెట్టారు.

మరోవైపై దీనికి ట్రంప్ మద్దతు తెలుపగా.. సామాజిక మాధ్యమాలన్నీ ఈయనపై నిషేధం విధించాయి. ముఖ్యంగా ఎక్స్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లు ట్రంప్ సోషల్ మీడియా ఖాతాలను నిషేధించాయి. దీంతో ట్రంప్ ఆయా సంస్థలపై దావా వేశారు. కొన్నాళ్ల తర్వాత అంటే 2023లో కాస్త వెనక్కి తగ్గిన సదరు సంస్థలు ట్రంప్ ఖాతాలపై నిషేధాన్ని ఎత్తివేస్తూ వాటిని పునరుద్ధరించాయి. ఇదిలా ఉండగా.. ట్రంప్ 2025 ఎన్నికల్లో మరోసారి విజయం సాధించి అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టగా.. ఈ గొడవలను సెటిల్ చేసుకునేందుకు అన్ని సంస్థలు ముందుకు వచ్చాయి.ఇప్పటికే మెటా సంస్థ 25 మిలియన్ డాలర్లతో సెటిల్ చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఎలాన్ మస్క్ ఎక్స్ సంస్థ కూడా.. ట్రంప్‌తో సెటిల్‌మెంట్‌కు వచ్చినట్లు సమాచారం. ముఖ్యంగా 10 మిలియన్ డాలర్లు చెల్లించి మస్క్ ఈ గొడవకు ఫుల్‌స్టాప్ పెట్టబోతున్నట్లు తెలుస్తోంది. 10 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో 86 కోట్ల రూపాయలు. ఈ విషయం తెలుసుకున్న నెటిజెన్లు అంతా వీళ్లిద్దరూ స్నేహితులయ్యారు కదా.. సెటిల్‌మెంట్ అవసరమా అంటూ కామెంట్లు చేస్తున్నారు. కానీ ఇందుకు రిప్లైలు ఇస్తూ మరికొంత మంది.. తమ్ముడు తమ్ముడే.. పేకాట పేకాటే అనే సిద్ధాంతాన్ని ట్రంప్ ఫాలో అవుతారని చెప్పుకొస్తున్నారు.

# ఎప్పుడూ చూడని రీతిలో గౌతమ్‌అదానీలో కొత్త యాంగిల్



**బెంగుళూరు-నవభూమి:**గౌతమ్ శాంతిలాల్ అదానీ అన్నంతనే కాస్తంత కన్ఫ్యూజ్ అవుతాం. కారణం.. అందరికి సుపరిచితమైన పేరు గౌతమ్ అదానీ మాత్రమే. అత్యంత వేగంగా తన గ్రూపును పెంచి పెద్దది చేయటమేకాదు.. ప్రపంచ కుబేరుల స్థానంలోనూ చోటు సాధించిన ఆయన జోరు ఎంతలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మోడీషాలకు అత్యంత సన్నిహితుడన్న పేరున్న గౌతమ్ అదానీలో ఇప్పటివరకు బయటకు రాని ఒక కొత్త యాంగిల్ కొడుకు పెళ్లి సందర్భంగా బయటకు వచ్చింది.ఆయన ఎమోషన్ అయ్యారు. కొడుకు పెళ్లిలో ప్రసంగించిన ఆయన.. తన కొడుకు జీత్ అదానీ.. ఆయన తల్లి ప్రీతి అదానీ మధ్య ఉన్న ప్రత్యేక అనుబంధం గురించి మాట్లాడి గుండెల్ని టచ్ చేశారని చెప్పాలి. తన కొడుకు పెళ్లిని విలాసవంతంగా కాకుండా.. నార్మల్ గా నిర్వహించారు. ఈ విషయాన్ని ముందే తెలియజేశారు కూడా. తన కొడుకు జీత్.. కోడలు దివాలను ఉద్దేశించి మాట్లాడిన గౌతమ్ అదానీ.. "మీరిద్దరు వివాహ బంధంలోకి అడుగు పెట్టారు. ఇవి మాకు కేవలం ఆనంద క్షణాలు మాత్రమే కాదు. ఎంతోమంది పేదల జీవితాలను మార్చేకార్యక్రమాలకు నాంది పలుకుతుంది. వీరిద్దరూ జీవితాంతం దాత్రత్వం.. బాధ్యతలను పంచుకుంటూ గడపాలి" అన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. అంతకంత చెల్లిస్తారు కవిత హెచ్చరిక తన ప్రసంగంలో బాగంగా తన సతీమణి ప్రీతి అదానీ గురించి మాట్లాడటమేకాదు.. ఆమెను పొగడ్తలతో ముంచెత్తారు. ఒక మహిళ బిడ్డకు జన్మను ఇవ్వటమే కాదు.. తన చిన్నారి కలల కోసం ఏకంగా ఆమె జీవితాన్ని అంకితం చేస్తుందనటంలో సందేహం లేదు. జీత్ అదానీ వెనకున్న నిజమైన శక్తి.. అతడి తల్లి ప్రీతి అదానీ. ఆమె ప్రేమే.. అతడ్ని మార్గనిర్దేశం చేస్తూ ముందుకు నడిపించిందన్నారు. ఈ సందర్భంగా కొడుకు జీత్ ను ఉద్దేశిస్తూ ఆసక్తికర వ్యాఖ్య చేశారు. 'జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నావు. మీరు వేసిన ప్రతీ అడుగు ఆమె పంచిన ప్రేమ.. త్యాగాల ఫలితమేనన్న విషయాన్ని గుర్తు పెట్టుకో. ఆమె మీకు బలం. క్లిష్ట పరిస్థితుల్లోనూ అమ్మ మీ వెంటే ఉంటుంది" అంటూ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. అదానీ నోటి నుంచి ఈ తరహా వ్యాఖ్యలు వినపడవని చెబుతున్నారు. గుజరాత్ కుచెందిన ప్రముఖ వజ్రాల వ్యాపారి జైమిన్ షా కుమార్తె దివాతో.. జీత్ అదానీ వివాహం ఈ నెల ఏడున జరగటం తెలిసిందే. ఎర్రబెల్లి లీక్స్ వీరి వివాహ వేడుక సందర్భంగా ప్రతి ఏడాది 500 మంది దివ్యాంగ సోదరీమణుల పెళ్లిళ్ల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని అందించాలన్న లక్ష్యాన్ని పెట్టుకుంది. ఈ ప్రయత్నం ద్వారా దివ్యాంగులైన ఆడబిడ్డలు.. వారి కుటుంబాలు ఆనందంతో.. గౌరవంతో ముందుకు సాగుతాయన్న ఆలోచనే ఈ నిర్ణయానికి కారణంగా చెబుతున్నారు. తన ప్రసంగంలో గౌతమ్ అదానీ ప్రస్తావించిన ఆయన సతీమణి ప్రీతి అదానీ విషయానికి వస్తే.. అత్యంత సంపన్నురాలు అయినప్పటికి సాదాసీదాగా ఉండటం ఆమె ప్రత్యేకతగా చెబుతారు. గౌతమ్ అదానీ భార్యగా తెలిసినప్పటికీ.. ఆమె ఒక డెంటిస్ట్. సంపన్న వ్యాపారవేత్త సతీమణిగా ఎక్కువఫోకస్ అయినప్పటికి ఆమెను విద్యావేత్తగా పలువురు అభివర్ణిస్తారు. అదానీ గ్రూపు నిర్వహించే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమ హెడ్ గా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా ఆమె చీరలు.. సల్వార్ సూట్స్ ధరిస్తుంటారు. సాదా రంగు కాటన్ చీరల్ని ధరించేందుకు ఆసక్తి చూపుతారు. లైట్ కలర్ సల్వార్ కమీజ్ సూట్ లో కనిపిస్తూ ఉంటారు. 1986లో గౌతమ్ అదానీతో ఆమెకు వివాహమైంది. 1996లో ఆమె ఒక ఎన్జీవోను ప్రారంభించారు. దీని ద్వారా పట్టణ.. గ్రామీణ ప్రాంతాల మధ్య కనిపించని అంతరాన్ని తగ్గించటంగా చెబుతారు. ఈ సంస్థ అనేక రంగాల్లో పని చేస్తోంది. దేశంలోని 18 రాష్ట్రాల్లోని 5753 కంటే ఎక్కువ గ్రామాల్లో పని చేస్తూ ప్రజలకు సేవలు చేస్తుందని చెబుతారు.



## భయమన్నది వీడి బ్లడ్‌లో లేదనుకుంటా..

రైలు ప్రయాణాల్లో కొందరు, రైలు పట్టాలు దాటుతూ మరికొందరు విచిత్రంగా ప్రవర్తించడం నిత్యం చూస్తుంటాం. రన్నింగ్ చేస్తూ పట్టాలు దాటుతున్న మహిళ.. తీరా రైలు దగ్గరికి వచ్చాక అలెర్ట్ అవడం చూశాం. రైలు పట్టాలపై ఏకంగా గొడుగు పెట్టుకుని పడుకున్న వ్యక్తిని కూడా చూశాం. ఇలాంటి చిత్రవిచిత్ర సంఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుతంటాయి. తాజాగా, ఇలాంటి వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. రైలు వస్తున్న సమయంలో ఓ వ్యక్తి తాపీగా పట్టాలపై పరుగులు తీశాడు. ఈ వీడియో చూసిన నెటిజన్లు.. "భయమన్నది వీడి బ్లడ్‌లో లేదనుకుంటా".. అంటూ కామెంట్లు చేస్తున్నారు.సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. చాలా మంది ప్రయాణికులు రైలు కోసం స్టేషన్‌లో ఎదురు చూస్తుంటారు. ఇంతలో ఓ రైలు అటుగా వస్తుంది. అయితే తీరా రైల్వే స్టేషన్ సమీపానికి రాగానే షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఓ వ్యక్తి రైలు రావడం చూసి కూడా అటుగా పరుగెత్తుకుంటూ వస్తాడు.రైలు సమీపానికి వస్తున్నా.. ఏమాత్రం భయం లేకుండా తాపీగా పరుగెడుతుంటాడు. ఈ క్రమంలో వెంట్రుకవాసిలో అతను ప్రమాదం నుంచి బయటపడతాడు. రైలు పట్టాలు దాటే సమయంలో ఒక్క క్షణం ఆలస్యం అయి ఉన్నా కూడా అతడి ప్రాణాలే పోయేవి. అతను అలా పరుగెత్తడం చూసి (%ఖఱఅ ఞఱఅ అక్కడున్న వారంతా ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఈ ఘటనను కొందరు వీడియో తీసి, సోషల్ మీడియాలో షేర్ చేశారు.



## అసర్ నివేదిక రట్టు చేసిన 'నాడు-నేడు' గుట్టు!

విద్యా వికాసమే లక్ష్యంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దాల్సిన వైసీపీ ప్రభుత్వం, ఐదేళ్లు పాఠశాల విద్యావ్యవస్థతో ఆడుకొన్నది. జగన్ అనాలోచిత వెర్రి, మొర్రి ప్రయోగాలతో విద్యావ్యవస్థ మొత్తంగా పడకేసింది. 117 జీఓతో ఏమి జరిగిందో, ఐదేళ్ల తర్వాత అర్థమైంది. చివరికి ప్రభుత్వ పాఠశాలలు ఖాళీ అయిపోయాయి. జీరో పిల్లల పాఠశాలలుగా, ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోయాయి. నాడు%-%నేడు పేరుతో లక్షల రూపాయలు ఖర్చు పెట్టిన ప్రాథమిక పాఠశాలలు పిల్లలు లేక వెలవెలపోయాయి. హేతుబద్ధీకరణ పేరిట నాలుగు, అయిదు తరగతులను కిలోమీటర్ల దూరంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు తరలించడంతో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి వందలాది ప్రాథమిక పాఠశాలలు వాటికవే మూతపడ్డాయి. ఉన్న పళాన ఆంగ్ల మాధ్యమాన్ని రుద్దటం, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవటం వంటి చర్యలన్నీ డ్రాపౌట్లకు కారణమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో 2021%-%22లో 45 లక్షల మంది విద్యార్థులు ఉంటే, ఆ సంఖ్య 2023 విద్యా సంవత్సరంలో 38 లక్షలకు పడిపోయింది. రాష్ట్ర పాఠశాలల్లో సగటున రోజువారీ గైర్హాజరు 24.3 శాతానికి పెరిగింది. నాలుగో వంతు విద్యార్థులు రోజూ బడికి రాలేని పరిస్థితి వచ్చిందంటే, రాష్ట్రంలో విద్యాప్రమాణాలు ఏ స్థాయికి దిగజారాయో అర్థం చేసుకోవచ్చు. దశాబ్దాలుగా విద్యాదానంలో తరిస్తున్న ఎయిడెడ్ పాఠశాలల విలువైన భూములపై కన్నేసి, ఎయిడెడ్ పాఠశాలలను వెంటాడి వేధించి భ్రష్టుపట్టించింది.తేలిక పదాలతో కూడిన రెండో తరగతి తెలుగు పాఠాన్ని కూడా ప్రభుత్వ పాఠశాలల్లోని ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో 47 శాతం మంది తప్పులేకుండా చదవలేకపోయారు. 2014లో ఇలాంటి స్థితిలో 20.5 శాతం మంది విద్యార్థులుండగా, ఇప్పుడది రెండింతలకు పైగా పెరిగింది. వైసీపీ పాలనలో సంస్కరణల పేరిట పాఠశాల విద్యలో సృష్టించిన విధ్వంస విధానం విద్యార్థుల చదువుల సామర్థ్యాన్ని దారుణంగా దెబ్బతీసిందని ప్రథమ్ సంస్థ వెల్లడించిన వార్షిక విద్యా స్థితిగతుల 2024%-%(అసర్) నివేదిక బయటపెట్టింది. అలాగే రెండో తరగతి తెలుగు పాఠాన్ని ఐదో తరగతి విద్యార్థులలో 62.5శాతం మంది చదవలేకపోయారని, మూడో తరగతిలో 85.3శాతం మందికి చదవడమే రావడం లేదని నివేదిక తేల్చింది. రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల ప్రాతిపదికన 390 గ్రామాల్లో 7,721 కుటుంబాలు, 3%-%16 ఏళ్ల వయస్సున్న 12,697 మంది పిల్లలను సర్వే చేశారు. 352 ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 3, 5, 8 తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను విడివిడిగా విడుదల చేసింది అసర్ కమిటీ. మాతృభాషలో అక్షరాలు, పదాలు, ఒకటి, రెండో తరగతి స్థాయి పాఠాలు, గణిత అంకెలు, తీసివేతలు, భాగహారాలు ఇచ్చి విద్యార్థుల సామర్థ్యాలను గణించారు. 14%-%16 ఏళ్ల వయసు పిల్లల్లో డిజిటల్ అక్షరాస్యతపైనా సర్వే చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కలిపి చూస్తే, అబ్బాయిల కంటే అమ్మాయిలు మెరుగ్గా ఉన్నట్లు అసర్ నివేదిక తేల్చింది.ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. 70.8శాతం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 60 మంది లోపే విద్యార్థులున్నారని, మధ్యాహ్న భోజనం తయారీకి 22.9శాతం బడుల్లో వంట గదులు లేవని, వైసీపీ ప్రభుత్వం నాడు%-%నేడు పేరుతో ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు కల్పించామని ఉత్తుత్తి ప్రకటనలు చేసిందే తప్ప, పనులు చేయలేదని అసర్ నివేదిక వాస్తవాలు వెల్లడించింది. 55.9శాతం బడుల్లోనే తాగునీటి సదుపాయం ఉండగా, 26.2శాతం బడుల్లో సదుపాయం ఉన్నా, తాగునీరు లేదని పేర్కొంది. అలాగే 78.4శాతం బడుల్లోనే మరుగుదొడ్లు వాడకంలో ఉన్నాయని, 77.2శాతం బడుల్లో బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఉండగా, 9.8శాతం స్కూళ్లలో ప్రత్యేక మరుగుదొడ్లు ఉన్నా వాడకంలో లేవని కూడా అసర్ నివేదిక నాడు%-%నేడు గుట్టు రట్టు చేసింది. వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను రాజకీయ ప్రయోగశాలగా మార్చింది. విద్యకు రూ.70వేల కోట్లు ఖర్చు చేసామంటున్న వైసీపీ ప్రభుత్వం అంత ప్రజాధనాన్నే కాదు, అంతకుమించి ఒక తరం విద్యార్థుల భవిష్యత్తును కూడా బలిపీఠం పైకి నెట్టింది.విద్యారంగానికి గొడ్డలి పెట్టుగా మారిన జీవో 117కు స్వస్తి పలికేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. తెలుగుదేశం హయాంలో ఆంధ్రప్రదేశ్ నాణ్యమైన విద్య అందించడంలో 3వ స్థానంలో ఉండగా, జగన్ హయాంలో 19వ స్థానానికి దిగజారిందని అసర్ నివేదిక నిగ్గుతేల్చింది.

### వీధి బడి చదువు నుండి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన

# తొలి తరం దళిత శిఖరం దామోదరం సంజీవయ్య



రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అత్యున్నత పదవులు నిర్వహించిన దామోదరం సంజీవయ్య

సంగీతం సాహిత్యం నాటక రంగంలో ప్రావీణ్యత సంపాదించిన నాయకుడు సంజీవయ్య

హైదరాబాద్ నగరం చుట్టూ పారిశ్రామిక వాడలను నెలకొల్పటానికి శ్రీకారం చుట్టిన నాయకుడు

దేశంలో మొదటిసారి వృద్ధులకు పెన్షన్ల పథకం తీసుకొచ్చిన దామోదరం సంజీవయ్య

రాజకీయాల్లో అడుగడుగునా కుల వివక్షతను ఎదుర్కొన్న నాయకుడు

దేశంలో ఉన్నత పదవులు అనుభవించినా

అతి సామాన్యంగా బ్రతికి రాజకీయాల్లో నీతిమంతునిగా పేరు తెచ్చుకున్న నాయకుడు దామోదరం సంజీవయ్య



రాజకీయాల్లో అతి సామాన్యునిగా ప్రవేశించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా సేవలందించిన తొలి తరం దళిత శిఖరం దామోదరం సంజీవయ్య.. ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలోని దళిత మాల కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య పశువుల కాపరి నుండి జీవితం ప్రారంభించి ఆత్మ ధైర్యంతో ముందుకు సాగి దేశానికి స్వతంత్రం వచ్చిన తొలినాళ్లలో రాజకీయ స్వాతంత్ర పోరాట ఉద్దండ నాయకులతో కలిసి పనిచేసి తన ప్రతిభను చాటి ఉన్నత శిఖరాలు అధిష్టించిన అడుగడుగునా కుల వివక్షతను ఎదుర్కొని ఆత్మ అభిమానం కన్నా పదవులు గొప్ప కాదని భావించిన నాయకుడు దామోదరం సంజీవయ్య . ముఖ్యమంత్రి పదవికి ఉదయం రాజీనామా చేసి సాయంత్రం కుటుంబ సభ్యులు మిత్రులతో కలిసి వెళ్లి సికింద్రాబాద్ లో అంజలి థియేటర్ లో సినిమా చూసిన నిగర్వి దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా కేంద్రం కు ఐదు కిలోమీటర్ల దూరంలోని పెద్దపాడు గ్రామ దళిత మాల కులం నివాసులైన మునయ్య, సంకులమ్మ లకు ఐదవ సంతానంగా దామోదరం సంజీవయ్య జన్మించారు . ఆయన జన్మించిన కొద్ది రోజులకే అనారోగ్యంతో సంజీవయ్య తండ్రి మునయ్య మృతి చెందాడు. దీంతో వారి కుటుంబం వారి మేనమామ గ్రామానికి వెళ్ళింది. అందరికంటే చిన్నవాడైన దామోదరం సంజీవయ్యను పశువుల కాపరిగా పంపిచారు. మూడు సంవత్సరాల తర్వాత తిరిగి వారి స్వగ్రామం పెద్దపాడు చేరుకున్నారు. వీధి బడిలో చదువులు ప్రారంభించిన ఆయన సమాజంలో అసమానత లకు గురైన కులం నుండి వచ్చిన వ్యక్తిగా అనేక వివక్షతులకు గురగుతూనే చదువుల్లో ప్రావీణ్యత సాధించారు. అనంతపురంలోని డిగ్రీ కళాశాల లో డిగ్రీ పూర్తి చేశారు. కుటుంబ పరంగా ఆర్థిక సమస్యలు ఉండటంతో పౌర సరఫరాల శాఖ లో గుమస్తాగా పని చేశారు. కొంతకాలం ఉద్యోగం చేసి న్యాయశాఖ వృత్తి అభ్యసించడానికి మద్రాస్ లోని లా కళాశాలలో చేరారు. తను చదువులు పూర్తి అయిన తర్వాత ప్రముఖ న్యాయవాదిగా పేరున్న సీతామహాలక్ష్మి దగ్గర సహాయ న్యాయవాదిగా వృత్తి ప్రారంభించారు.

అనుకోకుండా రాజకీయాల వైపు దామోదరం సంజీవయ్య జీవితం ప్రారంభమై నది మద్రాస్ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో సీనియర్ నాయకుడైన ఎస్ నాగప్ప ఎంపీ మరియు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సమయంలో మన ఎంపీ పదవికి రాజీనామా చేసి రాజాజీ మంత్రివర్గంలో మంత్రిగా చేరగా ఖాళీ అయిన పార్లమెంటు స్థానానికి ఎవరిని ఎంపిక చేయాలని కాంగ్రెస్ నాయకులు యోచిస్తున్న సమయంలో ఈ ప్రస్తావనను ప్రముఖ న్యాయవాది మహాలక్ష్మి ముందు ఉంచారు. ఎస్సీ సామాజిక వర్గం నుండి చదువుకున్న అభ్యర్థి కావాలని వారి ఆలోచన తెలిపారు. దీంతో స్పందించిన ఆమె తన వద్ద పనిచేస్తున్న సహాయ న్యాయవాది దామోదరం సంజీవయ్య పార్లమెంటు సభ్యునిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు.

**దామోదరం సంజీవయ్య చేపట్టిన పదవులు**

న్యాయవాద వృత్తి వదిలిన దామోదరం సంజీవయ్య 1950 -52 ప్రొవిజన్ పార్లమెంట్ సభ్యునిగా పనిచేశారు. 1952 - 1953 లో శాసనసభ్యునియానికి మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. 1953 నుండి 1954 లో ప్రకాశం పంతులు మంత్రివర్గంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గా, 55 - 56 లో బెజవాడ గోపాల్ రెడ్డి మంత్రివర్గంలో ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసారు, 56- 60 వరకు నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రిగా పనిచేశారు, 1960 నుండి 1962 వరకు దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ కు ఎంపికై నారు. 1962 నుండి 64 వరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీకి తొలి దళిత అధ్యక్షుడిగా ఎంపికై నారు. 1964 లో కేంద్ర మంత్రివర్గంలో నెహ్రూ క్యాబినెట్లో కేంద్ర కార్మిక శాఖలో మంత్రిగా పనిచేశారు, ఆ తరువాత లాల్ బహుదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ లు ప్రధాన మంత్రులుగా ఉన్న సమయంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు, రెండవసారి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేశారు. తర్వాత కాలంలో రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక సేవలు అందించారు

**పరిపాలనలో అభివృద్ధి దిశగా సంస్కరణలు తీసుకొచ్చిన మహా నాయకుడు**

రాజకీయాల్లో ప్రవేశించిన దామోదరం సంజీవయ్య కొత్త ఆవిష్కరణలకు పెద్దపీట వేసి అభివృద్ధి దిశగా సంస్కరణలు తీసుకువచ్చారు. ఆయన నిర్వహించిన మంత్రిత్వ శాఖలో ఎన్నో రకాల శాఖా పరమైన సంస్కరణలను తీసుకురావడంతోపాటు ప్రభుత్వాలు ప్రజల వద్ద చెరువు కావాలని ప్రతి సంక్షేమ కార్యక్రమం నిజమైన లబ్ధిదారులకు అందాలనేటువంటి ప్రయత్నాలు చేశారు. కేంద్రంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో కార్మికుల హక్కుల కోసమై జెనీవాలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో అయన కార్మికులకు సంవత్సరానికి ఒకసారి బోనస్ ఇవ్వాలని ప్రతిపాదన తీసుకొచ్చి ఆమోదింపజేసిన నాయకుడు. దామోదరం సంజీవయ్య, దీంతో కేంద్రంలో గౌరవంగా మిగిలిన వారందరూ బోనస్ మంత్రిగా పిలుచుకున్నారు. దీనితో పాటు ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈఎస్ఐ ద్వారా ఇస్తున్న వైద్యంలో ఉద్యోగితోపాటు వారి భార్య తల్లిదండ్రులను కూడా చేర్చిన ఘనత దామోదరం సంజీవయ్యకు దక్కుతుంది. దేశంలోని అట్టడుగు వర్గాలను ఆదుకోవడానికి సేవా ట్రస్ట్ ను ఏర్పాటు చేసి ఐక్యం చేయడానికి ప్రయత్నించారు. ఆంధ్రప్రదేశ్ లోని కాపులను, బలిజలను బీసీ కులంలో చేర్చి రిజర్వేషన్లు కల్పించారు. పెద్దమనుషుల ఒప్పందంలో ప్రతిపాదనలను తన వంతు పరిష్కరించుకోవడానికి ప్రయత్నించారు.

ప్రధానంగా ఉమ్మడి మద్రాస్ ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలో కూడా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కూడా ఆయన మంత్రి పదవులు నిర్వహించారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ నగరంలో శివారు ప్రాంతాలలో పారిశ్రామిక కరణ కోసం ఆయన ఎంతగానో కృషి చేశారు జీడిమెట్ల ప్రాంతాన్ని పారిశ్రామిక వాడగా గుర్తించి , హెచ్‌ఎంటి, హెచ్ ఏ ఎల్ లాంటి సమస్యలు తీసుకురావడానికి ఎంతగానో కృషి చేశారు.

**బాల్యం - వివాహం - దాంపత్య జీవితం**

ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా హెడ్ క్వార్టర్స్ నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్దపాడు నివాసి అయిన దామోదరం సంజీవయ్య నిచ్చెన మెట్ల హిందూ వ్యవస్థలోని దళిత మాల కులంలో వారి తల్లిదండ్రులకు ఐదవ సంతానముగా జన్మించాడు . పేదరికంతో కష్టాలు అనుభవించిన ఆయన బాల్య జీవితం పశువుల కాపరిగా ప్రారంభించారు . తనకు చదువుపై ఉన్న మక్కువ ఉండటాని వాళ్ళ పెద్ద అన్న గుర్తించి పాఠశాలకు పంపించడంతో విద్యావంతుడైనాడు. ఆనాటి రోజుల్లో ఎస్ ఎస్ ఎల్ సి లో జిల్లాస్థాయిలో ఉత్తమునిగా నిలిచాడు, చదువుతోపాటు భాగవతాలు వీధి నాటకాలు , కవితలు చదవడం పట్ల ఎంతో శ్రద్ధ చూపేవారు. ఆయన స్వయంగా కవిత్వాలు రాసేవారు. ఆంధ్రప్రదేశ్ మద్రాసు నుంచి విడిపోయిన తర్వాత హైదరాబాద్ నిజాం స్టేట్ తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు మంత్రిగా పనిచేస్తున్న సమయంలోనే సికింద్రాబాద్ బన్సీలాల్ పేట నివాసి అయిన ఉపాధ్యాయురాలు కృష్ణవేణి తో వివాహం జరిగింది. వారికి సంతానం కలగకపోవడంతో సుజాత అనే బాలికను దత్తత తీసుకొని పెంచారు.

**మితభాషి రాజకీయాల్లో అజాతశత్రువు రాజకీయాల్లో నీతిపరుడు**

ఉన్నత విద్యను అభ్యసించిన దామోదరం సంజీవయ్య ఆలోచనలు కూడా ఉన్నతంగా ఉండేవి. మిత భాషి గా రాజకీయాల్లో అజాతశత్రువుగా ఆయన చెప్పుకుంటారు. 1952 నుండి రకరకాల హోదాలో మంత్రి పదవులు రాజకీయ పదవులు నిర్వహించిన దామోదర్ సంజీవయ్యకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం ఏర్పాటైన సమయంలో 1960లో బెజవాడ గోపాల్ రెడ్డి, అల్లూరి సత్యనారాయణ రాజుల మధ్యన ముఖ్యమంత్రి పదవి పోటీ రావడంతో అధిష్టాన వర్గం మధ్యవర్తిగా దామోదరం సంజీవయ్యను తాత్కాలిక ముఖ్యమంత్రిగా నియమించారు. ఆ సమయంలో రాజకీయ ప్రత్యర్థులు ఆనాటి ప్రధానమంత్రి జవ హార్ లాల్ నెహ్రూ కు దామోదరం సంజీవయ్య పైన ఫిర్యాదు చేశారు. అక్రమ ఆస్తులు ఉన్నాయని వేల ఎకరాల భూములు కొనుగోలు చేశారని, కర్నూలు పట్టణంలో భవంతులు ఉన్నాయని అవినీతిపరంగా సొమ్ము చేసుకున్నారని ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదును స్వీకరించిన ప్రధానమంత్రి జవ హార్ లాల్ నెహ్రూ అదే పార్టీకి చెందిన మాజీ శాసనమండలి చైర్మన్ ఆనాటి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఐన చక్రపాణి మరియు గుజరాత్ కు చెందిన సీనియర్ నాయకుడు పరమార్ అనే ఇద్దరిని కర్నూలులో దర్యాప్తుకు పంపించారు. దామోదరం సంజీవయ్య స్వగ్రామానికి దర్యాప్తు కమిటీ వెళ్ళింది పెదపాడు లో ఊరికి దూరంగా ఉన్న మాల వాడకు వెళుతున్న క్రమంలో దామోదరం సంజీవయ్య గారి తల్లి సుంకమ్మ నెత్తి పైన కట్టెలమోపు ఎత్తుకొని తమ వ్యవసాయ భూమి నుండి ఇంటికి వెళుతుంది. సరిగ్గా అదే సమయంలో దర్యాప్తు బృందం ఆమెను కలిసి దామోదరం సంజీవయ్య గారి ఇల్లు ఎక్కడ అని అడిగారు . ఏందయ్యా సారు మావాడు ఏమి చేశాడు అంటూ అమాయకంగా అడిగింది దామోదరం సంజీవయ్య తల్లి సుంకమ్మ . ఆమె నివాసం ఉంటున్న ఇల్లును చూసి దర్యాప్తు బృందం నివ్వెర పోయింది అని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. మా అబ్బాయికి ఏమైనా పెద్దకొలువు వచ్చిందా ! జీతం ఏమైనా పెరుగుతుందా ! అంటూ అమాయకంగా ప్రశ్నించింది దామోదరం సంజీవయ్య తల్లి ఆ దర్యాప్తు బృందానికి ఆమెకి ఏమి సమాధానం చెప్పాలో తెలియక ఆందోళన చెందినట్లు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాదులో కథలుగా చెప్పుకుంటారు. రాజకీయాల్లో అంతటి నీతిపరుడుగా దామోదరం సంజీవయ్యకు ముద్ర ఉంది. కొంతకాలం తర్వాత దామోదరం సంజీవయ్య కర్నూలు వెళ్లి పెదపాడు లో తన కుటుంబ సభ్యులతో కొంత కాలం గడిపినప్పుడు తిరిగి వస్తుండగా ఖర్చులకోసం అని తాను 100 రూపాయలు తల్లి సుంకమ్మకు ఇచ్చారు. ఆమె వెంటనే స్పందిస్తూ అయ్యా నేను ఇవి అయిపోయిన తర్వాత ఎట్లా అని ప్రశ్నించింది. తల్లి ప్రశ్నను దృష్టిలో పెట్టుకొని తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే వృద్ధులకు మరియు వితంతువులకు 25 రూపాయల పెన్షన్ పథకాన్ని దేశంలో మొదటిసారి ఆయన ప్రారంభించారు.

**పేదలకు భూ పంపిణీ**

తెలంగాణ ప్రాంతం పూర్తిగా నిజాం పరిపాలనలో ఉన్న కారణంగా పేదలకు నివాసం ఉండడానికి ఇండ్ల స్థలాలు వ్యవసాయ భూములు ఉండేవి కాదు ఆయన ముఖ్యమంత్రి అయిన కొత్తలో ఈ విషయాన్ని గమనించి భూ సంస్కారంలో రావడానికి కంటే ముందే భూముల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. హైదరాబాదు నగర శివారులో నగరం పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేశారు. అప్పటికే రామానంద తీర్థ ఆధ్వర్యంలో భూ పోరాటం జరుగుతుంది దామోదరం సంజీవయ్య పూర్తిస్థాయిలో వారికి మద్దతు పలికాడు. అందులో భాగంగానే సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో బోయిన్ పల్లి, మారేడుపల్లి ప్రాంతంలో పేదల కోసం ఇండ్ల స్థలాలు మంజూరు చేశారు. బస్తీ వాసులు రెండు చోట్ల కూడా సంజీవయ్య నగర్ బస్తీలుగా నామకరణ చేశారు.

**ఉపాధి కల్పన - వృద్ధులకు పెన్షన్లు పథకాలు తెచ్చిన మొదటి నాయకుడు**

కేంద్ర ఉపాధి కల్పన , కార్మిక శాఖ మంత్రిగా సేవలందించిన దామోదరం సంజీవయ్య, యువతకు ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని కార్యచరణ రూపొందించారు. పేదరికంలో మగ్గుతున్న తన కుటుంబాన్ని చూసి దేశమంతా అలాంటి పరిస్థితిలో పేదరికంలో ఉన్నాయని గమనించి తన సొంత తల్లి కూడా వృద్ధాప్యంలో జీవనం సాగించటానికి ఆర్థిక భరోసా లేకుండా కూలి పనులు చేసుకుంటుందని గమనించి. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే వృద్ధులకు పెన్షన్ పథకం తీసుకొచ్చినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ప్రభుత్వాలు మారిన సమయంలో తాత్కాలికంగా పథకాన్ని రద్దు చేశారు . తర్వాత చెన్నారెడ్డి, ఎన్టీ రామారావు పునరుద్ధరించారు. ఆ పథకం ప్రస్తుతం దేశం మొత్తంలో. శాశ్వత పథకంగా మారిపోయింది.

సాహిత్య ప్రియుడు దామోదరం సంజీవయ్య

రాజకీయాలతో పాటు సంగీతం సాహిత్యంలో కూడా దామోదరం సంజీవయ్య ప్రావీణ్యుడు ఆనాటి ఉద్దండులైన రావూరి భరద్వాజ, విజయ రామారావు, లాంటి ప్రముఖులతో మంచి సంబంధాలు ఉన్నాయి. సభలు సమావేశాల్లో సందర్భాన్ని బట్టి పాటలు పద్యాలు పాడి సబికులను మెప్పించే వారిని, ఆయన పైన ఆయనే సీస పద్యాలు రాసుకున్నారని ఖాళీ సమయంలో పుస్తక పఠనం చేసేవారిని ఇప్పటికీ పెద్దపాడు లోని ఆయన నివాసంలో ఉన్న పుస్తకాలే నిదర్శనమని చరిత్రకారులు చెబుతున్నారు.

**హైదరాబాదుతో అనుబంధం**

పుట్టుకతో రాయలసీమ ప్రాంత వాసి కర్నూలు నివాసి అయిన తన భార్యను సికింద్రాబాద్ లోని బన్సీలాల్ పేట నివాసి కృష్ణ వేణి ని 7 మే 1954న వివాహం చేసుకున్నారు. కొంతకాలం సంతానం కలగకపోవడంతో సుజాత అనే బాలికను దత్తత తీసుకున్నారు. దీంతో తెలంగాణ రాయలసీమకు అనుబంధం ఏర్పడింది. 1967లో జరిగిన జనరల్ ఎలక్షన్ లో విజయవాడ నుండి హైదరాబాద్ కు వస్తున్న సందర్భంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. అప్పటికే రాజ్యసభ సభ్యునిగా ఉన్న ఆయన ఢిల్లీకి వెళ్లి చికిత్స చేయించుకున్నారు. ప్రమాదంలో గాయపడడానికి ముందే మధుమేహ వ్యాధితో బాధపడ్డారు. అనారోగ్యంతో బాధపడుతూ అతని పెళ్లి రోజైనా 7 మే 1972 న తుది శ్వాస వదిలారు.

**హైదరాబాదులో స్మృతి వనం సంజీవయ్య పార్క్**


దామోదరం సంజీవయ్య స్మృతి కి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చాలా కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ అసెంబ్లీ ముందు ఆయన విగ్రహం ఏర్పాటు చేశారు. పాటి గడ్డలో సుమారు 100 ఎకరాల స్థలంలో ఆయన స్ఫూర్తి వనం ఏర్పాటుచేసి సంజీవయ్య పార్కుగా నామకరణం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేసిన నేషనల్ లా కాలేజీ కి దామోదరం సంజీవయ్య నేషనల్ కాలేజ్ గా పేరు మార్చారు. వీటితోపాటు పాఠశాలకు , హాస్టళ్లకు, నదులకు దామోదరం సంజీవయ్య సేవలను గుర్తించి పేర్లు పెట్టారు. ప్రధానంగా హైదరాబాదులో స్వర్గీయ కేంద్రమంత్రి గుడిసెల వెంకటస్వామి శ్రద్ధ తీసుకొని దామోదరం సంజీవయ్య , జయంతి మరియు వర్ధంతి వేడుకలను దగ్గరుండి నేటి తరానికి తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించేవారు. రాజకీయాల్లో దురంధరుడు, నీతిమంతుడు నేటి తరానికి ఎల్లప్పుడు మార్గదర్శి దామోదరం సంజీవయ్య.

ఆంధ్రప్రదేశ్ లో ఫిబ్రవరి 14న రాష్ట్ర పండగగా నిర్ణయం

దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి జిల్లా కలెక్టరేట్లో జయంతి ఉత్సవాలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది .

**అస శ్రీరాములు**
**సీనియర్ జర్నలిస్ట్**
**9440037196**

**(14న 104వ జయంతి సందర్భంగా వ్యాసం )**



## చివరి పరీక్షను ఇలా గెలుద్దాం!

**భక్తి**

9న వరాహ ద్వాదశిజీవితంలోని ఆఖరి క్షణంలో చేసే ఆలోచన చివరి పరీక్షలాంటిది. ఈ చివరి పరీక్షకు జీవితాంతం సిద్ధం కావాలి. జీవితమంతా ఆ భగవతుణ్ణి స్మరించే సాధన చేయగలిగితే... మన ఆఖరి క్షణాల్లో రాసే ఆ చిట్ట చివరి పరీక్షలో తప్పకుండా ఉత్తీర్ణులం అవుతాం.మనమందరం మన రోజువారీ జీవితాలలో తీరిక లేకుండా గడిపేస్తున్నాం. మనుగడకోసం చేసే ఈ పోరాటంలో మనం ఎన్నో కష్ట సుఖాలను ఎదుర్కొంటూ ఉంటాం. మన రోజువారీ విధులను నిర్వర్తిస్తూనే... భగవంతుడికి చేరువయ్యే మార్గాన్ని 'భగవద్గీత' బోధించింది. అదే విధంగా మనకు ఎన్నో పండుగలు, విశేషమైన ఉత్సవాలు ఉన్నాయి. వాటిని జరుపుకోవడం ద్వారా భగవన్నామస్మరణను మరింత ఎక్కువగా చేసుకోవచ్చు. భగవంతుణ్ణి, ఆయన దివ్య లీలల్లోని అంతరార్థాన్నీ పరిపూర్ణంగా అర్థం చేసుకున్నవారు మోక్షాన్ని పొందుతారని, భగవత్ సన్నిధానాన్ని చేరుకుంటారనీ పెద్దలు చెప్పారు. అటువంటి ఒక అవకాశమే శ్రీ వరాహ ద్వాదశి. ఇది శ్రీ వరాహస్వామిగా మహా విష్ణువు అవతరించిన రోజు.

వరాహస్వామి వాగ్దానం..శ్రీ వరాహావతార లీలను ప్రపంచవ్యాప్త హరేకృష్ణ ఉద్యమ సంస్థాపకాచార్యుడైన శ్రీల ప్రభుపాదులు వివరిస్తూ... "సృష్టి ఆరంభం నుంచి దేవతలు, దైత్యులు అనే ఇరు వర్గాల వారు విశ్వంలోని లోకాలన్నిటినీ శాసించేవారు. భగవంతుడు ఏర్పరచిన ఈ సృష్టిలో నిర్దిష్ట నియమానుసారం... గ్రహాలన్నీ అంతరిక్షంలో తేలియాడుతూ ఉండేవి. వాటిలో కొన్ని జలాలతో నిండి ఉండగా, మిగిలిన సగం అసంఖ్యాకమైన గ్రహాలతో కూడిన లోకాలతో నిండి ఉండేది. ఈ గ్రహాలు కక్ష్యలో తిరిగే క్రమానికి అసురుడైన హిరణ్యాక్షుడు విఘాతం కలిగించాడు. దీనితో భూలోకం తన భారరహిత స్థితిని కోల్పోయి జలాలలోకి జారిపోయింది. ఆ సమయంలో... ఈ జగత్తుకు స్థితికారకుడైన మహా విష్ణువు... భీకరమైన సూకర రూపాన్ని ధరించి, తన దంతాలతో భూమండలాన్ని జలాల నుంచి పైకి ఎత్తి పట్టాడు. ఆ సందర్భంలో వరాహస్వామిని హిరణ్యాక్షుడు అడ్డగించబోగా... స్వామి తన దంతాలతో అతణ్ణి గుచ్చి సంహరించాడు. భగవంతుడి అవతారాలకు ఉన్న విశిష్టత ఇదే. అసాధారణమైన పరిస్థితుల్లోనే ఆయన అవతరిస్తాడు. మనుష్యుడి ఆలోచనకైనా అందని పరమాద్భుతమైన రీతిలో తన లీలలను ప్రదర్శిస్తాడు. అటువంటి భగవంతుణ్ణి సదా స్మరించుకోవడమే ముక్తికి మార్గం అని పురాణాలు చెబుతున్నాయి. మరి మేము ప్రతిరోజూ భగవన్నామ స్మరణ చేస్తున్నాం. కానీ జీవితంలోని ఆఖరి క్షణంలో దేవుణ్ణి స్మరించుకోలేని ప్రమాదకర పరిస్థితిలో ఉంటే ఎలా? అని కొందరు భక్తులకు సందేహం కలుగవచ్చు. "ఒకవేళ నా భక్తుడు మరణ సమయంలో దేహానికి కలిగే అవాంతరాల కారణంగా నన్ను స్మరించలేకపోతే... నేనే నా భక్తుణ్ణి స్మరించి, నా దివ్య ధామానికి తీసుకువెళ్తాను" అని 'వరాహ పురాణం'లో శ్రీవరాహస్వామి చేసిన వాగ్దానం... ఆ సందేహానికి సమాధానం ఇస్తుంది. వరాహ ద్వాదశి రోజున... వరాహమూర్తిని స్మరించాలి. హరేకృష్ణ మంత్రాన్ని జపించాలి.

అన్నదానం, గోసేవలను నిర్వహించడం వల్ల స్వామి అనుగ్రహం కలుగుతుంది.

## ఉప్పు ఇన్ని రకాలా?



**టేబుల్ సాల్ట్ :** ఇది మనం ప్రతిరోజూ వంటల్లో ఉపయోగించే సాధారణ ఉప్పు. సముద్రపు ఉప్పుని శుద్ధి చేసి దీనిని తయారు చేస్తారు. ఇందులో ఉండే అయోడిన్ థైరాయిడ్ పనితీరుని మెరుగుపరుస్తుంది.

**సీ సాల్ట్ :** సముద్రపు నీటిని ఆవిరి చేసి దీనిని ఉత్పత్తి చేస్తారు. ఇది చిన్న స్ఫటికాల మాదిరి మెరుస్తూ ఉంటుంది. ఇందులో ఆరోగ్యానికి ఉపకరించే మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం, జింక్, ఇనుము లాంటి ఖనిజాలు ఉంటాయి.**హిమాలయన్ పింక్ సాల్ట్ :** ఇది హిమాలయ పర్వతాల్లో దొరుకుతుంది. దీనిని అత్యంత పరిశుభ్రమైన ఉప్పుగా పరిగణిస్తారు. ఇది ముతకగా కనిపిస్తూ ప్రత్యేకమైన రుచితో ఉంటుంది. ఇందులో సోడియం చాలా తక్కువ. వంటల్లో వాడడంవల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. శరీరంలో పీహెచ్ స్థాయి సమతౌల్యంలో ఉంటుంది. టాక్సిన్లు విసర్జితమవు తాయి. పోషకాలను శోషించుకునే శక్తి పెరుగుతుంది.

**కోషెర్ సాల్ట్ :** దీనిని కిచెన్ సాల్ట్ అని కూడా అంటారు. ఇది తెల్లగా చిన్న రాళ్ల మాదిరి ఉంటుంది. ఇందులో అయోడిన్ ఉండదు. దీనిని ఎక్కువగా మసాలా గ్రేవీలు, మాంసాహార కూరల తయారీలో ఉపయోగిస్తూ ఉంటారు.

**బ్లాక్ సాల్ట్:** ఇది లేత గులాబీ రంగులో ప్రత్యేకమైన రుచితో ఉంటుంది. ఇందులో సల్ఫర్ సహా పలు పోషకాలు ఉంటాయి. అందరూ ఇష్టపడే పానీపూరీ నీళ్లలో దీనినే కలుపుతారు. ఇది జీర్ణక్రియని వేగవంతం చేస్తుంది.

# పొట్టలో పుండు ప్రమాదమా?




కడుపులో మంటకు కారాలు, మసాలాలు కారణమనుకుంటాం! యాంటాసిడ్లతో ఉపశమనం పొందే ప్రయత్నం చేస్తాం! కానీ కడుపులో మంటతో వేధించే 90 శాతం అల్సర్లకు పొట్టలో తిష్ఠ వేసిన 'హెలికోబ్యాక్టర్ పైలోరి' అనే బ్యాక్టీరియా కారణమని మీకు తెలుసా? అంతిమంగా క్యాన్సర్‌కు సైతం దారితీసే వీలున్న ఈ పెప్టిక్ అల్సర్ గురించి వైద్యులు ఏమంటున్నారంటే...

పెళుసుబారిన ఎముకల దృఢత్వాన్ని పెంచే ఇంజెక్షన్లు వాడుకునేవాళ్లకు అల్సర్లు తలెత్తే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలికంగా హృద్రోగ మందులు వాడుకుంటున్న వాళ్లకు హెలికోబ్యాక్టర్ పైలోరి ఇన్‌ఫెక్షన్ సోకే అవకాశాలు, పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

కడుపులో పుండు.. అంటే 'అల్సర్' అన్నవాహిక చివరిభాగం, జీర్ణాశయం, చిన్నపేగు మొదటి భాగం (డియోడినం)లో తలెత్తవచ్చు. ఈ మూడు భాగాల్లో దేన్లో అల్సర్ తలెత్తినా దాన్ని పెప్టిక్ అల్సర్ డిసీజ్‌గానే భావించాలి. వీటిలో మరీ ముఖ్యంగా జీర్ణకోశం, చిన్నపేగు మొదటి భాగంలో అల్సర్లు తలెత్తే అవకాశాలు ఎక్కువ. సాధారణంగా అల్సరుకు ముందు ఎసిడిటీ లక్షణాలు చాలా కాలం పాటు వేధిస్తాయి. ఛాతీలో మంట, పొట్టలో మంట మొదలైన లక్షణాలు తిన్న తర్వాత తలెత్తుతూ ఉంటాయి కాబట్టి అసలు కారణం ఆహారంలోనే ఉందని భ్రమపడుతూ ఉంటాం. నిజానికి కారాలు, మసాలాలు తినడం వల్ల కడుపులో పుండ్లు ఏర్పడవు. ఇది అపోహ మాత్రమే! ప్రసిద్ధ వైద్య శాస్త్రవేత్త, ఎల్లాప్రగడ సుబ్బారావు గారు, 1970లోనే ఈ విషయాన్ని శాస్త్రీయంగా నిరూపించారు. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే.. ప్రధానంగా పొట్టలో అల్సర్లు ఒక బ్యాక్టీరియా వల్ల ఏర్పడతాయి. అదే...'హెలికోబ్యాక్టర్ పైలోరి'. 1980 - 1981లో బ్యారీ మార్షల్ అనే వైద్యుడు ఈ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ వల్లే అల్సర్లు తలెత్తుతున్నట్టు కనిపెట్టాడు. పొట్టలో అల్సర్లకు 85%, చిన్నపేగు మొదటిభాగంలో అల్సర్లకు 90% ఈ బ్యాక్టీరియానే కారణం.

**అంతా ఆ బ్యాక్టీరియా వల్లే...**

కలుషితమైన ఆహారం, నీటి ద్వారా పొట్ట లోపలికి చేరుకునే ఈ బ్యాక్టీరియా, దీర్ఘకాలిక నివాసాన్ని ఏర్పరుచుకుని, ప్రారంభ దశల్లో పొట్టలో ఆమ్ల ఉత్పత్తిని పెంచి, పొట్ట లోపల పూతకు కారణమవుతూ ఉంటుంది. వీటినే వైద్య పరిభాషలో... గ్యాస్ట్రిక్, డియోడనల్ ఎరోజన్స్ అంటారు. ఈ సమయంలో కడుపులో మంట, ఛాతీలో మంట, కడుపు ఖాళీగా ఉన్నప్పుడు మంట, తిన్న తర్వాత మంట.. ఇలా భిన్నమైన లక్షణాలు మొదలవుతాయి. సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో సమస్యకు అసలు కారణాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయకుండా, వైద్యులను కలవకుండా సొంత వైద్యంతో ఉపశమనాన్ని పొందే ప్రయత్నం చేస్తూ ఉంటారు. అయితే ఎసిడిటీ లక్షణాలను నివారించే ఈ గ్యాస్ మందులు తక్షణ ఉపశమనాన్ని అందించగలుగుతాయి తప్ప, పొట్టలోని బ్యాక్టీరియాను చంపలేవు. కాబట్టి అసిడిటీ సమస్య



మందులు వాడినప్పుడు తగ్గుతూ, మళ్లీ తిరగబడుతూ దీర్ఘకాలం పాటు వేధిస్తుంది. 'నాకు గ్యాస్ట్రిక్ సమస్య ఉంది' అనే భావనకు లోనయ్యే 90 శాతం మందిలో ఇదే బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ ఉంటుంది. ఈ సమస్య దీర్ఘకాలంలో అల్సర్‌కు దారి తీస్తుంది. అయితే ఈ బ్యాక్టీరియా పొట్టలోకి చేరిపోయిన ప్రతి ఒక్కరికీ అల్సర్ వచ్చేస్తుందని అనడానికి కూడా వీల్లేదు. అల్సర్లు, జన్యుపరంగా సంక్రమించవచ్చు. 'ఒ' రక్తగ్రూపు వ్యక్తుల్లో, పురుషుల్లో, ధూమపాన ప్రియుల్లో ఈ సమస్య ఎక్కువ. అలాగే నొప్పి నివారణ మాత్రలు ఎక్కువగా వాడుకునేవాళ్లలో కూడా అల్సర్లు తలెత్తే అవకాశాలు ఎక్కువ. వయసు పెరిగేకొద్దీ గ్యాస్ట్రిక్ అల్సరు తలెత్తే అవకాశాలు కూడా పెరుగుతాయి.

**అల్సరు వచ్చిన తర్వాత...**

అల్సర్లకు ముందు ఎసిడిటీ లక్షణాలు వేధిస్తే, అల్సరు ఏర్పడిన తర్వాత కొత్తలక్షణాలు మొదలవుతాయి. అవేంటంటే...

పొట్టలో వస్తే...

ఆహారం తీసుకున్న తర్వాత పొట్టలో నొప్పి

వాంతి వస్తున్న భావన కలగడం చిన్న పేగు మొదటి భాగంలో వస్తే...

సమయానికి భోజనం చేయనప్పుడు కడుపులో నొప్పి

మధ్య రాత్రి నొప్పితో నిద్ర మెలకువ అయిపోవడం

పొట్ట పైభాగంలో నొప్పి ఉన్న ప్రదేశాన్ని వేలితో చూపించగలగడం

ఒకే ఒక పరీక్షతో...

పొట్టలో అల్సరు ఉన్నదీ, లేనిదీ, అల్సరు ఉన్న ప్రదేశంతో పాటు హెలికోబ్యాక్టర్ పైలోరి బ్యాక్టీరియా ఉన్నదీ, లేనిదీ కూడా ఎండోస్కోపీ పరీక్షతో తెలుసుకోవచ్చు. భారతదేశంలో ఎండోస్కోపీకి అయ్యే ఖర్చు మూడు నుంచి మూడున్నర వేలు ఉంటుంది. ఎంతో మంది ఈ ఒక్క పరీక్షతో సమస్యను నిర్ధారించుకోకుండా, సంవత్సరాల తరబడి నెలకు ఐదు నుంచి ఆరు వందల రూపాయలు యాంటాసిడ్ల కోసం ఖర్చు పెట్టేస్తూ, సమస్యతో బాధపడుతూనే ఉంటారు. కానీ ఎండోస్కోపీ పరీక్షతో సమస్యను నిర్ధారించుకుని చికిత్స తీసుకుంటే ఈ సమస్య నుంచి శాశ్వతంగా విముక్తి పొందవచ్చు.

**సమస్య ముదిరిపోకుండా...**

గ్యాస్ట్రిక్ అల్సర్‌ను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం. హెలికోబ్యాక్టర్ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ కారణంగా తలెత్తిన గ్యాస్ట్రిక్ అల్సర్, దీర్ఘకాలంలో గ్యాస్ట్రిక్ క్యాన్సర్‌గా పరిణామం చెందే ప్రమాదం ఉంటుంది. అంతే కాకుండా గ్యాస్ట్రిక్ అల్సర్లు రక్తస్రావానికి కారణమై రక్తపు వాంతులు, రక్తపు విరోచనాలు లాంటి సమస్యలకు కూడా దారి తీస్తాయి. అలాగే చిన్నపేగు మొదటి భాగంలో తలెత్తే అల్సర్లను నిర్లక్ష్యం చేస్తే, రక్తస్రావం జరిగి, రక్తపు వాంతులు, రక్తపు విరోచనాలు వేధించవచ్చు. ఇలాంటప్పుడు అదే పనిగా యాంటాసిడ్లు వాడుకుంటే, చిన్న పేగు మొదటి భాగం ఇరుకుగా మారిపోయే ప్రమాదం ఉంటుంది. కొన్నిసార్లు డియోడినం లోపలి పొర చిరిగిపోయి అత్యవసర పరిస్థితి తలెత్తుతుంది. కాబట్టి ఎసిడిటీ రూపంలో బయల్పడే అల్సర్ ప్రారంభ దశను మొదట్లోనే గుర్తించి అప్రమత్తం కావాలి. రెండు నుంచి మూడు నెలలకు పైగా ఎసిడిటీ లక్షణాలు వేధించినా, రెండు నుంచి మూడు వారాలు మందులు వాడుకుని, వాటిని ఆపేసిన వెంటనే సమస్య తిరగబెడుతున్నా, ఎండోస్కోపీ పరీక్ష చేయించుకోవాలి. ఈ సమస్యకు వయసుతో సంబంధం లేదు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకూ ఈ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ తలెత్తవచ్చు. ఏదో ఒక సందర్భంలో మనందరం బయటి ఆహారం తింటూ ఉంటాం. కాబట్టి నీటి ద్వారా, ఆహార పదార్థాల ద్వారా హెలికోబ్యాక్టర్ పైలోరి బ్యాక్టీరియా మన పొట్టలోకి చేరిపోతూ ఉంటుంది. ఒకట్రెండు రోజుల పాటు ఎసిడిటీ లక్షణాలు తలెత్తి తగ్గిపోతే భయపడవలసిన అవసరం లేదు. కానీ వారాల తరబడి తరచూ ఇబ్బంది పడుతున్నవాళ్లు తప్పనిసరిగా వైద్యులను కలిసి పరీక్ష చేయించుకోవాలి.

**అల్సర్లు రాకుండా...**

బయటి ఆహారం మానేయాలి

ఎసిడిటీ లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు

ఎంతో అరుదుగా తప్ప యాంటాసిడ్లు వాడుకోకూడదు

ధూమపానం, మద్యపానం మానేయాలి

నొప్పి నివారణ మందుల వాడకం పరిమితం చేయాలి

**14 రోజుల్లో బ్యాక్టీరియా హతం**

హెలికోబ్యాక్టర్ పైలోరి కారక ఇన్‌ఫెక్షన్‌ను సమూలంగా అంతం చేయడం ఎంతో సులభం. ఎమాక్సిసిలిన్, క్లారిత్రోమైసిన్, ఒక ప్రోటాన్ పంప్ ఇన్హిబిటర్... ఈ మూడు మాత్రల సమ్మేళనంతో, 14 రోజుల పాటు చికిత్స తీసుకుంటే, 95 శాతం మందిలో ఈ ఇన్‌ఫెక్షన్ పూర్తిగా తగ్గిపోతుంది. మిగతా ఐదు శాతం మందిలో యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ మూలంగా ఈ ఇన్‌ఫెక్షన్ అదుపులోకి రాకపోవచ్చు. ఉదాహరణకు హైదరాబాద్‌లో హెలికోబ్యాక్టర్ పైలోరి చికిత్సలో క్లారిత్రోమైసిన్ రెసిస్టెన్స్ కనిపిస్తోంది. వీరికి క్లారిత్రోమైసిన్‌కు బదులుగా, లీవోఫ్లాక్సాసిన్‌ను ఇవ్వవలసి ఉంటుంది. ఈ 14 రోజుల చికిత్సతో గ్యాస్ట్రిక్ అల్సర్‌ను గ్యాస్ట్రిక్ క్యాన్సర్‌కు దారి తీయకుండా నివారించుకోవచ్చు.

**సర్జరీ అరుదుగానే...**

జీర్ణాశయంలో లేదా చిన్నపేగు మొదటి భాగంలో రక్తస్రావం జరుగుతూ ఉంటే, దాన్ని నియంత్రించడం కోసం సర్జరీ అవసరమవుతుంది. డియోడినంలో పుండు పడితే వెంటనే సర్జరీ చేయవలసి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో పేగులోని కొంత భాగాన్ని తొలగించి, బైపాస్ సర్జరీ చేయవలసి రావచ్చు. డియోడినం ఇరుకుగా మారినప్పుడు కూడా సర్జరీ చేయవలసి రావచ్చు.

**ఈ యాంటాసిడ్లు సురక్షితం**

తాత్కాలిక ఉపశమనం కోసం పరగడుపున వేసుకునే యాంటాసిడ్ మాత్ర, ద్రవరూపంలో ఉండే యాంటాసిడ్లు సురక్షితం. పది నుంచి పదిహేను రోజుల పాటు ఈ మాత్రను వాడుకోవచ్చు. కానీ ఇదే మాత్ర ప్రతి రోజూ సంవత్సరాల తరబడి వేసుకోవడం ప్రమాదకరం. యాంటాసిడ్ మాత్రలు పొట్ట లోపలి యాసిడ్ ఉత్పత్తిని బాగా తగ్గించేస్తాయి. వీటిని దీర్ఘకాలికంగా వాడుకోవడం వల్ల తినే ఆహారంలోని ఐరన్, క్యాల్షియం శోషణ చెందవు. దాంతో రక్తహీనత వేధిస్తుంది. ఎముకలు గుల్లబారిపోతాయి. కొంతమందిలో మూత్రపిండాలు కూడా దెబ్బతినే అవకాశం ఉంటుంది. పొట్టలోని ఆమ్లం పేగులకు రక్షణ కల్పిస్తుంది.

# సోఫా కవర్ల మట్టి వదిలించాలంటే...



సోఫా కవర్లను కాటన్, మైక్రోఫైబర్, పాలిస్టర్, లినెన్, వెల్వెట్ ఫాబ్రిక్‌లతో రూపొందిస్తూ ఉంటారు. ఫాబ్రిక్‌ని బట్టి వీటిని శుభ్రం చేసే విధానం మారుతూ ఉంటుంది. వివిధ రకాల సోఫా కవర్లను ఎలా శుభ్రం చేయాలో తెలుసుకుందాం!

ముందుగా సోఫాపై ఉన్న లేబుల్‌ను పరిశీలిస్తే కవర్‌ను ఏ మెటీరియల్‌తో రూపొందించిందీ తెలుస్తుంది. దాన్ని శుభ్రం చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఒక అవగాహన వస్తుంది.కాటన్, పాలిస్టర్, లినెన్, వెల్వెట్ కవర్లను వాషింగ్ మెషిన్‌లో వేసేకన్నా చేతితో ఉతకడం మంచిది. దీనివల్ల ఫాబ్రిక్ నాణ్యత పాడవకుండా ఉంటుంది. ముందుగా వీటిని మంచినీళ్లలో ముంచి తీయాలి. తరవాత సర్ఫ్, షాంపూ, డిటర్జెంట్ కలిపిన నీళ్లలో ఇరవై నిమిషాలు నానబెట్టాలి. చేతులతో సున్నితంగా ఉతికి గోరువెచ్చని నీటితో శుభ్రం చేయాలి. గట్టిగా పిండకుండా నీడలో ఆరేయాలి. ఇవి పూర్తిగా ఆరిన తరవాత వెల్వెట్ మినహా అన్నింటినీ తక్కువ వేడితో ఇస్త్రీ చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి.

మైక్రోఫైబర్ కవర్లు చాలా సున్నింతంగా ఉంటాయి. ముందుగా వీటిని బాగా దులిపి దుమ్ము, ధూళి వదిలించాలి. తరవాత డిజర్జెంట్ లేదా షాంపూ కలిపిన నీళ్లలో ముంచి తీయాలి. మరోసారి చల్లని నీళ్లలో ముంచి తీసి నీడలో ఆరేయాలి.

లెదర్ కవర్ల మీద దుమ్ము నిలవదు. కాబట్టి వీటిని శుభ్రం చేయడం తేలిక. పలుచని బట్ట లేదా స్పాంజ్‌ని డిజర్జెంట్ నీళ్లలో ముంచి పిండాలి. దీనితో కవర్‌ను శుభ్రంగా తుడవాలి. తరవాత ఫ్యాన్ గాలికి ఆరనిస్తే సరిపోతుంది.సోఫా కవర్లను తరచూ వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేస్తూ ఉంటే వాటిపై పేరుకునే దుమ్ము పోతుంది. మరకలు పడితే వెనిగర్, ఆల్కహాల్, శానిటైజర్ వేసిన దూదితో రుద్ది తొలగించాలి.

# పిల్లల షూ క్లీనింగ్ ఇలా...

షూలను ముందుగా పాత టూత్‌బ్రష్‌తో రుద్దుతూ వాటికి అంటిన మట్టిని తొలగించాలి. లోపల ఉండే సోల్‌ని తీసి షూని బాగా దులపాలి.

డిటర్జెంట్, సర్ఫ్, షాంపూ కలిపిన నీళ్లలో పలుచని గుడ్డని ముంచి పిండాలి. దీనితో షూ లోపల, బయటా తుడవాలి. ఒక ట్రేలో ఈ నీళ్లు కొన్ని పోసి అందులో షూ అడుగు భాగం మునిగేలా ఉంచాలి. అయిదు నిమిషాల తరవాత మంచినీళ్లతో కడగాలి.

టూత్ బ్రష్‌ను కొద్దిగా సర్ఫ్ లేదా షాంపూలో ముంచి దానితో తెలుపు రంగు షూల పై భాగాన్ని రుద్దాలి. మురికి మొత్తం వదిలాక కొన్ని నీళ్లు చిలకరిస్తూ పలుచని గడ్డతో తుడవాలి.

షూలను శుభ్రం చేసిన తరవాత వాటి లోపల కాగితం ఉండలను లేదా పలుచని తువాలును గుండ్రంగా మడిచి ఉంచాలి. లోపలి భాగంలోని తడిని ఇవి పీల్చుకుంటాయి. అయిదు నిమిషాల తరవాత వీటిని తీసివేసి షూలకు బాగా గాలి తగిలేలా ఉంచి ఆరనివ్వాలి.

షూ లేసులను, సోల్‌ని సబ్బునీటిలో ముంచి పది నిముషాలు నాననివ్వాలి. తరవాత మంచి నీళ్లలో ముంచి తీసి గాలికి ఆరబెట్టాలి.

నైలాన్, కాటన్, పాలిస్టర్ పదార్థాలతో తయారైన కాన్వాస్ షూలను ముందుగా పైపైన శుభ్రం చేసి తరవాత పాత తువాలులో చుట్టి వాషింగ్ మెషిన్‌లో వేయవచ్చు.

లెదర్, రబ్బర్, వినైల్ షూలను మాత్రం చేతితో క్లీన్ చేసుకోవాలి.

షూలను శుభ్రం చేయడానికి గోరువెచ్చని నీటిని ఉపయోగించవచ్చు. బ్లీచ్, ఫాబ్రిక్ సాఫ్ట్‌నర్‌లను వాడకూడదు.

ప్రతిరోజూ పలుచని పొడి గుడ్డతో పైపైన తుడిచి పాలిష్ చేసుకుంటూ ఉంటే షూలు కొత్తవాటిలా మెరుస్తాయి.



# ప్రేమను గెలిపిద్దాం!

మ్యాజిక్ బాక్స్ కాదు...ఒకరితో సాంగత్యం ఎప్పుడూ మధురానుభూతినిస్తుంది. కానీ అదే జీవితమనుకోవద్దు. వాస్తవానికి రిలేషన్‌షిప్ మ్యాజిక్ బాక్స్ కాదు... మీ బాధలన్నీ చిటికెలో పోగొట్టేసి జీవితాన్ని ఆనందమయం చేయడానికి! మీ సంతోషం వేరెవరి చేతుల్లోనో కాదు... మీ చేతుల్లోనే ఉందని గమనించండి.

**భిన్నాభిప్రాయాలు సహజం...**

వీం అలవాట్లు, అభిప్రాయాలు, జీవనశైలి, దృష్టి కోణం లానే మీ భాగస్వామి కూడా ఉండాలని ఆశించవద్దు. ఏ ఇద్దరూ ఒకేలా ఉండరనేది గుర్తించండి. కొన్ని విషయాల్లో భిన్నాభిప్రాయాలున్నా పట్టించుకోవాల్సిన పని లేదు. కావల్సిందల్లా ఒకరి మనోభావాలు ఒకరు గౌరవించుకోవడం... వాళ్లని వాళ్లలానే మీ జీవితంలోకి ఆహ్వానించడం.

**ఇరువైపుల నుంచీ ప్రయత్నం...**

ఏ ప్రేమ బంధమూ పర్‌ఫెక్ట్ కాదు! దాన్ని పక్కాగా తీర్చిదిద్దుకోవడానికి రెండు వైపుల నుంచీ నిరంతర ప్రయత్నం జరుగుతుండాలి. ప్రతి అనుబంధంలో ఎప్పుడో ఒకప్పుడు చేదు అనుభవాలు ఎదురవుతాయి. చిన్న చిన్న వాదనలు, గొడవలు జరుగుతాయి. ఇలాంటప్పుడే వాటిని ఎలా పరిష్కరించుకోవాలో నేర్చుకుని, బంధాన్ని ఆనందమయం చేసుకొంటూ ముందుకు సాగాలి.



**విలువలు ముఖ్యం...**

ప్రేమలో కొన్ని మంచి రోజులు... ఒకరికి ఒకరికి పడని రోజులూ ఉండవచ్చు. కానీ... నైతిక విలువలు దెబ్బతినేలా ఒకరి గౌరవానికి ఒకరు భంగం కలిగించే రోజు ఒక్కటి కూడా రాకూడదు. ఎందుకంటే ప్రేమన్నది బాధను పెంచడానికి కాదు... రెండు హృదయాలను దగ్గరకు చేర్చడానికని తెలుసుకోండి.

**అతిగా ఆశించవద్దు...**

మీలానే మీ భాగస్వామి కూడా ఉండాలని ఆశించడం సహజమే. కానీ... కొన్ని కొన్ని మీ నియంత్రణలో లేవని బాధపడుతూ కూర్చోకండి. జరిగినవి, జరగబోయేవీ తలుచుకుని చింతిస్తూ మానసిక ఒత్తిడిలోకి వెళ్లకుండా జాగ్రత్త పడండి. మీ స్నేహం ఆనందంగా సాగుతుంటే... దాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుకోవడానికి కలిసి ప్రయత్నించండి. అంతే కానీ... జరగనివాటిని ఆశించి భంగపడవద్దు.




**ఆ సత్యాన్ని అర్థం చేసుకోండి...**

ఒక వేళ మీ ప్రేమ విఫలమైతే... అది మళ్లీ పుడుతుందన్న నిజాన్ని అర్థం చేసుకోండి. కొంత మంది తొలి ప్రేమే ఇక చివరిదని, నిజమైన ప్రేమ జీవితంలో ఒక్కసారే పుడుతుందనే దురభిప్రాయంలో ఉంటారు. ఒకసారి గుండె పగిలినంత మాత్రాన అది మళ్లీ అతకదనుకోవడం పొరపాటు. తొలి ప్రేమలోనే జీవిత భాగస్వామిని పొందితే హ్యాపీనే. ఒకవేళ పొందలేకపోతే... జీవితంలో ఇంకా ఎన్నో అద్భుతమైన విషయాలు మీ కోసమే వేచి ఉన్నాయని తెలుసుకోండి.

# బిజినెస్




## 5 నెలల కనిష్ఠానికి ద్రవ్యోల్బణం



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం జనవరి నెలలో ఐదు నెలల కనిష్ఠ స్థాయి 4.31 శాతానికి దిగి వచ్చింది. కూరగాయలు, గుడ్లు, పప్పు దినుసుల ధరల్లో తగ్గుదల ఇందుకు దోహదపడింది. గత ఏడాది ఆగస్టులో నమోదైన కనిష్ఠ స్థాయి 3.65% కాగా ఆ తర్వాత నమోదైన కనిష్ఠ స్థాయి ఇదే. డిసెంబరు నెలలో ద్రవ్యోల్బణం 5.22%గా ఉంది. డిసెంబరుతో పోల్చితే జనవరిలో ఇది 0.91% తగ్గింది. కాగా జనవరిలో ఆహార వస్తువుల విభాగంలో ద్రవ్యోల్బణం 6.02% ఉంది. డిసెంబరుతో పోల్చితే గ్రామీ ణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 5.76 శాతం నుంచి 4.64 శాతానికి దిగి వచ్చినట్లు ఎన్ఎస్ఓ తెలిపింది. ప్రధానంగా ఆహార ద్రవ్యోల్బణం 8.65 శాతం నుంచి 6.31 శాతానికి తగ్గింది. పట్టణ ప్రాంతాల్లో ఆహార ద్రవ్యోల్బణం 7.9 శాతం నుంచి 5.53 శాతానికి దిగిరాగా స్థూల ద్రవ్యోల్బణం 4.58 శాతం నుంచి 3.87 శాతానికి దిగి వచ్చింది.కుంగిన పారిశ్రామికం: గనులు, తయారీ రంగం నీరసపడడంతో డిసెంబరు నెలలో పారిశ్రామికాభివృద్ధి రేటు మూడు నెలల కనిష్ఠ స్థాయి 3.2 శాతానికి తగ్గింది. ప్రభుత్వం గత నవంబరు పారిశ్రామికాభివృద్ధి రేటును 5.2% నుంచి 5 శాతానికి కుదించింది. కాగా డిసెంబరులో తయారీ రంగం వృద్ధిరేటు 4.6%నుంచి 3 శాతానికి, గను ల రంగం వృద్ధిరేటు 5.2% నుంచి 2.6 శాతానికి తగ్గాయి.

## డిగ్రీ పూర్తయిందా.. రోజులో ఎప్పుడైనా ఈ పనిచేయండి.. ఈజీగా నెలకు రూ.లక్ష సంపాదన..




**న్యూఢిల్లీ-నవభూమి:** డిగ్రీ లేదా బీటెక్ పూర్తయి ఉద్యోగాలు దొరక్క కొందరు చేసే పరిస్థితి లేక మరికొందరు ఇళ్ల వద్దే ఉండిపోతుంటారు. ఫ్రెండ్స్ అంతా మంచి జాబ్ చేస్తూ జీవితంలో స్థిరపడ్డారు. నా పరిస్థితి మాత్రం మారలేదు. ఇలాగే ఉంది అని బాధపడుతుంటారు. పైగా ఇంట్లో వాళ్ల చివాట్లు, బంధువుల వెక్కిరింతలు ఎంత వేధిస్తాయో చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ పక్కన పెట్టి సొంతంగా ఏదైనా చేయాలనే బలమైన ఆకాంక్ష, తపన మీలో ఉంటే చాలు. వయసు, పెట్టుబడి ఇవేవీ అవసరం లేదు. మీ చదువు, తెలివితేటలు ఇన్వెస్ట్ చేస్తే చాలు. ఏ సమయంలోనైనా, ఏ ప్రాంతంలో అయినా ఈ పని చేసుకునే సౌలభ్యం ఉంది. మీ పనికి తగిన ప్రతిఫలం తప్పక లభిస్తుంది.

ఎప్పుడైనా, ఎక్కడైనా చేసుకునే ఏకైక బిజినెస్ ఇదే..కరోనా తర్వాత నుంచి భారతదేశంలో ఆన్‌లైన్ ట్యూటరింగ్ వ్యాపారం జోరు కొనసాగుతోంది. ప్రపంచంలో ఏ మూలకైనా మీ విజ్ఞానాన్ని పంచుకునే అవకాశం ఈ వ్యాపారం ద్వారా లభిస్తుంది. ట్యూషన్లు చెప్పడానికి బయటికి వెళ్లాల్సిన అవసరం కూడా రాదు. మీకు నచ్చిన సమయంలో షెడ్యూల్ సెట్ చేసుకోవచ్చు. పార్ట్ టైం లేదా ఫుల్ టైం ఎలా చేసుకోవాలి అన్నది మీ ఇష్టం. ఇంట్లో బోర్‌గా ఉంది అనుకునేవారూ ఈ ఆన్‌లైన్ ట్యూటరింగ్ బిజినెస్ మొదలుపెట్టవచ్చు.

ఇప్పుడు ఆన్‌లైన్ ట్యూటరింగ్ బిజినెస్ చేయాలంటే ఏమేం కావాలో తెలుసుకుందాం.పరిశోధన, ప్రణాళిక :మీలో ఉన్న ప్రత్యేకతను గుర్తించండి : మీరు ఏ సబ్జెక్టులో నిపుణులో, ఏ గ్రేడ్ స్థాయి వారికి బోధించగలరో నిర్ణయించుకోండి. మార్కెట్ పరిశోధన : భారతదేశంలో ఆన్‌లైన్ ట్యూటరింగ్ సేవలకు డిమాండ్, పోటీ, మార్కెట్ పరిస్థితిని విశ్లేషించండి.ప్లానింగ్ : మీ లక్ష్యాలు, మార్కెటింగ్ వ్యూహాలు, ఆదాయ మార్గాల, కనీస పెట్టుబడికి కావలసిన వస్తువుల గురించి ప్రణాళిక వేసుకోండి.లైసెన్స్ నమోదు :మీ ఆన్‌లైన్ ట్యూటరింగ్ వ్యాపారాన్ని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ తో ఏకైక యాజమాన్యం, భాగస్వామ్యం లేదా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా నమోదు చేసుకోండి. రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఏవైనా ఇతర అవసరమైన లైసెన్సులు (ఉదా. షాప్, ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం లైసెన్స్) పొందండి.

ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ :ప్లాట్‌ఫామ్‌ను ఎంచుకోండి : మీ స్వంత వెబ్‌సైట్‌ను నిర్మించాలా లేదా జూమ్, గూగుల్ మీట్ లేదా ఆన్‌లైన్ ట్యూటరింగ్ మార్కెట్‌ప్లేస్‌ల వంటి ఇప్పటికే ఉన్న ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించాలా అని నిర్ణయించుకోండి.వెబ్‌సైట్ లేదా ల్యాండింగ్ పేజీ : మీ సేవలు, ట్యూటర్లు, టెస్టిమోనియల్‌లను ప్రదర్శించడానికి ఒక ప్రొఫెషనల్ వెబ్‌సైట్ లేదా ల్యాండింగ్ పేజీని సృష్టించండి.

ఆన్‌లైన్ వైట్‌బోర్డ్‌లు, స్క్రీన్ షేరింగ్ సాఫ్ట్‌వేర్, పేమెంట్ గేట్‌వే వంటి సాధనాలపై పెట్టుబడి పెట్టడం అవసరం.

**ట్యూటర్ల నియామకం, శిక్షణ :**

పెద్ద స్థాయిలో చేస్తుంటే మీరు ఎంచుకున్న సబ్జెక్టులను బోధించగల అనుభవజ్ఞులు, అర్హత కలిగిన ట్యూటర్లను నియమించుకోండి.

ఆన్‌లైన్ బోధనా పద్ధతులు, టూల్స్, సాఫ్ట్‌వేర్‌లపై ట్యూటర్లకు శిక్షణ ఇవ్వండి.స్టూడెంట్స్ సంఖ్య పెంచుకునేందుకు సోషల్ మీడియా, కంటెంట్ మార్కెటింగ్, ఈమెయిల్ మార్కెటింగ్, చెల్లింపు ప్రకటనలను వాడుకోండి.ఆకర్షణీయమైన నాణ్యతగల కంటెంట్ ద్వారా కస్టమర్ల సంఖ్యను పెంచుకోండి.జస్ట్‌డయల్, సులేఖ, అర్బన్‌ప్రో వంటి ఆన్‌లైన్ డైరెక్టరీలలో మీ ఆన్‌లైన్ ట్యూటరింగ్ వ్యాపారాన్ని జాబితా చేయండి.

**ప్రారంభం, కార్యకలాపాలు :**

మీ ఆన్‌లైన్ ట్యూటరింగ్ వ్యాపారాన్ని ప్రారంభించి విస్తరించేందుకు తగిన కృషి చేయండి.

కస్టమర్ విచారణలు, బుకింగ్‌లు, చెల్లింపులు, ట్యూటర్ నిర్వహణ కార్యకలపాలు జాగ్రత్తగా నిర్వహించండి.

మీ వ్యాపార పనితీరును నిరంతరం పర్యవేక్షించండి. కస్టమర్ల అభిప్రాయాన్ని సేకరించి మీ సేవలు, లాభాలు మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నించండి.

పైన చెప్పిన విధంగా మీరు ఫాలో అయితే, ఆన్‌లైన్ ట్యూటరింగ్ వ్యాపారం విజయవంతంగా కొనసాగించగలరు.

## భాష, నిబంధనలు సరళం

**న్యూఢిల్లీ-నవభూమి:**ఆదాయపు పన్ను (ఐటీ) చెల్లింపుదారులను గందరగోళానికి గురి చేస్తున్న అసెసమెంట్ సంవత్సరం, గత సంవత్సరం వంటి పదాలు ఇక తెరమరుగు కానున్నాయి. గురువారం పార్లమెంటులో ప్రతిపాదించబోతున్న కొత్త ఐటీ బిల్లులో ఆ పదాల స్థానంలో "ట్యాక్స్ సంవత్సరం" అనే పదం జోడించారు. ఏ సంవత్సరంలో అయినా ఏప్రిల్ 1 నుంచి తదుపరి సంవత్సరం మార్చి 31 వరకు విస్తరించి ఉండే 12 నెలల కాలాన్ని ఇక నుంచి "పన్ను సంవత్సరం"గా వ్యవహరిస్తారు. ప్రస్తుతం ఐటీ చట్టంలో అసెసమెంట్ సంవత్సరం (ఏవై), గత సంవత్సరం (పీవై) అనే పదాలున్నాయి. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు వచ్చిన ఆదాయాన్ని 2025-26 అసెసమెంట్ సంవత్సరంలో మదింపు చేసి పన్ను విధిస్తారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఐటీ చట్టం1961లో 298 సెక్షన్లు, 14 షెడ్యూల్స్ ఉండగా ప్రతిపాదిత కొత్త బిల్లు తగు మార్పులతో సరికొత్తగా రూపొందించిన 526 సెక్షన్లు, 23 అధ్యాయాలు, 16 షెడ్యూ ల్స్ కలిగి ఉంటుంది. మొత్తం పేజీల సంఖ్య 622. ప్రస్తుత చట్టంతో పోల్చితే పేజీల సంఖ్య సగం కన్నా తక్కువ ఉంటుంది. ఐటి చట్టం 1961ని రూపొందించినప్పుడు దానిలో 880 పేజీలున్నాయి.అందరికి అర్థమయ్యే విధంగా కొత్త బిల్లులో భాషను సరళం చేశారు. పాత చట్టంలో ఉపయోగించిన భాషలోని పలు సంక్లిష్ట పదాలు, వాక్యాలు తొలగించారు. సుదీర్ఘమైన వాక్యాలను కుదించారు. అంతగా ఉపయోగంలో లేని, అనవసరమైనవిగా భావిస్తున్న సెక్షన్లను కూడా తొలగించారు. ఇందుకు ఉదాహరణ ఫ్రింజ్ బెనిఫిట్ ట్యాక్స్. తేలిగ్గా చదువుకోవడానికి, వివరించేందుకు వీలుగా "నిబంధనలు లేదా వివరణల"ను కూడా ఈ బిల్లులో తొలగించారు. ఐటీ చట్టం 1961లో నాట్‌విత్‌స్టాండింగ్ (అయినప్పటికీ) అనే పదం విరివిగా ఉపయోగంలో ఉంది. కొత్త బిల్లులో దాని స్థానంలో "ఇర్రెస్పెక్టివ్" అనే పదం ఉపయోగించారు. టీడీఎస్, ప్రిజంప్టివ్ టాక్సేషన్, వేతనాలు, మొండి బకాయిల మినహాయింపు వంటి అంశాల్లో నిబంధనల స్థానంలో పట్టికలు ప్రవేశపెట్టారు. అలాగే కొత్త బిల్లులో పొందుపరిచిన "పన్ను చెల్లింపుదారుల చార్టర్"లో వారికి గల హక్కులు, బాధ్యతలు వివరించారు.

## "జంతువుల కోసం మానవ ప్రపంచం"గా యానిమల్ ఛారిటీ హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ ఇండియా మిషన్

**న్యూఢిల్లీ-నవభూమి:**సంస్థ మద్దతుదారు మరియు గ్రామీ-నామినేట్ చేయబడిన గ్లోబల్ పాప్ సూపర్ స్టార్ సియా నుండి ప్రత్యేకమైన సంగీతాన్ని కలిగి ఉన్న కొత్త గ్లోబల్ ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్ ప్రచారాన్ని ప్రారంభించిం దిభారతదేశం (ఫిబ్రవరి. 13, 2025)ః యానిమల్ ఛారిటీ హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ ఇండియా ఈరోజు భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా జంతువుల కోసం శాశ్వతమైన మార్పును సృష్టించే లక్ష్యంలో స్పష్టతని నెలకొల్పడానికి హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్‌గా దాని పునఃప్రారంభం కోసం గ్లోబల్ ఇంటిగ్రేటెడ్ ప్రచారాన్ని ప్రకటించింది. హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్‌గా పునఃప్రారంభించడంతో ఈ మార్పు ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా అమలులోకి వస్తుంది మరియు అన్ని జంతువుల పట్ల దాని నిబద్ధతను హైలైట్ చేస్తూ సంస్థ యొక్క ప్రపంచ ప్రభావాన్ని నొక్కి చెబుతుంది.ప్రపంచవ్యాప్తంగా 30 సంవత్సరాలకు పైగా మరియు భారతదేశంలో ఒక దశాబ్దానికి పైగా, హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్-గతంలో హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ అని పిలువబడేది-జంతు హింస మరియు బాధలకు మూల కారణాలను పరిష్కరించడానికి పని చేసింది. ఈ రోజు, సంస్థ యొక్క పరిధిని మరియు జంతు హింసను అంతం చేయడానికి సాహసోపేతమైన పనిని తెలియజేయడానికి, ఇది దాని అంతర్జాతీయ సంస్థలను ఒక కొత్త పేరు మరియు లోగోతో ఏకం చేస్తోంది, ఇది దాని ప్రపంచ, అన్ని జంతువుల దృష్టిని తెలియజేస్తుంది.మా స్థాపించినప్పటి నుండి, మేము ప్రపంచ వ్యాప్తంగా ఉన్న జంతువులపై మా ప్రభావాన్ని పెంచడం కొనసాగించాము," అని హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్ ప్రెసిడెంట్ మరియు సిఇఓ కిట్టి బ్లాక్ చెప్పారు. "మా చారిత్రక ప్రయాణంలో ఈ ముఖ్యమైన తదుపరి దశ మా ప్రపంచ లక్ష్యం మరియు సాహసోపేతమైన పనిని స్పష్టంగా అర్థం చేసుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా బృందాలు మరింత సన్నిహితంగా కలిసి పని చేస్తున్నందున, ఇప్పుడు మన భాగస్వామ్య దృష్టిని ప్రతిబింబిస్తుంది."హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్ ప్రపంచంలోని 50 కంటే ఎక్కువ దేశాలలో బొచ్చు వ్యాపారం, కుక్క మరియు పిల్లి మాంసం వ్యాపారాలు, ఫ్యాక్టరీ వ్యవసాయం, వాణిజ్య తిమింగలం, ట్రోఫీ వేట మరియు అక్రమ వన్యప్రాణుల వ్యాపారం, జంతు పరీక్ష మరియు కుక్కపిల్లల పెంపకం వంటి జంతువుల క్రూరత్వాన్ని పరిష్కరించడానికి ప్రాజెక్ట్‌లను కలిగి ఉంది. భారతదేశంలో, హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్ ఫ్యాక్టరీ పెంపకం మరియు జంతు పరీక్షలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తుంది, వన్యప్రాణులు మరియు వీధి జంతువులను రక్షించడానికి పనిచేస్తుంది మరియు క్రూరమైన పరిస్థితులలో మరియు వరదలు మరియు కొండచరియలు విరిగిపడటం వంటి విపత్తుల తరువాత జంతువులకు సహాయం చేస్తుంది.హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్‌పర్ణ సేన్‌గుప్తా ఇలా అన్నారు: "ఇది మా సంస్థ జీవితంలో చాలా ఉత్తేజకరమైన కొత్త అధ్యాయం. మా కొత్త పేరు మరియు లోగో ప్రపంచవ్యాప్తంగా మరియు స్థానికంగా జంతువుల పట్ల మా నిబద్ధతను స్పష్టంగా తెలియజేస్తుంది, ఇక్కడ భారతదేశంలో మా ప్రతిష్టాత్మకమైన పని ముందుకు సాగుతుంది. మా చనోమోర్50 క్యాంపెయిన్‌తో జంతు హింసకు ఎనాల్టీలు పెంచాలని వాదిస్తూ, పెంపకంలో ఉన్న జంతువుల క్రూరమైన నిర్బంధాన్ని అంతం చేయాలని మొక్కల ఆధారిత ప్రొటీన్‌లను ప్రోత్సహించాలని ప్రచారం చేస్తున్నా, ఆధునిక జంతువులేతర పద్ధతులతో కాలం చెల్లిన జంతు పరీక్షల భర్తీకి ప్రోత్సహించడం మరియు కృషి చేయడం లేదా ప్రపంచంలోని అత్యంత క్రూరమైన పరిస్థితుల్లో జంతువులను రక్షించడం. ప్రపంచాన్ని అన్ని జీవులకు దయగల ప్రదేశంగా మార్చడానికి ప్రయత్నిస్తూ ఉండండి."అధికారిక పునఃప్రారంభం కోసం, హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్ శక్తివంతమైన స్టాప్ మోషన్ యానిమేషన్ వీడియోను ఆవిష్కరించింది, ఇది జంతు హింస లేకుండా భవిష్యత్తును ఊహించింది. ఈ వీడియో యు ఎస్, యు.కె మరియు ఆస్ట్రేలియాలో టీవీలో ప్రసారం చేయబడుతుంది.

## భారతదేశపు శాండ్‌విచ్ జనరేషన్‌లో 60% భవిష్యత్ ఆర్థిక భద్రత గురించి దిగులు పడుతున్నారు: ఎడెల్వీస్ లైఫ్ అధ్యయనం




**న్యూఢిల్లీ-నవభూమి:** తమ తల్లిదండ్రులకు మరియు పిల్లలకు ఉత్తమమైన దాన్ని అందించాలనేదానిపై దృష్టి కేంద్రీకరిస్తూ, శాండ్‌విచ్ జనరేషన్ వారి సొంత భవిష్యత్తు గురించి సిద్ధంగా లేము అని భావిస్తూ ఉంటారు. ఎడెల్వీస్ లైఫ్ ఇన్సూరెన్స్ నిర్వహించిన ఒక అధ్యయనము 60% మంది రెస్పాండెంట్స్ ఈ విషయానికి అంగీకరిస్తారు అని చూపుతుంది, "నేను ఎంత ఆదాచేశాను లేదా పెట్టుబడి పెట్టాను అనేదానికి సంబంధం లేకుండా, అది భవిష్యత్ కొరకు ఎప్పుడు సరిపోదు అని నాకు అనిపిస్తుంది".35-54 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తులను శాండ్‌విచ్ జనరేషన్ అంటారు, వీరు రెండు తరాల కొరకు ఆర్థికంగా సహాయపడతారు తమ వృద్ధులు అవుతున్న తల్లిదండ్రులు మరియు పెరుగుతున్న పిల్లలు. లైఫ్ ఇన్సూరర్, సహకారముతో, 12 నగరాల వ్యాప్తంగా ఈ తరములో 4,005 మంది రెస్పాండెంట్స్ ను వారి ధోరణులు, నమ్మకాలు మరియు ఆర్థికంగా సిద్ధంగా ఉన్న స్థాయిలను అర్థంచేసుకొనుటకు సర్వే చేశారు.సుమీత్ రాయ్, ఎండి - సిఈఓ, ఎడెల్వీస్ లైఫ్ ఇన్సూ రెన్స్ ఇలా అన్నారు, "గత కొన్ని సంవత్స రాలుగా మా వినియోగదారు ఇంటరాక్షన్స్ ద్వారా, మేము శాండ్?విచ్ జనరేషన్ తమ తల్లిదండ్రులు మరియు పిల్లల సంరక్షణ చక్రములో ఎలా జీవిస్తున్నారో చూశాము. 'కోరికల' ఖర్చుతో 'అవసరాలు' తీరని, కోరు కున్న జీవితాన్ని అంది స్తూ, ఆరోగ్యసంరక్షణ మరియు విద్య వంటి అవసరాలను అందిం చాలని కోరుకుంటు న్నారు. ఇది ప్రాథమికంగా వారి ఆర్థికంగా నిర్ణ యాలు తీసుకోవడాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ ప్రక్రియలో, వారు తరచూ తమ సొమ్ము కలలను వెనక్కు వదిలేస్తుంటారు, దానితో భవిష్యత్తు కొరకు వారు సిద్ధంగా లేరనే భావనకు లోనౌతారు." కుటుంబము పట్ల వారి బాధ్యత మరియు ప్రేమలు వారు తీసుకునే ఆర్థిక నిర్ణయాలను నడిపిస్తూ ఉండగా, ఈ తరములో ఆర్థిక మిస్అలైన్మెంట్ లేదా మనీ డిస్మార్ఫియాలను (డబ్బు డిస్మార్ఫియా, సులభంగా వివరించాలంటే, ఒకరి ఆర్థిక పరిస్థితి గురింధి బాధపడటం) మా అధ్య యనము సూచిస్తుంది. సుమారు 50% మంది డబ్బు అయిపోవడము, ఎప్పుడు వెనక ఉన్న అనుభూతి మరియు వాళు ్ళ సరిగ్గా చేయలేక పోతున్నారు అనేదాని గురించి దిగులుపడట ముతో సహా భిన్నమైన వాక్యాలతో అంగీకరిస్తారు."ఈ తరానికి వారి ముఖ్యమైన కోరికల గురించి తెలుసు మరియు తమకు నచ్చిన ఉత్పత్తి వర్గాలలో పెట్టుబడుల ద్వారా ప్లాన్డ్ గా ఉండడాన్ని విశ్వసిస్తారు. కాని మా అధ్యయ నము వలన కొన్ని విడ్డూరమైన విషయాలు తెలిశాయి. అవి రాబోయే 1 - 2 సంవత్స రాలలో క్రియాశీలక పెట్టుబడులకు కట్టుబడి ఉండటానికి తక్కువ ఆసక్తి చూపుతారు. వాళ్ళు ముందుగా-నిర్దేశించబడిన లక్ష్యాల కొరకు ఉంచబడిన వారి పెట్టుబడులను కూడా ముందుగానే యాక్సెస్ చేశారు. కాలి కింద భూమి కదులుతున్నట్లు వాళ్ళు భావించడములో ఏ ఆశ్చర్యము లేదు," రాయ్ చెప్పుకొచ్చా రువారు ప్రాధాన్యత ఇచ్చే 5 ఉత్తమ ఉత్పత్తి వర్గాలలో - జీవిత బీమా, ఆరోగ్య బీమా, మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీస్ మరియు బ్యాంక్ ఎఫ్‌డీలు - 60% కంటే తక్కువ మంది కి వీటిల్లో క్రియాశీలక పెట్టుబడులు ఉన్నాయి మరియు మరికొంత మంది రాబోయే 1-2 సంవత్సారాలలో కొనసాగించాలని ఆశిస్తు న్నారు. తదుపరి విచారణలో, ఈ ఉత్పత్తి వర్గాలు అన్నీ ముందుగానే పరిసమాప్తం చేయబడ్డాయని అధ్యయనములో వెల్లడి అయింది.

## హైదరాబాద్ వేదిక ఉనికిని బలోపేతం చేయబోతున్న మునుపటి ఫిట్జీ డైరెక్టర్ శ్రీ ఆనంద రామన్, ఫిజిక్స్‌వాలా




**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌లోని P W విద్యాపీఠ్‌లో తన విద్యా వనరులను బలోపేతం చేసుకునే లక్ష్యంతో విద్యా వేదిక ఫిజిక్స్‌వాలా శ్రీ ఆనంద రామన్ గారితో పాటు 25 మంది సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులను నియమించుకుంది. శ్రీ ఆనంద రామన్ విద్యార్థులకు రసాయన శాస్త్రాన్ని బోధించడంలో 20 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగి ఉన్నారు. హైదరాబాదులో జరిగిన ఒక వేడుక కార్యక్రమంలో ప్రకటించబడిన ఈ విస్తరణ, P W ఎదుగుదల మరియు విద్యావిషయక వ్యూహానికి అనువుగా ఉంటుంది. ప్రస్తుతం, ఇప్పటికే నగరంలో మాదాపూర్, హబ్సిగూడ కూకట్‌పల్లిలో విద్యాపీఠ్ కేంద్రాలు నెలకొల్పబడి ఉన్నాయి.ఈ కార్యక్రమ సందర్భాన్ని పురస్కరించుకుని, ఫిజిక్స్‌వాలా ) వారిచే ఒక ఫ్యాకల్టీ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది, ఇది ఫ్యాకల్టీ సభ్యులను సంఘటితం చేసి తీసుకువచ్చి వారి విద్యావిషయక వ్యూహాలను సమన్వయం చేసుకొని అనువుగా చేయడానికి ఒకచోటకు చేర్చింది. హైదరాబాద్‌లోని వివిధ P W విద్యాపీఠ్ కేంద్రాలలో నమోదు కాబడిన విద్యార్థులకు విద్యను అందించడంలో ఫిజిక్స్‌వాలా యొక్క ధ్యేయాన్ని ఈ కార్యక్రమం ఎత్తి చూపింది.ఈ సందర్భంగా ఫిజిక్స్‌వాలా నుండి ఒక ప్రతినిధి ఇలా అన్నారు, యందు మేము, ప్రతి చిన్నారి కూడా విద్యను అందుకోవడానికి మద్దతు ఇవ్వబడే విద్యావిషయాలను బలోపేతం చేసే ధ్యేయాన్ని కలిగి ఉన్నాము. శ్రీ ఆనంద్ సర్ మరియు ఇతర ఫ్యాకల్టీ సభ్యుల అనుభవం హితబోధన విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో మార్గదర్శనం మద్దతు పొందడానికి సహాయపడుతుంది.'P W విద్యాపీఠ్ అనేవి టెక్-సక్రియత గల ఆఫ్‌లైన్ కేంద్రాలు, ఇక్కడ విద్యార్థులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల నేతృత్వంలో ముఖా-ముఖీ తరగతులకు హాజరవుతారు. ప్రస్తుతం, ఈ విద్యా ప్లాట్‌ఫామ్ ఇండియా అంతటా 150 కి పైగా టెక్-సక్రియతా ఆఫ్‌లైన్ కేంద్రాలను కలిగి ఉంది, ఇవి ఆశాదాయక IIT-JEE మరియు NEET విద్యార్థులకు సేవలు అందిస్తున్నాయి.

## సంగీతం- ప్రదర్శన కళలను అందరికీ చేరువ చేసేలా




**న్యూఢిల్లీ-నవభూమి:**ది స్కాలర్‌షిప్‌లతో పాటు, భారతదేశం అంతటా మా లబ్ధిదారుల కోసం హిప్-హాప్ థియేటర్, ఇండియన్ క్లాసికల్ గాయక బృందాలు, మొబైల్ మ్యూజిక్ స్టూడియోలు, క్యూరేట్ లైవ్ మ్యూజిక్ కచేరీ అనుభవాలతో సంగీతం ద్వారా జీవితాలను శక్తివంతం చేసే ప్రభావవంతమైన కార్యక్రమాలను కూడా బుక్ ఏ ఛేంజ్ ప్రారంభిస్తుంది ది తన ప్రభావాన్ని శక్తివంతమైన ప్రదర్శనగా, బుక్ ఏ ఛేంజ్ ఇటీవల 20 మంది విద్యార్థులు, ఐదుగురు సంగీత శిక్షకులతో కూడిన 25 మంది లబ్ధిదారులను ముంబైలోని కోల్డ్‌ప్లే యొక్క మ్యూజిక్ ఆఫ్ ది స్ఫియర్స్ వరల్డ్ టూర్‌కు పరివర్తనాత్మక ప్రయాణంలో తీసుకెళ్లింది, ఇది చాలా మందికి జీవితాన్ని మార్చే మొదటి అడుగు ఫిబ్రవరి 13, 2024: బుక్ మై షో ఫౌండేషన్ సగర్వంగా బుక్ ఏ ఛేంజ్ ప్రారంభాన్ని ప్రకటించింది. ఇది సంగీతం, ప్రదర్శన కళల పరివర్తన శక్తి ద్వారా నిరుపేద ప్రతిభావంతుల జీవితాలను సుసంపన్నం చేయడా నికి అంకితం చేయబడింది.భారతదేశ ప్రముఖ వినోద గమ్యస్థానమైన బుక్ మై షో ద్వారా 2014లో బుక్ ఎ స్మైల్‌గా ప్రారంభించబడి, ప్రభావపూరితంగా నడిచిన ఈ కార్యక్రమం ఇప్పుడు పేదరికం నేపథ్యాల నుండి వచ్చిన వ్యక్తులు, సమూహా లకు సంగీతం, ప్రదర్శన కళలకు ప్రాప్యతను అందుబాటు లోకి తేవాలనే కొత్త దృష్టితో బుక్ ఏ ఛేంజ్‌గా మార్పు చెందింది. బుక్ ఏ ఛేంజ్ యొక్క ప్రధాన ఆశయం సంగీతం, ప్రదర్శన కళలలో భవిష్యత్ మార్గదర్శకు లను ప్రేరేపించడం, వృద్ధి లోకి వచ్చేలా చేయడం పట్ల శక్తివంతమైన కట్టుబాటు. సంగీతం, ప్రదర్శన నైపుణ్యా లకు మించి, బుక్ ఏ ఛేంజ్ సమగ్ర ఉన్నతిని ప్రోత్సహిస్తుంది. లబ్ధిదారులలో భావోద్వేగ, సామాజిక, మేధో వృద్ధిని పెంపొందిస్తుంది. ఈ విధానం బాధ్యత, ఆత్మగౌరవం, సానుభూతి, ఉద్దేశ్యం, తిరిగి కోలుకునే శక్తి వంటి లక్షణాలను పెంపొందించడం, ప్రపంచంపై తమదైన ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్న పరిపూర్ణ వ్యక్తులను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.బుక్ ఏ ఛేంజ్ తన కొత్త సంగీత స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టేందుకు ఎంతో ఉత్సాహంగా ఉంది. భారతదేశం అంతటా పేదరికం నేపథ్యాల నుండి ప్రతిభావంతులైన వ్యక్తులకు సాధికారత కల్పించే లక్ష్యంతో 500 సంగీత స్కాలర్‌షిప్‌లను అందించేందుకు కట్టుబడి ఉంది. బుక్ ఏ ఛేంజ్ మ్యూజిక్ స్కాలర్‌షిప్‌లు గుర్తింపు పొందిన సంస్థలలో సంగీతం, సంబంధిత విద్యను అభ్యసించే విద్యార్థులకు, వీధి కళాకారులకు మద్దతు ఇస్తాయి. ఇందులో ఇన్స్ట్రుమెంటల్, వోకల్స్, ఆడియో ప్రొడక్షన్, బిజినెస్ ఆఫ్ మ్యూజిక్, గేయ రచన వంటి విభాగాలు వీటిలో ఉన్నాయి కానీ వీటికే పరిమితం కాదు.

## ఎక్కువమొత్తంలో చిల్లర కావాలా..

### ఇలా చేస్తే ఉచితంగా కావాల్సినంత దొరుకుతుంది..



**న్యూఢిల్లీ-నవభూమి:**నోట్లు ఇచ్చి నాణేలు తీసుకోవడానికి సాధారణంగా కొంత కమిషన్ తీసుకుంటారు. ముఖ్యంగా వ్యాపార వర్గాలకు చిల్లర చాలా అవసరం. ఒక్క రూపాయి అదనంగా చెల్లిం చకుండా ఉచితంగా నాణేలు ఎలా పొందవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.డబ్బు విలువ నాణేనికి, నోటుకి ఒకేలా ఉంటుంది. పది రూపాయిల నోటుకు ఎంత విలువ ఉంటుందో.. పది రూపాయిల కాయిన్‌కు అదే విలువ ఉంటుంది. కానీ ఎక్కువమంది నోట్లు తమ వద్ద పెట్టుకోవడానికి ఇష్టపడతారు. కానీ చిల్లర దుకాణాలు, హోటల్స్, టీస్టాల్స్ వాళ్లకు చిల్లర ఎక్కువ అవసరం అవుతుంది. ఏవైనా పండుగలు, పుష్కరాలు లేదంటే ఇంట్లో ఏవైనా శుభకార్యాలు, పూజలు, వ్రతాలు చేసేటప్పుడు చిల్లర ఎక్కువమొత్తంలో అవసరం అవుతుంది. చిల్లర అవసరమైనప్పుడు వందకు పది రూపాయిల కమిషన్ ఇచ్చి ఎక్కువమంది తీసుకుంటారు. అలాగే టీస్టాల్స్, హోటల్స్, చిల్లర దుకాణాల వారు సైతం చిల్లరను కమిషన్‌కు కొనుక్కుంటారు. రోజూవారి చిల్లర అవసరమైన వాళ్లకు తక్కువ కమిషన్‌కే అందిస్తారు. కొన్ని సందర్భాల్లో ఎక్కువమొత్తంలో చిల్లర అవసరమైనప్పుడు మార్కెట్‌లో లభించదు. ముఖ్యంగా పూజలు, పండుగల సమయంలో, పుష్కరాల సమయంలో చిల్లరకు భారీ డిమాండ్ ఉంటుంది. అలాంటి సమయంలో రూపాయి కమిషన్ చెల్లించకుండా నోట్లు ఇచ్చి చిల్లర ఎలా పొందాలో తెలుసుకుందాం.

రిజర్వుబ్యాంకులో..నాణేలకు చిల్లర కావాలంటే బ్యాంకులో కూడా ఎక్కువ ఇవ్వరు. నోట్లు కావాలంటే పది రూపాయిలు, 20 రూపాయిలు లేదా 50, 100 రూపాయిల నోట్లు బ్యాంకులో ఇస్తారు. పూర్తిగా నాణేలు కావాలంటే రిజర్వుబ్యాంకులో తీసుకోవచ్చు. రిజర్వుబ్యాంకు ప్రాంతీయ కార్యాలయాల్లో ఉచితంగా అవసరమైనన్ని నాణేలను ఎలాంటి అదనపు రుసుము తీసుకోకుండా ఇస్తారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు దగ్గరలో హైదరాబాద్‌లో ఈ సదుపాయం అందుబాటులో ఉంది. రూపాయి మొదలు ఇరవై రూపాయిల నాణేం వరకు ఇక్కడ లభిస్తాయి. వెయ్యి రూపాయిల మొదలు ఎన్ని లక్షల వరకైనా చిల్లరను ఇస్తారు. దీనికోసం కొన్ని నిబంధనలు పాటించాలి. వాస్తవానికి రిజర్వుబ్యాంకు ప్రాంతీయ కార్యాలయాల్లో పూర్తి భద్రత ఉంటుంది. ఈక్రమంలో ఈ కార్యాలయంలోకి వెళ్లాలంటే పూర్తి తనిఖీ తర్వాత మాత్రమే లోపలకి అనుమతిస్తారు. చిల్లర కోసం ఎవరైనాసరే రిజర్వుబ్యాంకు ప్రాంతీయ కార్యాలయానికి వెళ్లొచ్చు. ఇక్కడ ఉచితంగా ఎలాంటి అదనపు రుసుము లేకుండా నాణేలు పొందవచ్చు.

### స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు..

## బంగారం, వెండి ధరలు ఇవే..



**న్యూఢిల్లీ-నవభూమి:**బంగారం వెండి కొనాలనుకుంటున్నారా? బంగారం ధరలు రోజు రోజుకు పెరుగుతూ ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుకుంటున్నాయి. ఇటీవల 87 వేల పైకి చేరిన బంగారం ధర కొద్దిగా కిందకు దిగి వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఫిబ్రవరి 13న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 86, 660కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 79, 390కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 86, 810కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 79, 540కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 86, 660కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 79, 390కి చేరింది. వెండి ధరలు కిలోకి వంద రూపాయల మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)


హైదరాబాద్‌లో రూ. 86, 660, రూ. 79, 390
విజయవాడలో రూ. 86, 660, రూ. 79, 390
ఢిల్లీలో రూ. 86, 810, రూ. 79, 540
ముంబైలో రూ. 86, 660, రూ. 79, 390
వడోదరలో రూ. 86, 710, రూ. 79, 490
కోల్‌కతాలో రూ. 86, 660, రూ. 79, 390
చెన్నైలో రూ. 86, 660, రూ. 79, 390
బెంగళూరులో రూ. 86, 660, రూ. 79, 390
కేరళలో రూ. 86, 660, రూ. 79, 440
పుణెలో రూ. 86, 660, రూ. 79, 390

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)

హైదరాబాద్‌లో రూ. 106, 900
విజయవాడలో రూ. 106, 900
ఢిల్లీలో రూ. 99, 400
చెన్నైలో రూ. 106, 900
కోల్‌కతాలో రూ. 99, 400
కేరళలో రూ. 106, 900

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7 హైదరాబాద్
శుక్రవారం
14 । ఫిబ్రవరి । 2025

# ఆయన మంత్రిగా కొనసాగడం అవసరమా..



**చెన్నై- నవభూమి:** సెంథిల్ బాలాజీమంత్రిగా కొనసాగాలా అనే విషయమై అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. చట్టవ్యతిరేకంగా నగదు బట్వాడా కేసులో ఈడీ అరెస్ట్ చేసిన సెంథిల్ బాలాజి, 417 రోజుల అనంతరం బెయిలుపై విడుదలయ్యారు. విడుదలై మరుసటిరోజే ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మంత్రిగా సెంథిల్ బాలాజి బాధ్యతలు చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ చెన్నైకి చెందిన విద్యాకుమార్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.మంత్రి పదవిలో లేననే కారణంతో బెయిలు పొందిన ఆయన, మరుసటిరోజే మంత్రిగా బాధ్యతలు చేపట్టారని, దిగువ కోర్టులో ఈ కేసు విచారణ జరుగుతున్న నేపథ్యంలో, విచారణకు అడ్డంకులు సృష్టించే అవకాశముందని, అందువల్ల ఆయన బెయిలు రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్ గతంలో విచారించిన న్యాయమూర్తులు, సెంథిల్ బాలాజీకి వ్యతిరేకంగా ప్రశ్నలు వేశారు. ఈ క్రమంలో, ఈ పిటిషన్ బుధవారం మళ్లీ విచారణకు రాగా... సెంథిల్ బాలాజీకి బెయిలు రాక ముందు ఈ కేసులో విచారణ జరిపిన ఫోరెన్సిక్ నిపుణుడు ఇప్పుడు గైర్హాజరయ్యారని, ప్రస్తుతం ఆయన మంత్రిగా ఉండడంతో నిపుణుడు భయంతో విచారణకు హాజరుకాలేదని, అందువల్ల సెంథిల్ బాలాజీ బెయిలు రద్దు చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం న్యాయవాది వాదించారు.

## ఫాస్టాగ్ కొత్త రూల్స్.. ఇలా పెనాల్టీలు తప్పించుకోవచ్చు..





**న్యూఢిల్లీ-నవభూమి:** మరికొద్ది రోజుల్లో కొత్త ఫాస్టాగ్ నియమావళిని ది నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అమల్లోకి తీసుకు రానుంది. ఈ ఫాస్ట్‌ట్యాగ్‌లో బ్యాలెన్స్ ధ్రువీకరణకు సంబంధించిన రెండు కీలకమైన మార్పులతో ఎన్‌పీసీఐ టోల్ నిర్వహణ కోసం మార్గదర్శకాలను తీసుకు వచ్చింది. ఇవీ పెనాల్టీలను నివారించడంతోపాటు సజావుగా వాహనాలు ముందుకు వెళ్లేందుకు ఉపయోగిపడతాయి. కొత్త ఫాస్టాగ్ నియమావళి.. 2025, ఫిబ్రవరి 17 నుంచి అమల్లోకి రానుంది. ఈ నేపథ్యలో ఈ ఫాస్టాగ్ రూల్స్‌లో కీలక మార్పులు చేసింది.

**ఫాస్టాగ్ రూల్స్‌లో కీలక మార్పులు..**

ఫాస్టాగ్ లావాదేవీలు జరపకుండా వెళ్లే వాహనాలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టనున్నారు. అలాగే టోల్ బూత్ చెల్లించే దాదాపు గంట సమయం ముందు ఖాతాలో బ్యాలెన్స్ తక్కువ కాకుండా చూసుకోవాల్సి ఉంటుంది. ఖాతాలో బ్యాలెన్స్ తక్కువ ఉన్నా.. బ్లాక్ లిస్ట్‌లో పెట్టే అవకాశముంది. ఇక రవాణా కార్యాలయంలో వాహన రిజిస్ట్రేషన్‌కు అనుగుణంగా కేవైసీ లేకున్నా బ్లాక్ లిస్ట్‌లో పెట్టనున్నారు. టోల్ ప్లాజాలో వద్ద లావాదేవిలు జరిగి.. పది నిమిషాల అనంతరం ఫాస్టాగ్ ఇన్‌యాక్టివ్ అయినా..ఇబ్బంది ఎదుర్కోవాలసి వస్తుంది. ఫాస్టాగ్ రూల్స్ సక్రమంగా లేకుంటే.. సిస్టమ్ ఎర్రర్ కోడ్ 176 చూపిస్తోంది. దీంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనానికి రెట్టింపు టోల్ రుసుము వసూలు చేస్తారు.కొత్త ఫాస్టాగ్ వల్ల దేశంలోన టోల్ బూత్‌ల వద్ద రద్దీని నివారిస్తోంది. డిజిటల్ టోల్ కలెక్షన్స్ సిస్టమ్ ద్వారా నగదు లావాదేవీలను సులభతరం చేస్తుంది. ఈ ఫాస్టాగ్ నిర్వహణకు వాహన యజమానులు ఎప్పటికప్పుడు అప్ డేట్‌గా ఉండాల్సి ఉంటుంది. దేశమంతట సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించడానికి.. అలాగే తగినంత బ్యాలెన్స్ ఉండడంతోపాటు.. కేవైసీ వివరాలను అప్ డేట్ చేయడం ద్వారా పెనాల్టీ రుసుములు నివారించ వచ్చు.ఫాస్టాగ్‌పై ఆధారపడే వాహనదారులు.. వారు ప్రయాణించిన ప్రతి సారీ టోల్ ద్వారా వెళ్లడానికి వారి ఫాస్టాగ్ ఖాతాను రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంది. జాతీయ రహదారులపై వాహనదారులు ప్రయాణాన్ని సాఫీగా సాగించడానికి ప్రభుత్వం జీవిత కాల హైవేను ప్రారంభించాలని ఆలోచన చేస్తోంది. దీని ద్వారా వాహనదారులు 15 ఏళ్ల పాటు జాతీయ రహదారులపై ప్రయాణించడానికి రూ. 30 వేలుగా నిర్ణయించనుందని సమాచారం. అలాగే స్వల్పకాలం అంటే.. ఏడాదికి రూ. 3 వేలుగా నిర్ణయించాలని తెలుస్తోంది. వీటిని వినియోగించుకోవడం ద్వారా.. సులభతరంగా ప్రయాణం చేయవచ్చు.

## సభలో కొత్త ఆదాయపు పన్ను బిల్లు ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ-నవభూమి:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆదాయపు పన్ను బిల్లును గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు.. పన్ను నిబంధనలను క్రమబద్ధీకరిస్తోంది. అలాగే అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక విధానాలకు అనుగుణంగా కొత్త నిబంధనలు ప్రవేశపెట్టవచ్చు. పన్నుల వ్యవస్థను ఆధునీకరించడంతోపాటు సరళీకృతం చేయడానికి ప్రభుత్వం విస్తృత ప్రయత్నాల్లో భాగంగా ఈ బిల్లును తీసుకువచ్చింది.ఇక ఈ కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం1961 స్థానంలో తీసుకు వస్తున్నారు. ఈ ఆదాయపు పన్ను బిల్లు 2025లో 536 సెక్షన్లు ఉంటాయి. ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం – 1961లోని 298 సెక్షన్ల కంటే ఇవి అధికం. అయితే ప్రస్తుత చట్టంలో 14 షెడ్యూల్స్‌ను కలిగి ఉంది. ఇవి కొత్త బిల్లులో 16కి పెరగనుంది. అలాగే ప్రతిపాదిత చట్టంలో మునుపటి సంవత్సరం పదాన్ని పన్ను సంవత్సరంగా పరిగణిస్తారు. అలాగే అసెస్‌మెంట్ ఇయర్ అనే భావన కూడా తొలగించబడింది.2024 బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ఆదాయపు పన్ను చట్టం మారుస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో 1961 నాటి ఆదాయపు పన్ను చట్టాన్ని సమీక్షిస్తామని చెప్పారు. అయితే జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైనాయి. అవి ఫిబ్రవరి 13వ తేదీతో ముగిశాయి. అంటే నేటితో తొలి విడత బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. ఇక రెండో విడత బడ్జెట సమావేశాలు..మార్చి 10న ప్రారంభమై.. ఏప్రిల్ 4వ తేదీ వరకు కొనసాగనున్న సంగతి తెలిసిందే.

## సేవకుల కొత్త ఇల్లు.. 300 గదుల నిర్మాణానికి ఎన్ని కోట్లో తెలిస్తే..

**న్యూఢిల్లీ-నవభూమి:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) దేశ రాజధాని న్యూఢిల్లీలో కొత్త ఇంటిలోకి ప్రవేశించింది. దాదాపు ఎనిమిది సంవత్సరాల తర్వాత మరలా అసలు కార్యాలయానికి తిరిగి వచ్చింది. గుజరాత్ ఆర్కిటెక్ట్ అనూప్ దేవ్ సారథ్యంలో రూపొందించిన ఈ అద్భుతమైన భవనం పేరు 'కేశవ్‌కుంజ్'. కొత్తగా నిర్మించిన ఈ భవనం విస్తీర్ణం దాదాపు 4 ఎకరాలు. అత్యాధునిక సదుపాయాలు, ఆకర్షణీయంగా నిర్మించిన మూడు 13 అంతస్తుల భవనంలో ఫిబ్రవరి 19 నుంచి పార్టీ కార్యకలాపాలు మొదలుకానున్నాయి. దీనికి సంబంధించిన కొన్ని ఆసక్తికర విశేషాలు ఇప్పుడు తెలుసుకుందాం..

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కొత్త హెడ్ క్వార్టర్స్ పేరు "కేశవ్ కుంజ్". మూడు హై రైజ్ టవర్లకు సాధన, ప్రేరణ, అర్చన అని పేరు పెట్టారు. 13 అంతస్థులున్న ఈ బిల్డింగుల్లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన 300లకు పైగా గదులున్నాయి. దాదాపు 8 ఏళ్ల నిర్మాణం అనంతరం మళ్లీ ఆర్ఎస్ఎస్ ఇందులోకి ప్రవేశించింది. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగత్ ఆధ్వర్యంలో ఈ నెల 19న కార్య సేవకుల సమావేశం అందులో జరగబోతోంది. ఆఫీస్ కార్యకలాపాలకు సాధన బిల్డింగ్,10 వ అంతస్తులో 8,500 పుస్తకాలతో లైబ్రరీ. ప్రేరణ టవర్ లో మొదటి అంతస్తులో హనుమాన్ టెంపుల్ ఉండగా అర్చన టవర్ కార్యసేవకులకు ఉద్దేశించింది.

# భర్త టార్చర్ భరించలేక.. పారిపోయి లోన్ రికవరీ ఏజెంట్‌ను పెళ్లాడిన భార్య



**బిహార్-నవభూమి:** భర్త తాగుబోతు అయితే ఆ ఇల్లాలు పడే నరకం మామూలుగా ఉండదు. కొందరు తాగి వచ్చి భార్యలను తిట్టేవారు, కొట్టేవారు కూడా చాలా మంది ఉంటారు. కొన్ని కొన్ని సార్లు తాగుబోతు భర్తలు పెట్టే నరకాన్ని భరించలేక మహిళలు ఆత్మహత్యలు చేసుకోవడమో.. లేదా తమ భర్తలను హత్య చేయడమో చేస్తూ ఉంటారు. చాలా వరకు కేసుల్లో ఇలాంటివి జరుగుతూ ఉంటాయి. కొందరు మాత్రం తమ తాగుబోతు భర్తలను మార్చుకుని తమ దారిలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటాయి. మరికొందరు ఆ భర్త నాకొద్దు అంటూ వదిలేస్తూ ఉంటారు. తాజాగా ఓ భార్య కూడా అలాంటి పనే చేసింది. తాగుబోతు భర్త వేధింపులు భరించలేక లోన్ రికవరీ ఏజెంట్ తో వెళ్లిపోయి పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించింది. తాగుబోతు భర్త పెట్టే బాధలతో విసిగిపోయి తమ ఇంటికి లోన్ రికవరీ ఏజెంట్ ను ఇంద్రకుమారి వివాహం చేసుకుంది. లోన్ రికవరీ కోసం గ్రామానికి వచ్చిన ఏజెంట్‌తో పరిచయం పెంచుకుని చివరికి అతడితో కలిసి పారిపోయి పెళ్లిచేసుకుంది. ఇంద్రకుమారి 2022లో బిహార్‌లోని జముయ్ జిల్లాలోని కర్మటాండ్ గ్రామానికి చెందిన నకుల్ శర్మను వివాహం చేసుకుంది. మద్యానికి బానిసైన నకుల్ ఇంద్రకుమారిని విపరీతంగా టార్చర్ పెట్టినట్లు తెలిసింది. శారీరక, మానసిక వేధింపులను భరించలేక ఆమె తప్పించుకోవడానికి ప్రయత్నించింది. నెల రోజులకే ఈ సమయంలోనే జాజల్ గ్రామానికి చెందిన బ్యాంకు ఉద్యోగి పవన్ కుమార్ యాదవ్ తో పరిచయం ఏర్పడింది. ఆ వ్యక్తి బ్యాంకు ఇచ్చిన లోన్లను రికవరీ చేసే ఏజెంట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలోనే కర్మటాండ్ గ్రామానికి కూడా వెళ్లి అక్కడున్న వారి నుంచి డబ్బులు వసూలు చేసేవాడు. ఈ నేపథ్యంలోనే ఇంద్రకుమారి, పవన్ కుమార్ యాదవ్‌కు పరిచయం ఏర్పడింది. ఇద్దరు ఫోన్ నంబర్లు మార్చుకుని మాట్లాడుకునేవారు. తన భర్త పెట్టే వేధింపులు భరించలేక పవన్ కుమార్ యాదవ్‌కు దగ్గరైంది. పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఈ నేపథ్యంలోనే పవన తో కలిసి పారిపోయింది. ఫిబ్రవరి 4న వారు విమానంలో పశ్చిమ బెంగాల్‌లోని అసన్సోల్‌కు చేరుకున్నారు. అక్కడే కొన్ని రోజుల పాటు ఉన్నారు. అనంతరం ఫిబ్రవరి 11న ఓ ఆలయంలో వివాహం చేసుకున్నారు. సాంప్రదాయ హిందూ ఆచారాలతో జరిగిన వారి వివాహానికి చాలా మంది హాజరయ్యారు. వారి పెళ్లి వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పవన్ కుమార్ కుటుంబం వివాహాన్ని అంగీకరించినప్పటికీ.. ఇంద్ర కుమారి కుటుంబం ఆ పెళ్లిని వ్యతిరేకిస్తోంది. ఆమె కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పవన్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఇంద్రకుమారి తన ఇష్టానుసారం పవన్‌ను పెళ్లి చేసుకున్నానని చెప్పింది. పవన్ పై ఎఫ్ఐఆర్ నమోదు కావడం, ఇంద్ర కుమారి కుటుంబం నుంచి బెదిరింపులు రావడంతో నూతన వధూవరులు అధికారుల నుంచి రక్షణ కోరుతున్నారు. బంధువులు తమపై దాడి చేస్తారని.. సామాజికంగా వ్యతిరేకత వస్తోందని వారు భయపడుతున్నారు.


# భార్య వేధింపులు.. ప్రముఖ సింగర్ ఆత్మహత్య!



**బెంగళూరు-నవభూమి:** ఇటీవల భార్యల వేధింపులతో భర్తలు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. తాజాగా ఒడిశాకు చెందిన ప్రముఖ సింగర్, ర్యాపర్ అభినవ్ సింగ్ బెంగళూరులో విషం తాగి ఆత్మహత్య చేసుకున్నారు. వైవాహిక జీవితంలో తలెత్తిన వివాదాలు, భార్య, ఆమె క్నుటంబీకులు చేసిన మెంటల్ టార్చర్ వల్లే తన కుమారుడు చనిపోయాడంటూ తండ్రి బిజయ్ మారతహళ్లి పోలీస్ స్టేషన్ ౹ో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. జగ్గర్నాట్ గా ప్రసిద్ధి చెందిన ఒడియా ర్యాపర్ అభినవ్ సింగ్ బెంగళూరులోని కడుబీసనహళ్లిలో అపార్ట్ మెంట్ లో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని.. అభినవ్ సింగ్ ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు కేసు నమోదు చేశారు. భార్యతో తలెత్తిన వివాదాల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని బాధితుడి కుటుంబ సభ్యులు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. అభినవ్ భార్య వేధింపుల వల్లే చనిపోయాడా? వేరే ఇతర కారణాలు ఉన్నాయా.. అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం అభినవ్ భౌతిక కాయాన్ని అతని కుటుంబానికి అప్పగించారు. అభినవ్ సింగ్ బెంగళూరులోని ఒక ప్రైవేట్ సంస్థలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. అభినవ్ సింగ్ ఆత్మహత్య విషయంలో భార్య, మరో 10 పేర్లను ఫిర్యాదులు బాధితుడి తండ్రి చేర్చారు. అభినవ్ సింగ్ ఒడియా ర్యాప్ సాంగ్స్ తో ఫేమస్ అయ్యాడు. ఆయన పాట కథక్ ఆంథమ్ సాంగ్ సూపర్ హిట్ గా నిలవడంతో మరింత పాపులర్ అయ్యాడు. అతను చాలా మంది ప్రసిద్ధ కళాకారులతో కలిసి పని చేశాడు.

### వామ్మో.. పెళ్లిలో ప్రత్యక్షమైన చిరుత పులి..

# వధూవరులు కారులో లాక్..



**లక్నో-నవభూమి:** ఓ వైపు అంగ రంగవై భవంగా పెళ్లి జరుగుతోంది. వధూ వరులు, బంధువులు,స్నేహితులు, పిల్లలతో అక్కడి వాతావరణం సందడిగా ఉంది. అయితే ఆ ఫంక్షన్‌లోకి ఓ చిరుత పులి గేట్లు నెట్టుకుని చొరబడింది. పులిని చూసిన బంధువులు ఒక్కసారిగా షాక్ తిన్నారు. ఈ ఘటన ఉత్తర్ ప్రదేశ్ లోని లక్నోలో జరిగింది. ఉత్తర్ ప్రదేశ్ లక్నోలో షాకింగ్ ఘటన జరిగింది. లక్నోకు చెందిన అక్షయ్ శ్రీవాస్తవ, జ్యోతి కుమారిల వివాహం లక్నోలోని ఎంఎం లాన్‌లో రాత్రి జరిగేందుకు ఏర్పాట్లు అన్నీ పూర్తయ్యాయి. బంధువులు, స్నేహితులు, వధూవరుల కుటుంబసభ్యులతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పెళ్లి ఫంక్షన్ లోకి చిరుతపులి ఒక్కసారిగా ప్రవేశించింది. గేట్లు పడగొట్టి మండపంలోకి చొరబడింది. చిరుతను చూసిన బంధువులు ఒక్కసారిగా రోడ్డుపైకి పరుగులు తీశారు. ఓ వ్యక్తి చిరుత భయంతో భవనం ఫస్ట్ ఫ్లోర్ నుంచి దూకేశాడు. దీంతో అతనికి స్వల్ప గాయాలు అయ్యాయి. చిరుత ఫంక్షన్ లోకి ప్రవేశించిన సమయంలో వధూవరులు ఇద్దరూ పెళ్లిమండపం పైనే ఉన్నారు. చిరుతను చూసిన వాళ్లు పరిగెత్తుతూ కారులోకి వెళ్లి లాక్ వేసుకున్నారు.సమాచారం అందుకున్న అటవీ అధికారులు, పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. దాదాపు 5 గంటలపాటు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. చిరుత భవనంలోని ఫస్ట్ ఫ్లోర్‌లో ఉన్నట్లు గుర్తించారు. దాన్ని బంధించే క్రమంలో ఓ అటవీ అధికారి తీవ్రంగా గాయ పడ్డారు. అర్ధరాత్రి 3గంటల సమయంలో చిరుతను అధికారులు పట్టుకున్నారు.

ఈ దాడిలో కెమెరా సిబ్బంది కూడా గాయపడిం ది.అధికారులు, పోలీసులు కలిసి ఎట్టకేలకు చిరుతను పట్టుకోవడంతో వివాహం మళ్లీ మొదలైంది.

### మహాకుంభమేళాలో ఫోన్ ఛార్జింగ్ చేస్తే..

# గంటకు రూ.1000 వసూలు..!



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** కన్నులపండువగా జరుగుతున్న మహాకుంభమేళా దేశవిదేశాల నుంచి భక్తులతో కిక్కిరిసిపోతోంది. నిలబడటానికే జాగా లేనంతగా జనసమూహాలు త్రివేణి సంగమ చుట్టుపట్ల కనబడుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో స్మార్ట్ ఫోన్ ప్రతి ఒక్కరికీ అవసరమే. ఈ సందర్భంగా చాలా చోట్ల ఫోన్ ఛార్జింగ్ కోసం అనేక ఏర్పాట్లు చేసింది ప్రభుత్వం. అయినప్పటికీ ఓ వ్యక్తి ఇక్కడికి వచ్చిన వారి ఫోన్లు ఛార్జింగ్ చేస్తూ నెలకు రూ.1000లు సంపాదిస్తున్నా అంటూ వీడియో తీసి ఇన్ స్టాలో పోస్ట్ చేయడం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. అసలు ఇదెలా సాధ్యమని నెటిజన్లు విస్తుపోతున్నారు.

ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమానికి చిత్రవిచిత్రమైన ప్రజలు, సాధువులు వస్తున్నారు. అందుకే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం మొదలైన రోజు నుంచి ప్రత్యేకంగా కనిపించిన ప్రతి విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక్కడ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు వచ్చిన ప్రతి వారి పంట పండినట్లే అని భావించాలి. భక్తులకు బొట్టు పెట్టడం, ఛార్జింగ్, పూసల దండలు ఇలా వివిధ వ్యాపారాలు చేస్తూ పుష్కలంగా డబ్బు సంపాదిస్తున్నారు. ఆ సంఘటనలకు సంబంధించిన అనేక వీడియోలు ఈ మధ్య కాలంలో విపరీతంగా ట్రెండ్ అయ్యాయి.

**ఫోన్ ఛార్జ్ చేస్తే గంటకు రూ.1000..**

ఇటీవల కుంభమేళాకు చెందిన వీడియో ఇంటర్నెట్‌లో సెన్సేషన్ సృష్టిస్తోంది. ఇందులో ఒక వ్యక్తి కుంభమేళాలో ఫోన్లు ఛార్జ్ చేయడం ద్వారా గంటకు రూ. 1,000 సంపాదిస్తున్నట్లు చూపించారు. పోస్ట్ చేసిన కొన్ని రోజుల్లోనే ఈ వీడియోకి మిలియన్ల కొద్దీ వ్యూస్ వచ్చాయి. వీడియో తీస్తున్న వ్యక్తి వారి చూపిస్తూ, 'ఈ అబ్బాయి మహా కుంభ్‌లో గంటకు 1000 రూపాయలు సంపాదిస్తున్నాడు. అదీ ఎటువంటి ఖర్చు లేకుండా. అతడు ఇక్కడ గంటకు 20 ఫోన్‌లను ఒకేసారి ఛార్జ్ చేసి వారి నుంచి రూ.50 రూపాయలు వసూలు చేస్తాడు. విద్యుత్ ఖర్చుకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండానే గంటకు కనీసం రూ.1000 రూపాయలు సంపాదిస్తున్నాడు.' అని చెప్తాడు.

ఈ వీడియోపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "మహాకుంభమేళాలో ప్రతి 100 మీటర్ల దూరానికి ఉచిత ఛార్జింగ్ ఉంటుంది." "ఇదంతా అబద్ధం", "అంతా ఉచితం. మోసపోకండి" అంటూ రకరకాలుగా విమర్శిస్తున్నారు.



## చవితి వేడుకలకు ప్రధాని హాజరు స్పందించిన రిటైర్డ్ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత న్యాయ వ్యవస్థపై ప్రజలకు అచంచలమైన విశ్వాసం ఉందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ స్పష్టం చేశారు. బీబీసీ నిర్వహించే హార్డ్ టాక్ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధి స్టీఫెన్ సకూర్ అడిగిన పలు ప్రశ్నలకు జస్టిస్ డీవై చంద్రచూడ్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. అందులో ఆర్టికల్ 370 రద్దు నుంచి ఆయన ఇంట గణేష్ చతుర్ధి వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనడం వరకు అడిగిన అన్ని ప్రశ్నలకు జస్టిస్ చంద్రచూడ్ చాలా హుందాగా సమాధానమిచ్చారు.భారత న్యాయవ్యవస్థ.. ఉన్నత వర్గాలు, హిందూ అగ్రవర్ణ పురుషుల ఆధిప్యంలో ఉందా? అని స్టీఫెన్ సకూర్ ప్రశ్నకు జస్టిస్ చంద్రచూడ్ ఏకీభవించలేదు. దేశ న్యాయ వ్యవస్థకు మూలాధారమైన జిల్లా న్యాయ వ్యవస్థను ఓ సారి పరిశీలిస్తే.. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో చేరే వారిలో 50 శాతానికి పైగా మహిళలు ఉన్నారన్నారు. అంతేకాదు.. దేశంలో 60 నుంచి 70 శాతం మేర.. మహిళలు న్యాయ వ్యవస్థలో చేరుతోన్నారని ఆయన వివరించారు. దేశంలో మహిళలకు సైతం న్యాయ విద్య చేరువైందని చెప్పారు. జిల్లా స్థాయి న్యాయ వ్యవస్థలో మహిళ సంఖ్య పెరుగుతోందన్నారు. అలాగే మహిళలు సైతంపైకి ఎదుగుతోన్నారని ఆశాభవం వ్యక్తం చేశారు.అదీకాక తన తండ్రి వైవీ చంద్రచూడ్.. తాను భారత ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నంత కాలం న్యాయస్థానంలో అడుగు పెట్ట వద్దని తనతో తరచూ చెప్పే వారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అందుకే తాను హార్వర్డ్ లా స్కూల్‌లో మూడు సంవత్సరాలు చదువుకొన్నానని తెలిపారు. అలా తన తండ్రి పదవీ విరమణ అనంతరం తాను తొలిసారిగా కోర్టులో అడుగు పెట్టానని చెప్పారు. దేశ న్యాయ వ్యవస్థను ఓ సారి పరిశీలిస్తే.. చాలా మంది న్యాయవాదులు, న్యాయమూర్తులు.. ఈ వృత్తిలోని తొలిసారి ప్రవేశించిన వారేనని ఆయన పేర్కొన్నారు.ప్రధాని మోదీ ప్రభుత్వ హయాంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా మీరేమైనా రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కోవలసి వచ్చిందా? అంటూ అధికార బీజేపీ తన సొంత రక్షణ కోసం కోర్టుపై మొగ్గు చూపిందంటూ న్యూయార్క్ టైమ్స్ సంపాదకీయాన్ని బీబీసీ ప్రతినిధి సకూర్ ఉటంకిస్తూ ప్రశ్నించగా.. డీవై చంద్రచూడ్ సమాధాన మిస్తూ.. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో.. భారత్‌లో ఏకపక్షంగా ఉంటాయనే ఓ అపోహను సైతం తొలగించాయన్నారు. ఆ క్రమంలో దేశంలోని రాష్ట్రాలను పరిశీలిస్తే.. చాలా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు ఉన్నాయన్నారు. అవి ఈ ఎన్నికల్లో ప్రభావం చూపాయని.. అవి రాష్ట్రాలను సైతం పాలిస్తున్నాయని సోదాహరణగా వివరించారు. పరువు నష్టం కేసులో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి శిక్ష విధించడంపై ప్రశ్నించగా.. సుప్రీంకోర్టు తీర్పును ఆ తర్వాత పాజ్ చేసిందని గుర్తు చేశారు.జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370ని సుప్రీంకోర్టు తన తీర్పు ద్వారా రద్దు చేసింది. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో ప్రముఖ న్యాయవాదులంతా తీవ్ర నిరాశకు గురయ్యారని బీబీసీ ప్రతినిధి పేర్కొనగా.. దీనికి జస్టిస్ డీవై చంద్రచూడ్ స్పందిస్తూ.. జమ్మూ కాశ్మీర్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియను పునరుద్ధరించాలని.. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం ప్రస్తుతం అమలులో ఉందన్నారు. శాంతియుతంగా అధికారం బదలాయింపు జరిగిందని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యం విజయవంతమైందనడానికి ఇది ఒక స్పష్టమైన సూచిక అని ఆయన అభివర్ణించారు.ఇక గతేడాది సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నివాసంలో గణేష్ చతుర్ధి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ అంశంపై ప్రతిపక్ష పార్టీల నేతలు విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. దీనిపై జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రశ్నించగా.. ఇటువంటి అంశాల్లో అత్యున్నత రాజ్యాంగ సంస్థలు.. మన వ్యవస్థలో హుందాగా వ్యవహరిస్తోందని తాను భావిస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డీవై చంద్రచూడ్ హయాంలో వెలువరించిన తీర్పులపై బీబీసీ ప్రతినిధి సంధించిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.

## కాంగ్రెస్‌కు కొత్త సారథి.. పార్టీ అధ్యక్షుడి మార్పుపై జోరుగా ఊహాగానాలు

**బెంగళూరు-నవభూమి:** రాష్ట్రంలో గ్రూపు విభేదాలతో పాటు నాయకత్వ మార్పు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా(కొత్తవారికి అవకాశం ఇవ్వాలనే చర్చలు సాగుతున్న తరుణంలోనే రాష్ట్ర ప్రజాపనుల శాఖా మంత్రి సతీశ్ జార్కిహొళి రెండు రోజులుగా ఢిల్లీలో మకాం వేశారు. రాష్ట్రంలో గ్రూపు విభేదాలతో పాటు నాయకత్వ మార్పు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగాకొత్తవారికి అవకాశం ఇవ్వాలనే చర్చలు సాగుతున్న తరుణంలోనే రాష్ట్ర ప్రజాపనుల శాఖా మంత్రి సతీశ్ జార్కిహొళి రెండు రోజులుగా ఢిల్లీలో మకాం వేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లను కలిశారు. ఆయన ఏ అంశాలపై చర్చలు జరిపారనేది అంతుచిక్కని రహస్యంగా మారింది.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తున్నా త్వరలోనే మంత్రివర్గ విస్తరణతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిని మార్పు చేయాలనే డిమాండ్ సాగుతున్న తరుణంలోనే సతీశ్‌జార్కిహొళి ఢిల్లీ వెళ్ళడం రాష్ట్ర రాజకీయాల్లో కుతూహలంగా మారింది.



# చిరంజీవి మా పాలిట దేవదూత.. ఇక మాటల్లో చెప్పలేను

మెగాస్టార్ చిరంజీవి తనకు, తన కుటుంబానికి దైవంతో సమానం అని చెబుతోంది హీరోయిన్ ఊర్వశీ రౌతెల ఆయన మాకు ఏమీ కారు.. సినిమాలో నటించిన చిన్న పరిచయం అంతే. కానీ కష్టంలో ఎంతో అండగా నిలిచారు. అందుకే ఆయన్ను దైవంలా భావిస్తున్నామని, తమ బలానికి ఆయనొక లైట్‌హౌస్ లాంటివారని



అంటోంది ఊర్వశీ. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఇటీవల ఊర్వశీ తల్లి మీను రౌతెల ఆస్పత్రి పాలైంది. ఆమె ఎడమ కాలిలో ఎముకలో ఇంట్రా ఆర్టిక్యూలర్ ఫ్రాక్చర్ అయింది. అదెంతో ప్రమాదకరమని వైద్యులు చెప్పగా ఊర్వశీ చిరంజీవిని సహాయం కోరింది. అందుకు స్పందించిన చిరంజీవి కోల్‌కత్తా అపోలో ఆస్పత్రి బృందంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చేశారు. డాక్టర్లు సర్జరీ చేయడంతో ఆమె ఆ సమస్య నుంచి గట్టెక్కింది. ఈ విషయమై తమ కుటుంబం చిరంజీవికి జీవిత కాలం రుణపడి ఉంటామని చెబుతోంది.





# కియారా టాలీవుడ్‌లో సెట్ అవ్వాలంటే ఒక్కటే దారా!

రామ్ చరణ్- కియారా అద్వాణీ కాంబినేషన్ ఎందుకనో వర్కౌట్ అవ్వడం లేదు. తొలి ప్రయత్నం వినయ విధేయ రామలో ఇద్దరు జంటగా నటించారు. ఆ సినిమా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. ఇటీవల రిలీజ్ అయిన పాన్ ఇండియా చిత్రం గేమ్ ఛేంజర్ లోనూ అదే జోడీ కనిపించింది. ఈ సినిమా కూడా డిజాస్టర్ గా నే నమోదైంది. శంకర్ దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సినిమా ఇది. ఆ ప్రభావం ఏ దశలోనూ కనిపించలేదు. దీంతో చరణ్ -కియారా జోడీ అంటే ఇప్పుడో బ్యాడ్ సెంటిమెంట్ గా మారిపోయింది. తదుపరి డైరెక్టర్లు ఎవరూ ఆ కాంబినేషన్ ని సెట్ చేసే ప్రయత్నాల చేయరని పరిశ్రమలో అప్పుడే గుస గుసలు మొదలయ్యాయి. మరి ఈ వరుస వైఫల్యాలు కియారా టాలీవుడ్ కెరీర్ పై ఎలాంటి ప్రభావాన్ని చూపించబోతున్నాయి? అంటే కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. మంత్రి కోమటిరెడ్డితో ప్రత్యేక భేటీ మహేష్ -కియారా కాంబినేషన్ లో రిలీజ్ అయిన భరత్ అనే నేను మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. కమర్షియల్ గా ఆ సినిమా పెద్ద సక్సెస్ సాధించింది. కానీ మళ్లీ మహేష్ తో కియారాని సెట్ చేసే ప్రయత్నానాన్ని ఏ దర్శకుడు చేయలేదు. తెలుగులో ఇప్పటివరకూ కియారా ఈ మూడు సినిమాల్లోనే నటించింది. ప్రస్తుతానికి కొత్తగా తెలుగు సినిమాలు వేటికి సైన్ చేయలేదు. చేతిలో మాత్రం ఒక కన్నడ చిత్రం... ఓ బాలీవుడ్ చిత్రం ఉన్నాయి. కన్నడలో యశ్ కి జోడీగా టాక్సిక్ లో నటిస్తోంది. హిందీలో వార్ 2లో నటిస్తోంది. ఇందులో అమ్మడు ఎన్టీఆర్ కి జోడీగా నటిస్తుందా? హృతిక్ రోషన్ కి పెయిరా? అన్నది తెలియదు గానీ ఈ రెండు సినిమాలతో అమ్మడు బౌన్స్ బ్యాక్ అవ్వాలి. టాక్సిక్ విజయం సాధించిన సక్సెస్ క్రెడిట్ ఆమెకు ఎంతవరకూ దక్కుతుంది? అన్నది సస్పెన్స్. అలాగే వార్ 2 లో హృతిక్ కంటే తారక్ కి జోడీగా నటిస్తే? టాలీవుడ్ లో కలిసొస్తుంది. యంగ్ టైగర్ టాలీవుడ్ క్రేజ్ నేపథ్యంలో? ఆ సినిమాపై ఇక్కడ మంచి బజ్ ఉంది. సక్సెస్ అయితే కియారాకి ఇక్కడ ప్లస్ అవుతుంది.


# ప్రియాంక పాత్రకు నెగిటివ్ షేడ్స్?



ఆర్ఆర్ఆర్ తర్వాత ఎంతో గ్యాప్ తీసుకున్న దర్శకధీరుడు రాజమౌళి తన తర్వాతి సినిమాను టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో చేస్తున్న విషయం తెలిసిందే. పాన్ వరల్డ్ మూవీగా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ కొన్ని వారాల కిందటే మొదలైంది. ఈ సినిమా మహేష్ కెరీర్లో 29వ సినిమాగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరెక్కుతుంది. ఈ సినిమాలోని ఓ కీలక పాత్రలో నటిస్తోన్న ప్రియాంక చోప్రా రీసెంట్ గా తన సోదరుడు పెళ్లి కారణంగా గ్యాప్ తీసుకోవడంతో షూటింగ్ కు బ్రేక్ వచ్చింది. తాజా సమాచారం ప్రకారం ఎస్-ఎస్ఎంబీ29 షూటింగ్ తిరిగి ఈ వీకెండ్ లో మొదలుకానున్నట్టు తెలుస్తోంది. ఈ షూటింగులో బాలీవుడ్ స్టార్ నానా పటేకర్ కూడా జాయిన్ కానున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ హీరో సెట్టయితే గోల్డెన్ హిట్టే! అయితే ఇప్పటివరకు నానా పటేకర్ క్యాస్టింగ్ గురించి కానీ, ఆయన ఫలానా పాత్ర చేయబోతున్నాడని కానీ చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి అనౌన్స్‌మెంట్ వచ్చింది లేదు. ఇదిలా ఉంటే ఈ వీకెండ్ లో మొదలు కానున్న కొత్త షెడ్యూల్ లో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా పాత్రలపై కీలక సన్నివేశాలను తెరకెక్కించనున్నాడట రాజమౌళి. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా పాత్రను జక్కన్న చాలా ఇంట్రెస్టింగ్ గా డిజైన్ చేశాడని, ఆ పాత్రకు కొన్ని నెగిటివ్ షేడ్స్ కూడా ఉంటాయని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదంతా వింటుంటే రాజమౌళి మాస్టర్ మైండ్ ఏదో గట్టిగానే ప్లాన్ చేసినట్టనిపిస్తుంది. ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన వివరాలేమీ ఇంకా బయటకు రాలేదు. ఎస్ఎస్ఎంబీ29 కు సంబంధించిన ప్రతీ విషయాన్ని మేకర్స్ చాలా సీక్రెట్ గా ఉంచుతున్నారు. దీంతో ఈ సినిమాను రాజమౌళి ఎప్పుడెప్పుడు సినిమా గురించి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇస్తాడా అని మహేష్ బాబు ఫ్యాన్స్ తో పాటూ ప్రతీ ఒక్కరూ ఎదురుచూస్తున్నారు. ఫారెస్ట్ అడ్వెంచరస్ మూవీగా తెరకెక్కనున్న ఈ సినిమాను కె.ఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు.

# విశ్వక్ సేన్ టాప్ బిజినెస్ మూవీస్.. లైలా స్థానం ఎంతంటే?

యంగ్ హీరో విశ్వక్ సేన్ తన యాటిట్యూడ్, మాస్ అప్పీల్, విభిన్నమైన కథా కథనాల ఎంపికతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఎక్స్‌పెరిమెంటల్ రోల్స్ చేయడంలో ముందుండే విశ్వక్, యూత్‌లో మాస్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్నాడు. విభిన్నమైన సినిమాలు, ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో తనకంటూ ఫ్యాన్ బేస్‌ను ఏర్పరచుకున్నాడు. కొత్త తరహా కథలతో ప్రేక్షకులను ఎప్పటికప్పుడు సర్‌ప్రైజ్ చేస్తున్నాడు.ప్రస్తుతం విశ్వక్ సేన్ నటిస్తున్న లైలా మూవీపై టాలీవుడ్‌లో మంచి హైప్ క్రియేట్ అయింది. మొదటిసారి లేడి గెటప్ లో కనిపిస్తుండడంతో సినిమాకు మంచి హైప్ క్రియేట్ అయ్యింది. ఈ సినిమా ఫిబ్రవరి 14న గ్రాండ్ రిలీజ్ అవుతోంది. టీజర్, ట్రైలర్, లేటెస్ట్‌గా రిలీజ్ అయిన 'అటక్ మటక్' లిరికల్ సాంగ్ తో మూవీపై ఆసక్తి మరింత పెరిగింది. విశ్వక్ సేన్ లేడీ గెటప్, మాస్ స్టెప్పులు సినిమాకు హైలైట్‌గా నిలుస్తున్నాయి. ఈ మూవీ ద్వారా విశ్వక్ తన యాక్టింగ్ స్కిల్స్‌లో మరో వైవిధ్యాన్ని చూపిం చబోతున్నాడని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో విశ్వక్ సేన్ ప్రీ రిలీజ్ బిజినెస్‌లో కూడా తన సత్తా చాటుతున్నాడు. తాజాగా లైలా మూవీ వరల్డ్‌వైడ్‌గా 8.20 కోట్ల రేంజ్‌లో ప్రీ రిలీజ్ బిజినెస్ సాధించింది. విశ్వక్ సేన్ సినిమా మార్కెట్ క్రమంగా పెరుగుతుండడం స్పష్టమవుతోంది. లాస్ట్ 6 సినిమాల టోటల్ బిజినెస్ 50 కోట్లకు చేరుకోవడం విశేషం. ఒక మిడిల్ రేంజ్ హీరోగా ఇలాంటి బిజినెస్ ఫిగర్స్ సొంతం చేసుకోవడం విశ్వక్ క్రేజ్‌ను రుజువు చేస్తోంది. ఇందులో విశేషం ఏమిటంటే, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (10.30 కోట్లు), గామి (10.20 కోట్లు) సినిమాలు విశ్వక్ సేన్ కెరీర్‌లో హయ్యెస్ట్ బిజినెస్ చేసిన సినిమాలు. ఈ రెండు సినిమాలు థియేట్రికల్‌గా బ్రేక్ ఈవెన్ సాధించి ప్రొడ్యూసర్స్‌కు లాభాలు తీసుకువచ్చాయి. విశ్వక్‌కు మంచి ఓపెనింగ్స్ రావడం, విభిన్నమైన కాన్సెప్ట్స్‌కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావడం వల్ల అతని మార్కెట్ పెరుగుతోంది. ఇప్పుడు లైలా మూవీ బ్రేక్ ఈవెన్ టార్గెట్ 9 కోట్ల షేర్ అని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కు వచ్చిన రెస్పాన్స్ బట్టి ఈ టార్గెట్ అందుకోవడం విశ్వక్‌కి పెద్ద సమస్య కాకపోవచ్చని భావిస్తున్నారు. విశ్వక్ సేన్‌కు ఇది మరో హిట్‌గా నిలుస్తుందనే ఆశలు పక్కా. విశ్వక్ సేన్ రీసెంట్ మూవీస్ ప్రీ-రిలీజ్ బిజినెస్ వివరాలు: 1.గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి రూ. 10.30 కోట్లు 2.గామి రూ. 10.20 కోట్లు 3.మెకానిక్ రాకీ రూ. 8.50 కోట్లు 4.లైలా మూవీ రూ. 8.20 కోట్లు 5.దాస్ కా ధమ్కీ రూ. 7.50 కోట్లు 6.ఓరి దేవుడా రూ. 5.50 కోట్లు



# ప్రభాస్ నో రెమ్యూనరేషన్!



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా రూపొందుతున్న సినిమా కన్నప్ప. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను మంచు మోహన్ బాబు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో ప్రభాస్ ఓ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. కన్నప్పలో ప్రభాస్ పాత్ర చాలా కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ప్రభాస్ నటిస్తున్నాడన్న వార్త బయటకు రాగానే కన్నప్పపై ఉన్నట్టుండి ఒక్కసారిగా హైప్ భారీగా పెరిగింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా మేకర్స్ రివీల్ చేశారు. దీంతో కన్నప్పలో కీలక పాత్ర చేస్తున్న ప్రభాస్ రెమ్యూనరేషన్ ఎంత అని తెలుసుకోవాలని అందరూ ఆసక్తిగా ఉన్నారు. మామూలుగా అయితే ప్రభాస్ ఒక్కో సినిమాకు రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు బడ్జెట్ ను బట్టి ఛార్జ్ చేస్తుంటాడు. అది కాకుండా కొన్ని సార్లు లాభాల్లో వాటా కూడా ఇస్తుంటారు నిర్మాతలు. అంతటి డిమాండ్ ఉన్న ప్రభాస్ కన్నప్ప సినిమా కోసం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఈ సినిమాను చేశాడట. కేవలం తమ ఫ్యామిలీతో ఉన్న అనుబంధంతోనే ప్రభాస్ ఈ సినిమాను చేశాడనే విషయాన్ని స్వయంగా మంచు విష్ణు వెల్లడించాడు. ఏప్రిల్ 25న రిలీజ్ కానున్న ఈ సినిమాకు జాతీయ స్థాయిలో ప్రభాస్‌కు ఉన్న క్రేజ్ కలిసొచ్చే ఛాన్సుంది. ఈ సినిమాలో ప్రభాస్‌తో పాటూ మోహన్ లాల్ కూడా నటించగా, ఆయన కూడా కన్నప్ప సినిమాను ఎలాంటి రెమ్యూనరేషన్ లేకుండా ఫ్రీ గానే చేశాడని విష్ణు తెలిపాడు. ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రభాస్ వరుస సినిమాలతో చాలా బిజీగా ఉన్నాడు. మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ తో పాటూ హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాలు చేస్తున్న ప్రభాస్ ఆ తర్వాత సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్ సినిమానే కాకుండా కల్కి2, సలార్2 సినిమాలను కూడా పూర్తి చేయాల్సి ఉంది.






# ఐపీఎల్ 2025.. ఆర్సీబీకి కొత్త కెప్టెన్ వచ్చేశాడు.. ఇకనైనా రాత మారేనా..?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఐపీఎల్ లో ఒక్క టైటిల్ కూడా సాధించలేక తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కొత్త కెప్టెన్ వచ్చేశాడు. మళ్లీ విరాట్ కోహ్లీనే బెంగళూరు కెప్టెన్‌గా నియమిస్తారని వార్తలు వస్తున్న వేళ ఆర్సీబీ కొత్త నాయకుడితో ముందుకు వచ్చింది. యువ బ్యాటర్ రజిత్ పటీదార్ )కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తూ ఆర్సీబీ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది

గత సీజన్‌లో ఆర్సీబీకి కెప్టెన్ అయిన డుప్లెసిస్‌ను రిటైన్ చేసుకోలేదు. దీంతో ఆర్సీబీకి కొత్త కెప్టెన్ ఖాయం అని అందరూ అనుకున్నారు. సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్, కృనాల్ పాండ్యాలు కెప్టెన్ రేసులో నిలిచారు. మరోసారి కోహ్లీ వైపు ఆర్సీబీ మొగ్గు చూపుతుందని కూడా చాలా మంది అనుకున్నారు. అయితే అనూహ్యంగా యువ బ్యాటర్ రజత్ పటీదార్‌ను కెప్టెన్‌గా నియమిస్తూ ఆర్సీబీ నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఆర్సీబీ ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. 31 ఏళ్ల రజత్ పటీదార్ ఇప్పటివరకు టీమిండియా తరపున ఒక్క అంతర్జాతీయ టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. 2023లో టీమిండియా తరపున వన్డేలోకి అరేంగేట్రం చేశాడు. 2024లో టెస్ట్ మ్యాచ్ అరంగేట్రం చేశాడు. ఐపీఎల్‌లోకి 2021లో అడుగు పెట్టాడు. ఇప్పటివరకు 27 ఐపీఎల్ మ్యాచ్‌లు మాత్రమే ఆడిన రజత్ పటీదార్ 34.74 సగటుతో 799 పరుగులు చేశాడు. ఇప్పటివరకు ఆర్సీబీ ఒక్కసారి కూడా ఐపీఎల్ టైటిల్ సాధించలేదు. మరి, కొత్త కెప్టెన్ అయినా ఆర్సీబీ రాత మారుస్తాడేమో చూడాలి.

# అహ్మదాబాద్ వన్డే.. టీమిండియా రికార్డులే రికార్డులు..



**అహ్మదాబాద్-నవభూమి:** అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడో వన్డేలో టీమిండియా క్రికెటర్లు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టారు. మొదట బ్యాటర్లు మెరవగా, తర్వాత బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఆఖరి వన్డేలో టీమిండియా 142 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై గెలుపొందింది. మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఆటగాళ్లు పలు రికార్డులను నెలకొల్పారు. కెప్టెన్‌గా రోహిత్ శర్మ, బ్యాటర్లుగా కోహ్లీ, గిల్ పలు మైలు రాళ్లను చేరుకున్నారు. రోహిత్ శర్మ నాయకత్వంలో టీం ఇండియా నాలుగు ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసింది. దీంతో ఎక్కువ క్లీన్‌స్వీప్‌లు చేసిన తొలి భారత కెప్టెన్‌గా రోహిత్ నిలిచాడు. రోహిత్ నాయకత్వంలో టీమిండియా.. వెస్టిండీస్, శ్రీలంక, న్యూజిలాండ్, తాజాగా ఇంగ్లండ్‌పై వైట్‌వాష్ చేసింది. గతంలో విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీల నాయకత్వంలో టీమిండియా మూడేసి సార్లు ప్రత్యర్థులను క్లీన్‌స్వీప్ చేసింది. ఇక, గత 14 సంవత్సరాలలో భారత జట్టు వన్డే సిరీస్‌లలో అత్యధిక క్లీన్ స్వీప్‌లను సాధించిన జట్టుగా నిలిచింది. టీమిండియా గత 14 ఏళ్లలో 12 సార్లు వన్డే సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసింది. న్యూజిలాండ్ 10 క్లీన్ స్వీప్‌లతో రెండో స్థానంలో ఉంది.

# రిస్క్ తీసుకోకూడదనే..



**బెంగుళూరు-నవ భూమి:** ఊహించినదే జరిగింది. భారత జట్టు పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా చాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్ చివరి టెస్ట్ సందర్భంగా బుమ్రా వెన్ను గాయానికి లోనైన సంగతి తెలిసిందే. దాంతో ఆస్ట్రేలియా పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత నుంచి అతడు బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో పునరావాసం పొందుతున్నాడు. ఐదు వారాల పునరావాసం తర్వాత బుమ్రాకు స్కానింగ్ చేశారు. అందులో బాగానే ఉన్నట్టు తేలింది. కానీ చాంపియన్స్ ట్రోఫీ నాటికి బౌలింగ్ చేసే స్థాయికి అతడు ఫిట్‌నెస్ సంతరించుకున్నాడా..లేడా..అన్నది కచ్చితంగా తేల్చలేక పోయారు. దాంతో రిస్క్ తీసుకోకూడదని చీఫ్ సెలెక్టర్ అగార్కర్ నిర్ణయించాడు. ఫలితంగా చాంపియన్స్ ట్రోఫీ ప్రాథమిక జట్టు నుంచి బుమ్రాను తొలగించారు. అతడి స్థానంలో మరో పేసర్ హర్షిత్ రాణాకు చోటు కల్పించారు. అలాగే తొలుత ప్రకటించిన జట్టులో ఉన్న జైస్వాల్‌ను తప్పించారు.అతడికి బదులు మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ఎంపిక చేశారు. చాంపియన్స్ ట్రోఫీలో భారత్ తన తొలి మ్యాచ్‌ను ఈనెల 20న దుబాయ్‌లో బంగ్లాదేశ్‌తో ఆడనుంది. ఇక జట్టులో కెప్టెన్ రోహిత్‌తోపాటు వైస్ కెప్టెన్ గిల్, కోహ్లీ, శ్రేయాస్, రాహుల్, పంత్, హార్దిక్, అక్షర్, వాషింగ్టన్, కుల్దీప్, హర్షిత్, షమి, అర్ష్‌దీప్, జడేజా, వరుణ్ చక్రవర్తి ఉన్నారు.

బుమ్రా పోటీ క్రికెట్‌లోకి మళ్లీ ఎప్పుడు అడుగుపెడతాడనేది ప్రశ్న. చాంపియన్స్ ట్రోఫీకి దూరమవడంతో మరికొన్ని వారాలు అతడు ఎన్‌సీఏలోనే పునరావాసంలో ఉంటాడని సమాచారం.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**